ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-11-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 271, పేజీలు : 8+4 వెల : 6.50


141కి పెరిగిన 'బ్రిడ్జి' మృతులు

నరమాంస భక్షక బాక్టీరియా వెలుగులోకి

5లో

## సమైక్యతామూర్తికి పుష్పాంజలి

### సర్దార్ పటేల్‌కు ప్రధాని మోడీ నివాళులు



కేవడియాలో సోమవారం సర్దార్ పటేల్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

**అహ్మదాబాద్, అక్టోబరు 31:** సర్దార్‌పటేల్ 147వ జయంతిని ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. గుజరాత్‌పర్యటనలోనే ఉన్న ప్రధాని నరేంద్రమోడీ కేవాడియాలోని సర్దార్ పటేల్ నిలువద్ద విగ్రహంవద్ద పూలు జల్లి నివాళులర్పించారు. సర్దార్‌పటేల్ జయంతిని కేంద్ర ప్రభుత్వం సమైక్యతా దినోత్సవంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. దేశ ప్రథమ హోంమంత్రిగాపనిచేసిన పటేల్ స్మారకంగా ప్రతి ఏటా పటేల్ జయంతిని జాతీయ సమైక్యతా దినంగా పరిగణిస్తోంది. గుజరాత్‌లోని పటేల్ సమైక్యతా విగ్రహం వద్ద ప్రధానిమోడీతోపాటు కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఇతర భారతీయ జనతాపార్టీ నాయకులు పలువురు నివాళులర్పించారు. ప్రధానిమోడీ మాట్లాడుతూ శత్రువులు భారత సమైక్యతను దెబ్బతీసేందుకు కుట్రలుచేస్తున్నాయని ఇలాంటి చర్యలను భారత్ సమర్థవంతంగా తిప్పికొడుతుందని అన్నారు. పటేల్ జయంతిని ≫2

## రక్తసిక్తమైన ఒఆర్ఆర్

ప్రమాదంలో ముగ్గురు మృతి 3లో



## నేటినుంచి ఆర్బీఐ డిజిటల్ కరెన్సీ

### 'ఇ రుపీ' పేరుతో ప్రయోగాత్మకంగా అమలు

**ముంబయి, అక్టోబరు 31:** భారతీయ రిజర్వు బ్యాంకు డిజిటల్‌రూపీ పైలట్‌ప్రాజెక్టును మంగళ వారంనుంచి ప్రారంభిస్తోంది. ఇందుకోసం ఎస్‌బిఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిసిఐ బ్యాంకు, కోటక్ మహీంద్ర బ్యాంకు, ఎస్‌బ్యాంకు, ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాక్, హెచ్ ఎస్‌బిసి బ్యాంకులను గుర్తించింది. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్‌కరెన్సీ హోల్‌సేల్ ఈరూపీ వాలట్ పైలట్‌పేరుతో ప్రారంభిస్తోంది. ప్రభుత్వ సెక్యూరిటీలలో సెకండరీ మార్కెట్ లావాదేవీల సెటిల్‌మెంట్‌కోసం డిజిటల్‌రూపీని వినియోగించనుంది. ఆర్‌బిఐ డిజిటల్‌రూపాయిని ఉపయోగించడంవల్ల ఇంటర్‌బ్యాంక్ లావాదేవీల మార్కెట్‌మరింతపెరుగుతుంది. రీటైల్ సెగ్మెంట్‌లో డిజిటల్‌రూపీ వినియోగం కోసం కొన్ని ప్రాంతాల్లో మరొక నెలరోజుల్లో రిటైల్ ఈ:రూపీని ప్రారంభించనున్నది. సాధారణ వ్యాపారులు, కస్టమర్లుకూడా డిజిటల్ రూపీని వినియోగించవచ్చు. అక్టోబరు మొదటి వారంలోనే సెంట్రల్ బ్యాంకు డిజిటల్‌కరెన్సీకి సంబంధించిన సంప్రదింపుల పత్రి విడుదలచేసింది. ఆర్‌బిఐ విడుదలచేసే డిజిటల్‌కరెన్సీ వినియోగదారులకు అదనపు చెల్లింపు ≫2

## మునుగోడులో అడుగడుగున భారీ భద్రత



రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సోమవారం మీడియాతో మాట్లాడుతున్న దృశ్యం

### 3 వేలు పైగా పోలీసులతో పాటు 15 కంపెనీల బలగాలు

### నేటితో ప్రచారానికి తెర.. బయటివారంతా వెళ్లిపోవలసిందే

### రూ.6 కోట్ల 80లక్షల నగదు,4,500 లీటర్ల మద్యం స్వాధీనం

### అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశాం

### 3న ఉ.7 గం॥ నుంచి సా. 6 గం॥ వరకు పోలింగ్

### ప్రతి గంటకూ నేరుగా ఓటింగ్ శాతం నమోదు: వికాస్‌రాజ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్31:** మునుగోడు ఉప ఎన్నికల ప్రచారం మంగళవారం సాయంత్రంతో ముగుస్తున్న వేళ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు పూర్తి స్థాయిలో ఎన్నికల నిబంధనలు పాటించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం సాయంత్రం 6 గంటలతర్వాత బయటి వారు ఎవరూ నియోజకవర్గంలో ఉండరాదని స్పష్టం చేశారు. సాయంత్రం 6గంటల తర్వాత విస్తృత తనిఖీలుచేయాలని అధికారులు, బృందాలను ఆదేశించినట్లు చెప్పారు. సోమవారం సాయంత్రం బుద్ధ భవన్‌లోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. పెద్ద మొత్తంలో ఎస్సెమ్మెస్‌లపై నిషేధం ఉందని, సోషల్ మీడియాల్లోనూ ప్రచారం చేయరాదని సీఈవో తెలిపారు. వివధ రూపాల్లో ఇప్పటి వరకు 479 ఫిర్యాదులు వచ్చాయని, 185 కేసులు నమోదు చేసినట్లు వివరించారు. మునుగోడు ఉప ఎన్నిక నేపథ్యంలో ఇప్పటి వరకు రూ.6 కోట్ల 80లక్షల నగదు, 4,500 లీటర్లకు పైగా మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వికాస్‌రాజ్ వివరించారు. నియోజకవర్గ పరిధిలో 100 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని, 111 బెల్ట్ షాపులను మూసివేసినట్లు చెప్పారు. ఓటర్లలో అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టామని,ఫిర్యాదుల కోసం సీవిజిల్ యాప్ ఉపయోగించుకోవాలని సూచించారు. మునుగోడు ఉప ఎన్నికకు 298 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, అర్బన్‌లో 35,రూరల్‌లో 263 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 105 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామని వికాస్ రాజ్ తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లోనూ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలో ఓటరు స్లిప్పుల పంపిణీ ఇప్పటికే పూర్తయిందని చెప్పారు. ఆన్‌లైన్‌లో కూడా ఓటరు స్లిప్పులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. తొలిసారిగా కొత్త నమూనా ఓటరు కార్డులను పంపిణీ చేశామని తెలిపారు. నవంబర్ 3వ తేదీన ≫2

## గెలుపు ఖరారు

### కెసిఆర్ సభతో బిజెపి నేతలకు కంటిపై కునుకులేదు

### కిషన్‌రెడ్డి, బండివి నకిలీ మాటలు

### బిజెపి దొడ్డిదారిన ప్రభుత్వాలను పడగొడుతోంది..

### మీడియాతో మంత్రి హరీష్‌రావు



సోమవారం తెలంగాణభవన్‌లో మీడియాతో మంత్రి హరీష్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్31:** కిషన్‌రెడ్డి,బండి సంజయ్ స్థాయి ఏంటో ఢిల్లీ దూతలే చెప్పారని ఆర్థిక,వైద్య ఆరోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఇద్దరు నేతలవి నకిలీ మాటలు,వెకిలి చేష్టలని విమర్శించారు. వాళ్ల మాట్లాడే మాటలు,గల్లీ రాజకీయ నాయకులు కూడా మాట్లాడరని చెప్పారు. నోటికొచ్చినట్లు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, దిక్కు మాలిన, దిగజారుడు రాజకీయా లకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారంనాడు తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గంలో చరిత్ర సృష్టించే విధంగా సభ నిర్వహించామన్నారు. సిఎం కెసిఆర్ సభ ప్రజాభిమానాన్ని చాటి చెప్పిందన్నారు. మునుగోడులో గెలుపు ముమ్మాటికీ ఖాయమైందని చెప్పారు. దశాబ్దాల ఫ్లోరైడ్ భూతాన్ని తరిమి కొట్టిన ఘనత సిఎం కెసిఆర్‌దేనని వెల్లడించారు. చండూరులో ఆదివారం నిర్వహించిన సభతో బిజెపి నాయకలకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. అబద్దాలకు బిజెపి డిఎన్ఏగా మారిపోయిందన్నారు. మునుగోడు ప్రజలకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయని, టిఆర్ఎస్ ప్రభుత్వం వల్ల నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరాయని వివరించారు. అతి ఎక్కువ రైతుబంధు సాయం పొందిన నియోజకవర్గం మునుగోడని తెలిపారు. నియోజకవర్గంలో 40వేలకు పైగా ఆసరా పింఛన్లు వస్తున్నాయని చెప్పారు. ఎని మిదేండ్లలో ఏం చేశామో తాము చూపిస్తామని, మరి బిజెపి ఏం చేసిందో చెప్పే దమ్ముందా అని ప్రశ్నిం చారు. గ్యాస్ పెట్రోల్ ధరలు పెంచిన ఘనగ బిజెపిదేనని విమర్శించారు. బిజెపి అంటే పెంచుడు,టిఆర్ఎస్ అంటే పంచుడని మంత్రి చెప్పారు. పార్టీలో చేరికల గురించి బిజెపి మాట్లాడటం అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టేనని ఎద్దేవా చేశారు.వందల కోట్లు ఆశ చూపి తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని ప్రయ త్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా బిజెపి ఎత్తుగడలను ఎమ్మెల్యేలు తిప్పికొట్టారని చెప్పారు. బిజెపి దొడ్డిదారిన పలు రాష్ట్ర ప్రభుత్వాలను పడగొడుతోందని మంత్రి హరీశ్‌రావు మండపడ్డారు. సాక్ష్యా ధారాలతో సహా మాట్లాడుతున్నా ఎందుకు అబద్దాన్ని పదేపదే ప్రజలకు చెబుతున్నారన్నారు. వివిధ రాష్ట్రా ల్లో దొడ్డి దారిన ప్రభుత్వాలను పడగొట్టి బిజెపిలో విలీనం చేసుకోలేదా? ఇది సబమేనా అని ప్రశ్నిం చారు. వైకాపా ఎంపీ రఘురామకృష్ణంరాజు విషయంలో ఆ పార్టీ ఫిర్యాదుపై ఎందుకు ఇప్పటి ≫2

## మంత్రి జగదీశ్‌రెడ్డి పిఎ ఇంట్లో ఐటి సోదాలు

### పెద్ద ఎత్తున నగదు, కీలక డాక్యుమెంట్లు స్వాధీనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్31:** మునుగోడులో ఉపఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో నగదులు పట్టుకునేందుకు అధికార యంత్రాంగ బృందంలో రంగంలోకి దిగాయి. సోమవారం రాత్రి అనుహ్యంగా నల్లగొండ పట్టణంలో రాష్ట్ర మంత్రి జగదీశ్ రెడ్డి పీఏ ప్రభాకర్‌రెడ్డి ఇంట్లో ఆదాయపు పన్ను శాఖ(ఐటీ) అధికారులు సోదాలు చేపట్టడం కలకలం రేపింది. తిరుమల నగర్‌లో ఉన్న ఆయన నివాసంలో సాయంత్రం 6 గంటల నుంచి నాలుగు గంటలకు పైగా సోదాలు నిర్వహించారు. ఈ సమయంలో ఇంటి బయట ఉన్న ప్రభాకర్‌రెడ్డిని, ఆయన మిత్రులను పిలిచి విచారించారు. పెద్ద ఎత్తున నగదుతో పాటు, పలు కీలక డాక్యుమెంట్లు అధికారులు స్వాదీనం చేసుకున్నారని సమాచారం. అయితే ఎంత నగదు తీసుకున్నదీ, ఏ డాక్యుమెంట్లు తీసుకున్నది తదితర వివరాలతో పాటు, నోటీసును ప్రభాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ఐటీ అధికారులు ఇచ్చినట్లు తెలుస్తోంది. దాడులు పూర్తయిన అనంతరం వివరాలు వెల్లడించకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు. ప్రభాకర్‌రెడ్డి ఇంటి నుంచి చీజ్ చేసిన ఓ బ్రీఫ్ కేసును తీసుకెళ్తున్నట్లు మీడియా కంట పడింది. తెలంగాణ ఆదాయపు పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో భారీగా నగదు స్వాధీనం చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐటీ సోదాలు జరుగుతున్న సమయంలో స్థానిక పోలీసుల్ని కూడా ఇంట్లోకి అనుమతి ఇవ్వలేదు. ప్రభాకర్‌రెడ్డి కుటుంబ సభ్యుల్ని మాత్రమే ఇంట్లోకి అనుమతించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. మంగళవారం సాయంత్రంతో మునుగోడు బైపోల్ ≫2

## మరో రూ.600 కోట్ల భారీ పెట్టుబడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్31:** తెలంగాణకు పెట్టుబడుల ప్రవాహం కొనసాగుతూనే ఉంది. తాజాగా మరో భారీ పెట్టుబడి వచ్చింది. అట్టారో ఇండియా కంపెనీ తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. మంత్రి కెటిఆర్‌తో సమావేశం అనంతరం ఈ మేరకు ప్రకటించింది.ఈ విషయాన్ని రాష్ట్ర,ఐటీ పరిశ్రమల శాఖల మంత్రి కెటిఆర్ ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. అట్టారో ఇండియా కంపెనీ తెలంగాణలో రూ.600 కోట్ల భారీ పెట్టుబడి పెట్టబోతోందని, ఈ విషయాన్ని ప్రకటించేందుకు సంతోషిస్తున్నానని ≫2



సోమవారం రంగారెడ్డి జిల్లా కొత్తూరులో మీడియాతో మాట్లాడుతున్న రాహుల్. చిత్రంలో రేవంత్, భట్టి

## బిఆర్ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదు..

### తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

### పాదయాత్రలో పేద ప్రజల సమస్యలు తెలుసుకొంటున్నా

### అధికారంలోకి రాగానే అన్నీ పరిష్కరిస్తా

### అక్రమాలకు అడ్డాగా మారిన బిజెపి, టిఆర్ఎస్‌లు

### కొత్తూరులో మీడియాతో రాహుల్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్ 31, (ప్రభాతవార్త):** తెలంగాణలో ఆరు నూరైన.. నూరు ఆరు అయిన ఒక్కో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఖారాకండిగా చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీతో పొత్తు అనే సమస్యసే ఉండదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని జాతీయ పార్టీగానే కాదు అంతర్జాతీయ పార్టీగా అయిన పెట్టుకొని ఎక్కడి నుంచి అయిన పోటీ చేయొచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ సంగతిపై గతంలో రాష్ట్ర కాంగ్రెస్ అధిష్టానం కూడా గతంలో పొత్తు వద్దని విషయాన్ని గతంలోనే స్పష్టం చేసిందని ఆయన గుర్తు చేశారు. భారత్ జోడో యాత్రలో భాగంగా సోమవారం బెంగుళూరు జాతీయ రహదారి ≫2

## జూబ్లీహిల్స్‌లో 89.92 లక్షల నగదు జప్తు

**హైదరాబాద్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** మునుగోడు ఎన్నికల వేళ హైదరాబాద్‌లో హవాలా నగదు వరు సగా పట్టుబడుతూనే వుంది. హవాలామార్గంలో నగదు తరలింపుపై నిఘా వుంచిన టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సోమవారం ఉదయం జూబ్లీహిల్స్ వద్ద ఒక కారు అనుమానాస్పదంగా ఆగివుండడంతో దానిని ఆపి సోదాచేయగా అందులో89.92 లక్షల రూపాయల నగదు కనిపించింది.దీనిపై కారు డ్రైవర్‌ను ప్రశ్నించగా అతను సరైన సమాధానం చెప్పలేదు. కారులో ≫2

## మునుగోడును కోనసీమ చేస్తాం

### గట్టుప్పల్ ప్రజలు ఏ గట్టున ఉంటారో తేల్చుకోవాలి: మంత్రి కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్31:** భవిష్యత్‌లో మునుగోడును కోనసీమగా తయారు చేస్తామని టిఆర్ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కొన్నారు. ఒక టీవీ చానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కెటిఆర్ ఆ విషయాన్ని వెల్లడించారు. గతంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన నాయకులు మంత్రులుగా పనచేశారని,కానీ సాగు,తాగునీటికి కష్టాలు తప్పలేదన్నారు. పాల్వాయి గోవర్దన్‌రెడ్డి సాగునీటి, జానారెడ్డి తాగనీటి మంత్రిగా పని చేశారని, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి కూడా మంత్రులుగా పనిచేశారని పేర్కొన్నారు. పక్కన కృష్ణానది పారుతున్న సాగు,తాగునీరు ఇవ్వలేదని, ఫ్లోరోసిస్‌తో బాధ పడినప్పటికీ పట్టించుకోలేదన్నారు. నక్కల గండి, డిండి ప్రాజెక్టు కావాలనే డిమాండ్ ఉందని, కానీ ముందుకు పోలేదన్నారు. కెసిఆర్ సిఎం అయ్యాక మునుగోడులో రెండు రిజర్వాయర్లకు బీజం పడిందన్నారు. శివన్నగూడెం,చర్లగూడెం,లక్ష్మణాపురం రిజర్వాయర్ల పనులు కొనసాగుతున్నాయని, 70శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. రెండున్నర లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వబోతున్నామని, ఒక ఎకరం బీడు భూమి కూడా ఉండదన్నారు. మునుగోడు కోనసీమగా తయారు చేస్తామని కెటిఆర్ చెప్పారు. మునుగోడు ఎన్నికల్లో భాగంగా గట్టుప్పల్ ప్రజలు ఏ గట్టున ఉంటారో తేల్చుకోవాలని ఆయన సూచించారు. ఎందుకంటే ఈ గట్టునేమో కృష్ణా జలాల్లో మన వాటా తేల్చకుండా సతాయిస్తున్న నరేంద్ర మోడీ ఉన్నారు. ఈ గట్టునేమో రూ.2వేల పెన్షన్ ఇస్తున్న కెసిఆర్ ఉన్నారు. ఆ గట్టునేమో సిలిండర్ ధరను రూ.1200 చేసిన మోడీ ఉన్నారు. మరి ఏ గట్టున ఉందాం. ఎవర్నీ గెలిపించుకుందాం అని ఆలోచించాలన్నారు. ముఖ్యంగా గట్టుప్పల్ నేతన్న ఆలోచించాలని, 5శాతం జిఎస్టీ వేసి చేనేతకు మరణ శాసనం రాస్తున్న మోడీ ఒకవైపు ఉంటే,చేనేత మిత్ర,నేతన్నకు బీమా,నేతన్నకు చేయూత లాంటి కార్యక్రమాలు అమలు చేస్తున్న కెసిఆర్ ఆ గట్టున ఉన్నారు.అందుకే ఆ ఉప్పలగట్టు ≫2

## నేడు హైదరాబాద్‌లో జోడో యాత్ర

### చార్మినార్ నుంచి నెక్లెస్ రోడ్ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, అక్టోబర్ 31, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ తెలంగాణలో నిర్వహిస్తున్న భారత్ జోడో యాత్ర మంగళవారం హైద రాబాద్‌లో కొనసాగనుంది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సాగే మార్గాలలో కొన్ని గంటల పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఉదయం ఆరుగంటల సమయంలో రాహుల్ గాంధీ శంషాబాద్ నుంచి బయలుదేరి ఆరాంఘర్‌కు ఎనిమిది గంటల సమయంలో చేరుకుంటారు. అక్కడి నుంచి హసన్‌నగర్, బహదూ ర్‌పురా, పురానాపూల్, సిటీ కాలేజి, మదీనా మీదుగా చార్మినార్‌కు పది గంటల ప్రాంతంలో చేరుకుంటారు. అనంతరం ≫2

## రేపటి నుంచి లాసెట్ కౌన్సెలింగ్

### నేడు నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 3సంవత్సరాల లా కోర్సుతోపాటు.. 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సు, పీజీ లా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన లాసెట్, పీజీలాసెట్-2022 కౌన్సెలింగ్ రేపటి(బుధవారం) నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ నేడు(మంగళవారం) జారీ చేయనున్నారు. లాసెట్, పీజీలాసెట్-2022 అడ్మిషన్స్ కమిటీ సమావేశం సోమవారం తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ≫2




సోమవారం గుజరాత్‌లోని కేవడియాలో రాష్ట్రీయ ఏక్తాదివస్‌లో పాల్గొన్న ప్రధాని మోడీ

# సమైక్యతామూర్తికి పుష్పాంజలి

≫ దేశవ్యాప్తంగా రాష్ట్రీయ ఏక్తాదివస్‌గా పరిగణిస్తున్న సందర్భాన్ని ఆయన గుర్తుచేసారు. కేవాడియాలో మోడీ మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా భారత్ ఐక్యతను విచ్ఛిన్నంచేసేందుకు కుట్రలుజరిగాయని, ఇంకా జరుగుతూనే ఉన్నాయని, అయితే భారత్ వీటన్నింటినీ సమిష్టిగా తిప్పికొడుతుందని అన్నారు. ఈకుట్రలవల్లనే భారత్ ఇప్పటికీ సమస్యలను ఎదుర్కొంటున్నదని దేశ విభజనను శతృవులు ఒక సాకుగా తీసుకుని మనపై దాడులకు తెగబడుతున్నారన్నారు. ఇప్పటికీ ఆశక్తులు ఉన్నాయని, కులం, ప్రాంతం, భాష ప్రాతిపదికన శతృవులు తయారవుతున్నారన్నారు. శతృవులు బయటినుంచే కాకుండా అంతర్గతంగా కూడా ఉన్నారని, బానిసత్వంతోకూడిన ముఠాలు ఆ తత్వాన్నే కోరుకుంటాయని ఆయన ధ్వజమెత్తారు. అలాగే గుజరాత్‌లోని ఒక విద్యాకార్యక్రమంలో పాల్గొన్న హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ దేశ తొలిప్రధానిగా ఉండి ఉంటే దేశం అనేక సమస్యలను ఎదుర్కొనేది కాదని ఆలామంది నమ్మకం అని అన్నారు. పటేల్ వారసత్వం తుడిచిపెట్టేందుకు అనేక ప్రయత్నాలుజరిగాయని తనకుతానుగా చెప్పుకునేందుకు ఇష్టపడని నాయకులలో పటేల్ ఒకరని అమిత్‌షా అన్నారు. 500 కంటే ఎక్కువ రాచరిక రాష్ట్రాలు, లక్షద్వీప్, అండమాన్, నికోబార్ దీవులు, జునాగఢ్, హైదరాబాద్, కాశ్మీర్‌ల శాంతియుత ఏకీకరణకు పటేల్ కృషి అనిర్వచనీయమైనదని ఆయన అన్నారు. పటేల్ ఆశయాలు అర్థంచేసుకోవాలంటే ఆయన జీవితాన్ని అధ్యయనంచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# నేటినుంచి ఆర్బీఐ డిజిటల్ కరెన్సీ

≫ మార్గంగా ఉంటుందని, ఇప్పటికే ఉన్న చెల్లింపు వ్యవస్థల్ని రీప్లేస్‌చేయడం లక్ష్యం కాదని ఆర్‌బిఐ స్పష్టంచేసింది. సాధారణంగా సెంట్రల్‌బ్యాంకు డిజిటల్ కరెన్సీలగురించి అవగాహన కల్పించడం, డిజిటల్‌రూపాయి ప్రణాళికాబద్ధమైన ఫీచర్స్ తెలపడమే ఈ ముసాయిదా పత్రం జారీవెనుక ఉద్దేశ్యమని వివరించింది. ఆర్‌బిఐ రూపొందించే డిజిటల్ కరెన్సీకి ఇరూపీ అని పేరుపెట్టారు. సెంట్రల్‌బ్యాంకు డిజిటల్‌కరెన్సీ ఆర్‌బిఐ ఆధ్వర్యంలో వస్తుంది. డిజిటల్ ఫార్మాట్‌లో స్టోర్ అయి ఉంటుంది. ప్రస్తుతం ఉన్న కరెన్సీకి అదనంగా ఉంటుంది. బ్యాంకు నోట్లకు భిన్నంగా ఏమీ ఉండదు. కానీ డిజిటల్‌గా ఉండటం వల్ల సులభంగా వేగంగా చైకగా ఉంటుందని తేలింది. ఇది ఇతర రకాల డిజిటల్‌కరెన్సీకి ఉన్నట్లుగానే లావాదేవీలప్రయోజనాలుంటాయి. సిబిడిసికరెన్సీని పేపర్ ఫార్మాట్‌లోకి మ ఆర్చుకోవచ్చు ఆర్‌బిఐ బ్యాలెన్స్‌షీట్‌లోకూడా ఉంటుందని చట్టబద్ధంగా ఎక్కడైనా చెల్లుతుందని తేల్చింది. పైలట్ పద్ధతిలో ఇరూపీ ద్వారా కొన్ని లావాదేవీలు జరగనున్నాయి. దశలవారీగా డిజిటల్ కరెన్సీ వినియోగాన్ని విస్తరిస్తుంది. పైలట్ ప్రాజెక్టు లాంచ్ అయిన తర్వాత డిజిటల్‌కరెన్సీ ఫీచర్స్‌ని ఇరూపీ ప్రయోజనాలను ఎప్పటికప్పుడు వివరిస్తామని గతంలోనే ఆర్‌బిఐ తెలిపింది. ప్రస్తుతం డబ్బు కరెన్సీ నోట్లరూపంలో ఉన్నట్లు డిజిటల్‌రూపంలోకూడా ఉంటుంది కరెన్సీ నోటుకు ఎంత విలువ ఉంటుందో డిజిటల్‌రూపీకి అంతే విలువ ఉంటుంది. ఆర్‌బిఐ ఆధ్వర్యంలో వస్తున్న డిజిటల్ కరెన్సీ కావడంతో కరెన్సీ నోట్ల చెల్లుబాటుకు ఆర్‌బిఐ ఎలా బాద్యత తీసుకుంటుందో డిజిటల్‌కరెన్సీ చెల్లుబాటు బాద్యతకూడా ఆర్‌బిఐపైనే ఉంటుంది.

# ఎపిలో ప్లెక్సీలపై నిషేధం వాయిదా

**విజయవాడ,అక్టోబరు31,ప్రభాతవార్తప్రతినిధి:** ప్లాస్టిక్ ఫ్లెక్సీలపై నిషేదం అమలును ఎపి ప్రభుత్వం వాయిదా వేసింది. వాస్తవానికి నవంబరు 1 నుంచి ఈ నిషేదం అమలులోకి రావాల్సి వుంది.వచ్చే ఏడాది జనవరి 26ను తిరిగి రద్దు ఆదేశాలు అమిలు అవుతాయి.నిషేదాని గౌరవిస్తామని, అయితే అమలుకు కొంత సమయం ఇవ్వాలని ఫ్లెక్సీ తయారీదారులు కోరడంతో ఏపీ ప్రభుత్వం ఈ తాజా నిర్ణయం తీసుకుంది. ఫ్లెక్సీలకు ప్రత్యామ్నయం అమలు చేయాలంటే సాంకేతిక పరిజ్ఞానం,తయారీ సామాగ్రి మార్చుకోవాల్సి ఉందని వారు ప్రభుత్వానికి వివరించారు.దీనిపై సీఎం జగన్ స్పందించారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీ తయారీదారులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

# ఇంట్లో ఐటి సోదాలు

≫ప్రచారం ముగియనుంది. బైపోల్ ఓటింగ్‌కు మరో రెండు రోజులు మాత్రమే సమయం ఉంది. మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి టిఆర్‌ఎస్ వ్యవహారాలన్నీ మంత్రి జగదీశ్‌రెడ్డి దగ్గరుండి చూసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జగదీష్‌రెడ్డి పిఏ ఇంట్లో ఐటీ రైడ్స్ జరగడం కలకలం రేపింది. రాజ్యాంగ బద్ద సంస్థలను వాడుకుంటూ బిజెపి అక్రమాలకు పాల్పడుతోందని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. చండూరులో సిఎం కెసిఆర్ సభతో మునుగోడు ఉప ఎన్నికలో ఓటమిపై బిజెపికి స్పష్టత వచ్చిందన్నారు. టిఆర్‌ఎస్ భవన్‌లో సోమవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే 15 రోజుల్లో కృష్ణా జలాల వాటా తేలుస్తామని చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సిబిఐ,ఈడీ వంటి రాజ్యాంగ బద్ద సంస్థలను తోక సంస్థలుగా బిజెపి వాడుకుంటోందని విమర్శించారు.

# భారీ పెట్టుబడి

≫ కెటిఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ పెట్టు బడి ద్వారా 300 మందికి పైగా ప్రత్యక్షఉపాధి లభించనుంది. పరోక్షంగా చాలా మందికి ఉపాధి లభించనుందని తెలిపారు. పెట్టుబడులకు తెలంగాణ ఎర్ర తివాచీ పరుస్తోందని అన్నారు.

# బిఆర్‌ఎస్‌తో పొత్తు ప్రసక్తే లేదు..

≫ రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్లతో ముఖాముఖాగా ఆయన మాట్లాడారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో పార్టీ అధికారంలోకి రాకపోవడాన్ని రాహుల్ దృష్టికి తెచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, విబేదాలతో పార్టీ మరింత బలహీన పడిందన్న విషాయాన్ని రాహుల్ దృష్టికి తీసుకురాగా దానికి స్పందిస్తూ రాహుల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు, విబేదాలు ఉన్నప్పటికీ ఈ సారి మాత్రం కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని, ఎన్ని సమస్యలు ఎదురైనా, ఇబ్బందులు ఎదురైనా తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరడం తథ్యంమన్నారు. తాను చేస్తున్న భారత్ జోడో యాత్ర పిజికల్ ఫిట్‌నెస్ కోసం చేస్తున్న యాత్ర కాదని, అట్టడుగునా ఉన్న అనగారిణ గ్రామీణ పేద ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ముమ్ముందు వీటిని పరిష్కారించడానికి కొనసాగుతున్న యాత్రగా ఆయన అభివర్ణించారు. భారత దేశ సంపదను ఇద్దరు ముగ్గురు ధనవంతులు, వ్యాపారుల కోసం బీజేపీ వారికి అప్పనంగా కట్టపెడుతుంది. కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం వారికి దోచి పెడుతుందని ఆయన ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీఆర్‌ఎస్ ఈ రెండు పార్టీలు అవినీతి, అక్రమాలు అడ్డగా మారాయని, పేద ప్రజల సొమ్ము అంతా కొంత మంది బడా బాపులకు దాసోహంగా మారిందన్నారు. మోడీ , కేసీఆర్ పాలనలో ప్రభుత్వ సంస్థలన్ని నీరుగారిపోతున్నాయని, విద్యా సంస్థలన్ని ఒక్కొక్కటి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయని ఆయన పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించావల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని పట్టించుకోవడం లేదని, చిన్న చితక వ్యాపారస్తులు ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందక ఎన్నో అవస్థలు పడుతున్నారని, రైతులకు అందించవాల్సిన వనరులను కూడా ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంస్థలను ఒక్కొక్కటి ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటు వస్తున్నాయి. బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు కొంత మంది వ్యాపారుస్థులకు, రాజకీయా నాయకుల స్వలాభం కోసం పనిచేస్తున్నాయన్నారు. దేశంలో బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థలు భారతదేశంలో మత విద్వేశాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్యన అశాంతిని, ఆందోళనలను సృష్టించి రాజకీయంగా లబ్ధి పొందడానికి బీజేపీ దేశంలో కుట్ర రాజకీయాలకు తెర తీసిందని, 8 సంవత్సరాల కాలంలో బీజేపీ మోస రహిత రాజకీయాలను ఎదుర్కొవడానికి దేశంలోని అన్ని వర్గాల ప్రజలు ఐక్యమత్యంతో పోరాటం చేయలాని, అన్ని వర్గాలను ఏకం చేయడానికే ఈ భారత్ జోడో యాత్ర కొనసాగిస్తున్నామని అన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన యాత్రలో సామాన్య ప్రజల జీవన స్థితిగతులపై తనకు ఒక అవగాహన రావడానికి ఈ పాదయాత్ర ఎంతో ఉపయోగపడుతుందని విలేకరులు అడిగిన ప్రజలకు సమాదానం ఇచ్చారు. తాను రాజకీయాల్లోకి రాకముందు 25 సంవత్సరాల వయస్సులోనే పాదయాత్ర వంటి కార్యక్రమాలు చేపట్టాలని అప్పుడే ఉన్నాదని, రాజకీయాల్లోకి వచ్చిన తరువాత 2 సంవత్సరాల క్రితం దేశవ్యాప్తంగా పాదయాత్ర చేయాలనే నిర్ణయానికి వచ్చామని, ఈ విషయంలో ఇద్దరు ముగ్గురు కాంగ్రెస్ అగ్రనేతలు సహితం అంగీకరించారని గుర్తు చేశారు. కోవిడ్ కారణంగా ఈ పాదయాత్ర రెండు సంవత్సరాలు ఆలస్యంగా కొనసాగుతుందన్నారు. ఈ పాదయాత్రకు కాంగ్రెస్ నాయకులు, అభిమానులే కాకుండా కాంగ్రెస్‌ను వ్యతిరేకించే వారు కూడా యాత్రలో పాల్గొని పలు సమస్యల గురించి తమ దృష్టికి తీసుకువస్తున్నారని అన్నారు. తెలంగాణలో భారత్ జోడో యాత్రకు వస్తున్న స్పందనకు ఆనందం వ్యక్తం చేశారు. ఏఐసీసీ నాయకుడు జయరాంరమేష్, టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి, మాధు యాష్కీగౌడ్, మాణిక్యం ఠాగూర్, భట్టువిక్రమార్క తదితరులు పాల్గొన్నారు.



సోమవారం కొత్తూరు ప్రాంతంలో రాహుల్ పాదయాత్ర దృశ్యం

# నేడు హైదరాబాద్‌లో జోడో యాత్ర

≫ చార్మినార్ వద్ద వున్న భాగ్యలక్ష్మీ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ జరిగే కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని రాహుల్ గాంధీ ఆవిష్కరిస్తారు. అనంతరం అక్కడ కొంతసేపు వుండి మ ధ్యాహ్నం మూడు గంటల సమయంలో చార్మినార్ నుంచి తిరిగి యాత్ర ప్రారంభిస్తారు. ఈ యాత్ర మదీనా, అఫ్జల్‌గంజ్, మోజం జాహీ మార్కెట్, గాంధీ భవన్, నా ంపల్లి, రవీంద్ర భారతి, ఎన్టీఆర్ గార్డెన్స్ మీదుగా నెక్లెస్ రోడ్డు వరకు సాగుతుంది. అనంతరం రాత్రి ఏడు గంటలకు నెక్లెస్ రోడ్డు వద్ద జరిగే బహిరంగ సభలో రాహుల్ గాంధీ పాల్గొంటారు. కాగా హైదరాబాద్‌లో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రను పురస్కరించుకుని యాత్ర సాగే మార్గాలలో ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ ను ఇతర మార్గాల గుండా మళ్లిస్తారు. ఇదే సమయంలో యాత్ర సాగే మార్గాలలో ఆర్టీసీ బస్సులను సైతం మళ్లించనున్నారు. కాగా నెక్లెస్ రోడ్డులో రాహుల్ గాంధీ పా ల్గొననున్న బహిరంగ సభకు తెలంగాణ నుంచి వాహనాలలో వచ్చే వారి కోసం నగరంలోని పలుచోట్ల పార్కింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల నుం చి వచ్చే వారు తమకు కేటాయించిన పార్కింగ్ కేంద్రాలలోనే వాహనాలను నిలపాల్సి వుంటుంది. కాగా రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా నగరంలో వి ధించిన ట్రాఫిక్ ఆంక్షల నేపథ్యంలో ఈ సమయంలో ఆయా మార్గాలలో ప్రయాణించే వారు ఇతర మార్గాల గుండా వెళ్లాలని, పోలీసుల సూచనలను పాటించాలని సిటీ ట్రాఫిక్ చీఫ్ రంగనాథ్ కోరారు. ముఖ్యంగా చార్మినార్ నుంచ నెక్లెస్ రోడ్డు వరకు రాహుల్ గాంధీ నిర్వహించే భారత్ జోడో యాత్ర సమయంలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా వుండే అ వకాశం వుందని ఆయన తెలిపారు. ఈ సమయంలో ఈ మార్గంలో ప్రయాణీకులు తమ ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, ఇతర మార్గాలలో వెళ్లాలని ఆయన కోరారు. ఎంఎంటిఎస్, మెట్రో రైళ్లలో ప్రయాణాలను సాగించాలని, ఓఆర్ఆర్ గుండా వాహనదారులు వెళ్లడం మంచిదని ఆయన తెలిపారు.

# అడుగడుగున భారీ భద్రత

≫ ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ఉంటుందని వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్,ముగ్గురు ఆఫీసర్లు ఉంటారని తెలిపారు. 3,366 మంది రాష్ట్ర పోలీసు సిబ్బందితో పాటు 15 కంపెనీల కేంద్ర బలగాలు విధుల్లో ఉంటారని తెలిపారు. కాగా, అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలు ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ స్థాయి అధికారులు, మెడికల్ బృందాలు ఉంటాయని అన్నారు. ప్రత్యేక యాప్ ద్వారా ప్రతి గంటకూ నేరుగా పోలింగ్ కేంద్రం నుంచి ఓటింగ్ శాతం చేస్తామని తెలిపారు. మునుగోడు నియోజకవర్గం పరిధిలో 2,41,855 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో 50 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. 5686 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నప్పటికీ కేవలం 739 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నారని వివరించారు.

**వివరణ అందింది.... ఈసీకి నివేదించాం...**

మరోవైపు బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీకి సంబంధించి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నుంచి వివరణ అందిందని,ఈసీకి నివేదించినట్లు సీఈవో వికాస్‌రాజ్ చెప్పారు. చేతులపై పార్టీల గుర్తులు వేసిన ఫిర్యాదుపై ఎఫ్‌ఐఆర్ నమోదైందని తెలిపారు. రిటర్నింగ్ అధికారిపై సీఈవో కార్యాలయం నుంచి ఎలాంటి ఒత్తిడి లేదని,తమపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేవని వికాస్‌రాజ్ స్పష్టం చేశారు.

# గెలుపు ఖరారు

≫ వరకు నిర్ణయం తీసుకోలేదన్నారు. మోటర్లకు మీటరు పెడితే రూ.30వేల కోట్లు ఇస్తామని కేంద్ర ప్రభుత్వంలో ఆశ చూపిందన్నారు. మీటర్లు పెడితే తక్షణమే రూ.6వేల కోట్లు ఇస్తామని కేంద్ర ఆర్థిక శాఖ తెలంగాణ ఆర్థిక శాఖకు లేఖ రాసిందని చెప్పారు. అయితే గొంతులో ప్రాణం ఉన్నంత వరకు మీటర్లు పెట్టబోమని సిఎం కెసిఆర్ చెప్పారన్నారు. మోటార్లకు మీటర్ల పేరుతో రైతు మెడలో ఉరితాడు బిగించే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది 65 లక్షల మంది రైతుల జీవితాలతో ముడిపడిన అంశమన్నారు.

**చేనేతకు జిఎస్టీపై పచ్చి అబద్ధాలు**

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. చేనేతపై జిఎస్టీని తెలంగాణ ప్రభుత్వం ఒప్పుకుందని పచ్చి అబద్ధాలు మాట్లాడారని విమర్శించారు. అయితే జిఎస్టీకి ఒప్పుకోబోమని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు.2016లో చేనేత అంశంపై జరిగిన జిఎస్టీ కౌన్సిల్ సమావేశమైందని, అప్పుడు ఆర్థిక మంత్రిగా ఉన్న ఈటల రాజేందర్ సమావేశానికి వెళ్లారని, చేనేతపై జిఎస్టీ అంశంపై రాష్ట్ర సర్కార్ అభిప్రయాన్ని ఆయనే కదా అని చెప్పారన్నారు.

ఇప్పుడు మీ పక్కనే ఉన్న ఈటలనే దీని గురించి అడగండీ, మీకే తెలుస్తోంది నిజం ఏంటో అని అన్నారు. చేనేతపై జిఎస్టీని మినహాయించాలని 2017లోనే రాష్ట్ర ప్రభుత్వం కోరిందన్నారు. అప్పటి ఆర్థిక మంత్రి ప్రస్తుతం తమ పక్కనే ఉన్నారని, ఆయనను అడిగి తెలుసుకోవాలని సూచించారు. బిజెపి నేతలు అసత్యాలపై వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

**రూ.19వేల కోట్లు కాదు కదా... రూ.19లు కూడా లేదు...**

ఫ్లోరైడ్ కోసం రూ.800 కోట్లు ఇచ్చామని కిషన్‌రెడ్డి పచ్చి అబద్ధాలు చెప్పారని, మిషన్ భగీరథకు రూ.19,200 కోట్లు ఇవ్వాలని నీతి అయోగ్ సిఫార్సు చేసిందన్నారు. రూ.19వేల కోట్లు కాదు కదా... రూ.19 కూడా ఇవ్వలేదన్నారు. హర్‌ఘర్‌కో జల్ పథకం ఇస్తామన్న 50శాతం నిధులు ఏవన్నారు.15వ ఆర్థిక సంఘం మిషన్ భగీరథకు రూ.2350 కోట్లు ఇవ్వాలని చెప్పిందన్నారు. మరి ఆ నిధుల సంగతి ఎంటో కిషన్‌రెడ్డి మాట్లాడాలన్నారు. నీతి అయోగ్ సిఫార్సులను కేంద్రం తుంగలో తొక్కుతుందన్నారు.

**బిజెపి అంటే కూలిపోయే బ్రిడ్జీలు**

గుజరాత్‌లో కేబుల్ బ్రిడ్జి కూలిపోయి వందల సంఖ్యలో మృత్యువాత పడ్డారని, బిజెపి అంటే కూలిపోయే బ్రిడ్జీలు... ప్రజల ప్రాణాలు నీళ్ల పాలు అని ఆరోపించారు. అక్రమంగా సంపాదించే డబ్బులతో ఎమ్మెల్యేలను లిఫ్ట్ చేసే పనిలో బిజెపి ఉందన్నారు. మునుగోడులో రీసర్చ్ సెంటర్, వంద పడకల దవాఖాన హామీని బిజెపి విస్మరించిందన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేక మునుగోడులో నడ్డా సభ రద్దు చేసుకున్నారు. ఈడీలు,సిబిఐలను కేంద్ర ప్రభుత్వం జేబు సంస్థగా మార్చిందన్నారు.

## వారం - వర్జ్యం

1-11-2022 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
అష్టమి రా.12-40; ఉత్తరాషాఢ ఉ.06-50
తదుపరి శ్రవణం తె.05-12
వర్జ్యం ఉ.10-33 ల 12-02
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులు. మిత్రులను కలుసుకుంటారు.

**వృషభం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**మిథునం:** కుటుంబంలో వివాదాలకు అవకాశం. సమన్వయం పాటించండి

**కర్కాటకం:** వివాదాలు సమసిపోతాయి. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు అధికారుల ప్రశంసలు లభ్యం.

**కన్య:** సామాన్యంగా ఉంటుంది. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి. వాహన ప్రాప్తి.

**తుల:** స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. ప్రయాణ సూచన.

**వృశ్చికం:** తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటారు. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**ధనుస్సు:** ఉద్యోగులకు పదోన్నతి సూచన. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**మకరం:** వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు చక్కబెట్టుకుంటారు.

**కుంభం:** ధార్మిక కార్యక్రమాలు పూర్తి చేస్తారు. చిరు వ్యాపారులకు బాగుంటుంది.

**మీనం:** శత్రువులు మిత్రులవుతారు. హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలని, హైదరాబాద్

# 89.92 లక్షల నగదు జప్తు

≫ లభించిన నగదుకు సరైన వివరాలు కూడా అందించలేదు. దీంతో ఈ నగదును జప్తు చేయడంతో పాటు కారు డ్రైవర్‌ను అరెస్టు చేసి తదుపరి విచారణ నిమిత్తం జూబ్లీహిల్స్ పోలీసులకు అ ప్పగించారు. పట్టుబడ్డ వ్యక్తి ఓ ఎంఎల్ఎ పిఎ వద్ద డ్రైవర్‌గా వున్నట్లు తెలిసింది. దీనిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారిస్తున్నారు.

# కోనసీమ చేస్తాం

≫ వీరభద్ర స్వామి ఎవరైతే ఉన్నారో వారి పేరుమీద నుంచే గట్టుప్పల్ అనే పేరు వచ్చింది, ఆస్వామి సాక్షిగా ఆలోచించండి, ఎవరు మనకు మిత్రులు, కార్పొరేట్ కమలమా? గరీబోళ్ల గులాబీనా? ఎవరు గెలిస్తే గట్టుప్పల్, మునుగోడు బాగుంటది,మనగోడెవరు వింటా రనేది ఆలోచించి ఓటేయండి అని కెటిఆర్ సూచించారు.

# లాసెట్ కౌన్సెలింగ్

≫ అధ్యక్షతన జరిగింది. అనంతరం ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను అడ్మిషన్స్ కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు విడుదల చేశారు. నవంబర్ 2 నుంచి 12 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికిఅవకాశం కల్పించారు.స్పెషల్ కేటగిరికి చెందిన వారికి నవంబర్ 14 నుంచి 16 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేపట్టనున్నారు. ఈ నెల 17న అర్హత కలిగిన అభ్యర్థుల లిస్టును ప్రకటించనున్నారు. తప్పులు ఉంటే సరిదిద్దుకోవడానికి మెయిల్ ద్వారా అవకాశం కల్పించనున్నారు. 18, 19 తేదీల్లో వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశమిచ్చారు. 20న వెబ్ ఆప్షన్లలో ఎడిట్ చేసుకోవడానికి అవకాశం ఇచ్చారు. ఈ నెల 22న ఫస్ట్ ఫేజ్ సీట్ అలాట్‌మెంట్ చేపట్టనున్నారు. నవంబర్ 23 నుంచి26 వరకు కాలేజీల్లో చేరడానికి అవకాశం ఇచ్చారు. నవంబర్ 28 నుంచి విద్యా సంవత్సరం 2022-23 క్లాసులను ప్రారంభించనున్నారు.

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:31/10/22

DAY - SINGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 187463
2nd Prize Rs.7000/- 10314
3rd Prize Rs.3500/-
05866 14108 22269 25319 26624
43548 61417 76068 79964 98828
4th Prize Rs.200/-
0055 1066 2330 3322 5744 6038 6891
9208 9221 9337
5th Prize Rs.100/-
1143 3402 3871 4147 4509 5010 5947
6864 7350 7382
6th Prize Rs.50/-
0043 1777 3656 4672 6240 7974 9030
0087 1780 3694 4678 6307 7996 9120
0154 1979 3724 4683 6677 8133 9145
0525 2260 3783 4731 6739 8343 9473
0678 2297 3786 4737 7137 8399 9579
0804 2322 3811 4788 7167 8439 9698
0938 2355 3885 4804 7176 8526 9915
1153 2435 3977 4962 7189 8569 9916
1155 2468 4086 5680 7255 8603 9946
1175 2800 4107 5751 7404 8645 9998
1445 2821 4343 5851 7479 8665
1496 3189 4344 5968 7481 8683
1524 3298 4407 6026 7482 8693
1577 3465 4476 6120 7503 8763
1718 3553 4600 6205 7952 8782

DAY - KUIL SERIES Dr No:159
1st Prize Rs.100000/- 396974
2nd Prize Rs.7000/- 11970
3rd Prize Rs.3500/-
05760 09427 18735 29180 40236
46066 62496 92868 95365 99057
4th Prize Rs.200/-
2986 3364 3639 4050 4255 5118 5554
6089 7890 9140
5th Prize Rs.100/-
0785 2526 4393 5691 5796 6748 7457
7675 9398 9805
6th Prize Rs.50/-
0026 1547 2633 3873 5403 7012 8718
0247 1717 2753 3968 5447 7237 8867
0278 1730 2783 3984 5544 7275 8922
0296 1763 2813 4052 5577 7439 8956
0338 1946 2958 4054 5670 7497 9080
0429 2037 3020 4092 5780 7503 9225
0566 2112 3125 4550 5789 7679 9661
0729 2136 3414 4630 5819 7772 9679
0952 2225 3537 4704 5849 7844 9685
1068 2295 3700 4975 6008 8242 9744
1197 2384 3738 5053 6232 8374
1203 2475 3773 5078 6694 8411
1248 2503 3802 5107 6761 8515
1333 2525 3830 5167 6915 8527
1377 2616 3844 5349 6976 8546

## ROSA DEER ROYAL MONDAY
DrawDate on:31/10/22

DAY - ROSA SERIES Dr No:159
1st Prize Rs.100000/- 662396
2nd Prize Rs.7000/- 66272
3rd Prize Rs.3500/-
01447 01741 06918 10155 28764
56065 58086 63796 70916 75708
4th Prize Rs.200/-
3176 3629 4851 4908 5284 7076 7632
8282 9069 9474
5th Prize Rs.100/-
0441 0572 0714 2896 4511 5529 7582
7658 8519 8911
6th Prize Rs.50/-
0174 1479 2988 3969 5151 6744 8943
0301 1662 3079 4035 5210 6907 9071
0415 1841 3122 4253 5234 7255 9147
0421 2064 3330 4360 5373 7295 9243
0424 2072 3358 4419 5403 7640 9312
0463 2073 3376 4443 5469 7655 9396
0481 2256 3432 4505 5538 7699 9421
0543 2356 3522 4594 5593 7984 9635
0737 2406 3549 4601 5660 8010 9733
0812 2536 3605 4687 6193 8025 9885
0860 2631 3663 4691 6216 8298
1026 2775 3702 5017 6249 8435
1259 2850 3715 5030 6353 8591
1361 2866 3837 5059 6677 8592
1439 2980 3914 5063 6687 8654

DAY - DEER SERIES Dr No:159
1st Prize Rs.100000/- 165159
2nd Prize Rs.7000/- 21292
3rd Prize Rs.3500/-
02053 14852 31888 38715 47303
62734 74097 85139 93049 93315
4th Prize Rs.200/-
0670 1413 3082 4628 5972 6422 8219
8724 8880 9446
5th Prize Rs.100/-
1077 2634 2694 3730 5905 6143 7351
7774 8761 9956
6th Prize Rs.50/-
0297 2009 2946 4134 5323 6891 8829
0311 2097 3007 4220 5340 7022 8836
0317 2107 3015 4255 5383 7044 8863
0355 2118 3076 4289 5404 7063 9048
0431 2151 3140 4406 5459 7478 9106
0654 2183 3224 4473 5504 7565 9216
0987 2205 3419 4491 5654 7694 9279
1040 2357 3527 4535 5724 7750 9379
1042 2443 3537 4555 5971 7902 9561
1078 2448 3546 4742 5974 8175 9846
1109 2714 3569 4814 5995 8208
1180 2816 3602 4917 6304 8284
1395 2880 3617 5036 6405 8569
1801 2892 3686 5078 6590 8598
1908 2921 3992 5158 6828 8801

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:31/10/22

DAY - THANGAM SERIES Dr No:159
1st Prize Rs.100000/- 483781
2nd Prize Rs.7000/- 07564
3rd Prize Rs.3500/-
07459 17138 24054 50576 56519
68165 74539 81742 98649 99353
4th Prize Rs.200/-
1245 3039 3535 3866 4817 5545 7191
8922 9295 9710
5th Prize Rs.100/-
0117 0285 0379 0618 3119 3395 5864
7919 8299 9824
6th Prize Rs.50/-
0358 1334 2381 4090 5487 7587 9191
0463 1344 2452 4168 5591 7788 9292
0474 1351 2726 4206 5712 7989 9440
0568 1411 2899 4216 5719 8062 9496
0808 1555 3015 4434 6026 8085 9856
0824 1586 3074 4455 6143 8168 9873
0845 1587 3204 4484 6412 8254 9874
0887 1631 3456 4622 6433 8598 9950
0900 1684 3472 4658 6578 8716 9975
1052 1706 3493 4788 6965 8916 9996
1080 1833 3503 4974 7028 8929
1130 1866 3680 4995 7097 8952
1198 1990 3940 5130 7194 9009
1267 2027 3946 5343 7291 9019
1280 2343 4015 5420 7506 9104

DAY - VAIRAM SERIES Dr No:18
1st Prize Rs.50000/- 792435
2nd Prize Rs.7000/- 72705
3rd Prize Rs.3500/-
07092 08291 20912 22586 24008
48349 63278 66931 78612 88051
4th Prize Rs.200/-
0606 0727 1383 2846 3591 4155 4463
5508 5978 9852
5th Prize Rs.100/-
0742 1200 3433 4316 5943 7117 8108
8711 9007 9297
6th Prize Rs.50/-
0031 2014 2527 4274 5753 7544 8867
0193 2067 2608 4425 5795 7659 8940
0426 2095 2810 4785 5811 7734 8949
0773 2146 2957 5025 5986 7744 9085
0795 2163 3085 5193 6150 7758 9187
0849 2170 3089 5216 6441 7762 9287
0856 2176 3317 5287 6586 7921 9300
1041 2178 3408 5293 6674 8067 9477
1310 2184 3461 5299 6975 8123 9719
1486 2217 3480 5317 7034 8152 9875
1526 2264 3933 5346 7165 8450
1701 2269 4050 5404 7249 8466
1840 2289 4066 5443 7357 8599
1925 2347 4169 5491 7360 8725
1947 2523 4251 5558 7466 8823

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:31/10/22

DAY - NALLANERAM SERIES Dr No:159
1st Prize Rs.50000/- 289687
2nd Prize Rs.7000/- 09381
3rd Prize Rs.3500/-
05676 06929 14676 15284 31421
60730 73521 75789 76331 88186
4th Prize Rs.200/-
0599 1321 1934 3529 4185 5456 7210
7395 8015 9561
5th Prize Rs.100/-
0167 1288 3597 3891 5790 7514 8094
8549 8903 9364
6th Prize Rs.50/-
0033 1639 2637 3878 5904 7649 9008
0138 1667 2681 3907 5906 7687 9234
0166 1680 2692 3947 5982 7759 9249
0244 1685 2699 4178 6071 7778 9330
0683 1718 2732 4282 6291 7813 9349
0711 1909 2774 4424 6504 8431 9589
0797 1919 3035 4491 6629 8531 9608
0911 2066 3039 4571 6745 8576 9628
0995 2118 3144 4699 6790 8577 9658
1243 2130 3228 4739 6824 8630 9823
1336 2325 3377 4768 6884 8643
1384 2525 3386 5173 6893 8745
1431 2545 3512 5226 7133 8974
1550 2581 3545 5287 7448 8985
1584 2621 3669 5794 7455 8992

DAY - MANI SERIES Dr No:18
1st Prize Rs.50000/- 348108
2nd Prize Rs.7000/- 37606
3rd Prize Rs.3500/-
02284 04919 37215 38848 58471
58836 74591 78534 82057 97696
4th Prize Rs.200/-
0219 1329 2853 3038 3399 3666 5151
5613 7239 8300
5th Prize Rs.100/-
1828 2976 3173 4430 5082 5769 6319
8107 9341 9567
6th Prize Rs.50/-
0190 1818 3076 5090 6375 7927 9253
0277 1833 3123 5123 6625 7937 9297
0469 1846 3133 5141 6768 8135 9372
0507 1856 3339 5220 6797 8198 9434
0532 1874 3423 5331 6965 8340 9458
0609 1948 3790 5414 7027 8352 9583
0649 2214 3934 5503 7069 8484 9590
1094 2361 4080 5541 7233 8580 9669
1095 2422 4137 5672 7253 8781 9674
1117 2438 4230 5723 7571 8960 9745
1352 2502 4275 5854 7716 9009
1520 2557 4505 5855 7739 9181
1600 2624 4554 5884 7799 9189
1612 2920 4686 5933 7800 9215
1731 2980 4817 6171 7827 9216

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:31/10/22

DAY - KUMARAN SERIES Dr No:159
1st Prize Rs.50000/- 445100
2nd Prize Rs.7000/- 35366
3rd Prize Rs.3500/-
18985 21967 22709 30006 33986
65960 73008 77108 79054 89989
4th Prize Rs.200/-
0371 0578 1025 1623 2290 4007 5410
6360 8212 9172
5th Prize Rs.100/-
1208 2485 3258 4311 4534 5352 5988
6304 6760 9780
6th Prize Rs.50/-
0086 1604 3342 4824 6211 7271 8357
0098 1630 3367 5011 6433 7300 8942
0125 1931 3375 5020 6527 7362 9080
0406 1993 3452 5148 6583 7457 9141
0608 1999 3539 5289 6629 7546 9233
0657 2038 3673 5319 6654 7567 9243
0675 2140 4074 5356 6695 7643 9354
0878 2416 4140 5381 6713 7705 9448
1184 2593 4200 5398 6851 7855 9563
1266 2772 4270 5475 6855 7886 9723
1267 2858 4512 5614 6956 8083
1325 2881 4638 5641 7070 8231
1368 3092 4772 6013 7093 8247
1499 3130 4796 6129 7169 8249
1500 3240 4814 6130 7223 8341

DAY - VISHNU SERIES Dr No:159
1st Prize Rs.50000/- 736584
2nd Prize Rs.7000/- 47651
3rd Prize Rs.3500/-
02311 06811 13138 20542 34419
53382 73329 78494 80101 80342
4th Prize Rs.200/-
0212 2382 2783 3274 3298 4387 4489
7768 8725 8727
5th Prize Rs.100/-
0451 0953 1753 2603 3202 4592 5558
6410 7884 8886
6th Prize Rs.50/-
0202 1640 3403 4932 6518 7691 9187
0278 1903 3531 5053 6547 7704 9242
0335 1975 3795 5117 6646 7727 9251
0353 2042 3892 5179 6689 7756 9255
0359 2262 3982 5273 6788 7879 9399
0903 2305 4103 5328 7002 7940 9605
0941 2316 4145 5411 7024 8046 9614
1102 2352 4147 5575 7066 8122 9704
1156 2620 4156 5695 7248 8189 9752
1209 2689 4214 6134 7392 8456 9943
1283 2701 4290 6231 7531 8674
1285 2932 4344 6255 7598 8770
1325 3149 4407 6336 7609 8866
1348 3182 4434 6390 7631 9139
1611 3266 4525 6505 7646 9179

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:31/10/22

DAY - SWARNALAXMI SERIES Dr No:159
1st Prize Rs.50000/- 965318
2nd Prize Rs.7000/- 76578
3rd Prize Rs.3500/-
19615 21220 32529 43418 54334
65847 76106 87344 98438 98714
4th Prize Rs.200/-
1692 1934 2072 2612 4469 5986 6007
7578 7700 8365
5th Prize Rs.100/-
0219 1820 2397 3385 4324 5316 5328
8570 9257 9652
6th Prize Rs.50/-
0125 1654 2587 4630 6352 7747 8720
0195 1688 3011 4895 6423 7930 8726
0331 1761 3148 5165 6427 8085 8880
0537 1795 3210 5196 6466 8089 8942
0561 1803 3715 5203 6830 8178 9190
0727 1809 3770 5222 6848 8252 9198
0882 1866 3796 5549 6982 8281 9634
0979 1961 4008 5655 7019 8301 9637
1127 2032 4022 5740 7024 8445 9848
1195 2043 4029 5817 7127 8496 9961
1252 2057 4076 5818 7217 8554
1389 2093 4123 5903 7332 8571
1444 2183 4140 5915 7451 8669
1515 2367 4249 5939 7568 8707
1607 2562 4605 6139 7728 8710

DAY - LION SERIES Dr No:18
1st Prize Rs.50000/- 697798
2nd Prize Rs.7000/- 53221
3rd Prize Rs.3500/-
18312 29469 31802 42668 53600
64517 64864 75922 86955 97449
4th Prize Rs.200/-
0583 2788 3401 3848 4426 5493 6106
6751 6925 8499
5th Prize Rs.100/-
0284 0311 1045 1179 1191 2853 3729
4220 8728 9203
6th Prize Rs.50/-
0025 1491 2390 3980 5423 7786 8747
0099 1507 2729 4346 5575 7801 8869
0170 1581 2768 4364 5814 7816 9069
0177 1735 2965 4549 5868 7847 9228
0192 1746 3038 4759 5947 7946 9435
0332 1800 3156 4839 6012 8038 9472
0341 1803 3249 4899 6104 8124 9531
0490 1879 3262 4937 6349 8205 9664
0936 1928 3444 5008 6350 8329 9713
0998 2121 3474 5063 6596 8337 9825
1070 2179 3503 5151 7040 8411
1340 2208 3733 5155 7100 8509
1352 2211 3837 5162 7603 8525
1370 2313 3839 5288 7695 8716
1456 2351 3930 5373 7726 8737

# ధాన్యం కొనుగోలుకు నిధుల కొరత

- రూ.20 వేల కోట్లు అవసరమైతే రూ.3,500 కోట్లే లభ్యం
- రుణాలు ఇచ్చేందుకు ముందుకురాని బ్యాంకులు

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత వానాకాలం మార్కెటింగ్ సీజనుకు సంబంధించి దిగుబడి అయిన ధాన్యం కొనుగోలుకు నిధుల కొరత ఏర్పడింది. ఈ వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి పంటను సాగు చేయగా, తద్వారా 1.50 కోట్ల టన్నుల మేర ధాన్యాన్ని సేకరించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో 41 లక్షల టన్నులను విత్తనోత్పత్తి, బహిరంగ మార్కెట్‌లో విక్రయించాలని, మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిర్ణయించారు.

ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు నిమిత్తం దాదాపు 20 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేశారు. అయితే కేవలం 3,500 కోట్ల రూపాయలు మాత్రం అందుబాటులో ఉండటంతో అధికారులు కిందకు మీదకు చూస్తున్నట్లు తెలియవచ్చింది.

ధాన్యం కొనుగోలు కోసం ఇటీవల బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుండి 20 వేల కోట్ల రూపాయలను రుణంగా తీసుకునేందుకు టెండరులన పిలిచారు.

ఇందుకుగాను ఈ నెల 24 నుండి 26వ తేదీ వరకూ గడువు విధించారు. అయితే జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) మినహా ఇతర బ్యాంకులేవీ టెండర్ దాఖలు చేయలేదు. దీంతో 4 వేల కోట్ల రూపాయల రుణానికే పరిమితం కావాల్సి వచ్చింది. సాధారణంగా ప్రతీ సంవత్సరం ధాన్యం కొనుగోలు నిమి త్తం బ్యాంకుల నుండి రుణం తీసుకుంటారు. కేంద్రం లెవీగా సేకరించిన బియ్యానికి భారత ఆహార సంస్థ చెల్లించిన సొమ్మును రాష్ట్ర అధికారులు తీసుకొచ్చిన రుణానికి జమ చేస్తారు. అయితే 2014-15 ఆర్థిక సంవత్సరం నుండి ధాన్యం కొనుగోలు కోసం చేసిన రుణాలను చెల్లించకపోవడంతో దాదాపు 34 వేల కోట్ల రూపాయల మేర బకాయిలు ఉండి పోయాయి. దీంతో ఈ ఏడాది ధాన్యం కొనుగోలుకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు అంతగా ముందుకు రావడం లేదని సమాచారం.

## జాతీయ ఏక్తా దివస్ సందర్భంగా
## 13 మంది రాష్ట్ర పోలీసులకు కేంద్ర హోం శాఖ పతకాలు

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** స్వర్గీయ సర్దార్ వల్లభ భాయి పటేల్ జన్మదినం పుర స్కరించుకుని అక్టోబర్ 31వ తేదీన దేశ వ్యాప్తంగా ఉగ్రవాదం, తీవ్రవాదం కట్టడికి, అక్రమ ఆయు ధాలు, మాద కద్రవ్యాల నిర్మూలనకు విశేషంగా కృషి చేసినందుకు కేంద్ర హోం శాఖ ఇచ్చే స్పెషల్ ఆపరేషన్ మెడల్స్ ఈసారి రాష్ట్రం నుంచి 13 మందికి దక్కాయి. ఈ మెడల్స్‌కు ఎంపికైన వారిలో రాష్ట్ర నిఘా విభాగం అధిపతి అనిల్ కుమార్, డిఎస్‌పి కైతా రవీందర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ మొగుళ్ల వెంకటేశ్వర గౌడ్, సబ్ ఇన్‌స్పెక్టర్లు మహమ్మద్ అక్తర్ పాషా, పాండే జితేందర్ ప్రసాద్, సయ్యద్ అబ్దుల్ కరీం, హెడ్ కానిస్టేబుళ్లు సనుగొమ్ముల రాజవర్ధన్ రెడ్డి, మహమ్మద్ తాజ్ పాషా, కానిస్టేబుళ్లు మహమ్మద్ ఫరీదుద్దీన్, బచ్చుల లక్ష్మీ నారాయణ, కొడ్గల్ కిరణ్ కుమార్. సయ్యద్ జియాహుల్ హక్ వున్నారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ సోమవారం ఢిల్లీలో ఒక ప్రకటన విడుదల చేసింది.



రాష్ట్ర నిఘా విభాగం అధిపతి అనిల్ కుమార్



కార్తీక సోమవారం సందర్భంగా నగరంలోని శివాలయాల్లో భక్తులు దీపాలు వెలిగించిన దృశ్యం

## గాంధీ ఆసుపత్రి శానిటేషన్ వ్యవస్థ పునర్వ్యవస్థీకరణకు
# రూ. 14.56 కోట్లు మంజూరు

- ఆసుపత్రి ఆధునీకరణకు పెద్ద పీట : మంత్రి హారీశ్‌రావు



**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** గాంధీ ఆసుపత్రిలో ఉన్న శానిటేషన్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరణ చేయడానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. గాంధీ ఆసుపత్రి పర్యటన అనంతరం అక్కడి సమస్యల పరిష్కారం కోసం వైద్య, ఆరోగ్య, ఆర్థి శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగా గాంధీ ఆసుపత్రి శానిటేషన్ వ్యవస్థ పునర్ వ్యవస్థీకరణకు రూ. 14.56 కోట్లను మంజూరు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనల మేరకు గాంధీ ఆసుపత్రి ఆధునీకరణ పనులకు అవసరమైన నిధులు విడుదల చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. శానిటేషన్ వ్యవస్థ పునర్వ్యవస్థీకరణ కోసం రూ. 14.56 కోట్లను విడుదల చేస్తూ జీవో నంబర్ 649ని జారీ చేసింది. గాంధీ ఆసుపత్రిలో డ్రైనేజ్ వ్యవస్థ పాతది కావడంతో డ్రైన్ వాటర్ సెల్లార్‌లోకి రావడం, వాష్ రూంలు బ్లాక్ కావడం వంటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని మంత్రి తెలిపారు. ఇప్పుడు శానిటేషన్ వ్యవస్థను పునర్ వ్యవస్థీకరించడం వల్ల శాశ్వతంగా ఈ సమ్యకు పరిష్కారం లభించనుందన్నారు. నాలుగు లిఫ్టల కోసం రూ. 1.62 కోట్లను విడుదల చేసినట్టు మంత్రి చెప్పారు. గాంధీ ఆసుపత్రిలో 4 లిఫ్టల ఏర్పాటుకు అక్టోబర్ 29న ప్రభుత్వం రూ. 1.62 కోట్లు మంజూరు చేస్తూ జీవో నంబర్ 648ని విడుదల చేసిందని గుర్తు చేశారు.



## ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పార్టీ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషాతోపాటు నాయకులు చాడ వెంకట్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డితో కలిసి హైదరాబాద్‌లోని ముగ్దూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. పంజరంలో చిలుకలా మారిన సీబీఐని రద్దు చేయాలన్నారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులు నంబర్2గా చెబుతున్న కేంద్ర హోం మంత్రి అమిత్‌షా పాత్రపైన తెలంగాణ రాష్ట్ర పోలీసులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులపై ఇష్టానుసారం విమర్శలు చేస్తున్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, అజ్ఞాని బండి సంజయ్‌ని ప్రజల్లో నిలదీస్తామని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో ఒక రూపాయి కూడా ఖర్చు చేయకుండా ఎన్నికల్లో పాల్గొంటామని బీజేపీ ప్రమాణం చేయగలదా? అని కూనంనేని ప్రశ్నించారు. దొంగతనాలు, హత్యలు చేసిన వారు తామే ఏం తప్పు చేయలేదని చేసే ప్రమాణాలు చెల్లుబాటైతే ఇక చట్టాలు, న్యాయ వ్యవస్థ ఎందుకని ప్రశ్నించారు.

## మెడికల్ అండ్ హెల్త్ టిజిఒ అధ్యక్షుడు జూపల్లి మృతి

### కుటుంబానికి మంత్రి హారీశ్‌రావు సానుభూతి

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** వైద్య, ఆరోగ్య శాఖలోని మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జూపల్లి రాజేందర్ ఆదివారం తెల్లవారు జామున మృతి చెందారు. జూపల్లి రాజేందర్‌కు గుండెపోటు రావడంతో ఆదివారం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుఝామున మరణించారు. తెలంగాణ ఉద్యమ కాలంలో వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగులను, సిబ్బందిని ఉద్యమంలో ముందుండి నడిపించారు. రాజేందర్ మృతికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి హారీశ్‌రావు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## గిరిజన తండాల్లో రూ.2 వేల కోట్లతో రోడ్లు

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** తెలంగాణలోని గిరిజన తండాల్లో 2 వేల కోట్ల రూపాయలతో రోడ్లను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతీ తండాల్లోనూ పక్కా రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. ప్రధాన రహదారుల నుండి గ్రామాల్లోని రోడ్లకు అనుసంధానం చేసేందుకు ఈ నిధులను ఖర్చు చేస్తునున్నారు. వీటికి సంబంధించి గిరిజన సంక్షేమ శాఖ అధికారులు ఇప్పటికే ప్రతిపాదనలను ఖరారు చేశారు. తెలంగాణలో దాదాపు 3 వేల గిరిజన తండాల్లో 2,117 కిలో మీటర్ల మేర రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు.

## ఉద్యోగ సంఘాలపై బండి వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

### నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన
### టిఎన్‌జిఒ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** ఉద్యోగ సంఘాలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని టీఎన్‌జీవో రాష్ట్ర అధ్య క్షులు, ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మామిళ్ల రాజేందర్ డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా ఉద్యోగులు నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని రాజేందర్ మండిపడ్డారు. ఉద్యోగులను టీఆర్‌ఎస్‌కు అనుకూలమని మాట్లాడారని.. పరుష పదజాలంతో ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దిబ్బతీసేలా మాట్లాడారని విమర్శించారు.

గతంలోనూ బండి సంజయ్ ఇలానే మాట్లాడినా తన విచక్షణకే వదిలేశామని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వానికైనా ఉద్యోగ సంఘాలతో ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉంటుందన్నారు. ఉద్యమ కాలం నుంచి సీఎం కేసీఆర్ కడుపులో పెట్టుకొనికాపాడుకున్న వ్యక్తిగా పేగుబంధం, ఉద్యమ బంధంగా ఉద్యోగులం ఉన్నామని.. ఇది ఎన్నటికీ విడదీయరాని బంధమని రాజేందర్ స్పష్టం చేశారు. ఉద్యమ కాలంలో ఉద్యోగుల మెడపై కత్తిపెట్టినప్పుడు ఈ బీజేపీ నాయకులు ఎమయ్యారని ప్రశ్నించారు. ఉద్యోగుల శక్తి బీజేపీకి తెలియంది కాదని.. ఉద్యోగులతో పెట్టుకున్నవారికి ఏమైందో కూడా బీజేపీ నాయకులకు తెలియంది కాదన్నారు. ఉద్యోగుల మనోభావాలు దెబ్బ తినేలా, కించపరిచేలా మాట్లాడితే ఊరుకునేది లేదని రాజేందర్ స్పష్టం చేశారు. బండి సంజయ్ బేషర తుగా ఉద్యోగ సంఘాలకు క్షమాపణ చెప్పాలని .. లేకపోతే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని రాజేందర్ హెచ్చరించారు.

టీజీవో అధ్యక్షురాలు జి మమత మాట్లాడుతూ ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల పక్షాన జీతాలు కాదు.. జీవితాలు ముఖ్యమని తెలంగాణ ఉద్యమంలో పోరాడామని మమత గుర్తు చేశారు. ఉద్యమం సమయం లోనూ.. రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా సీఎం కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తున్నామన్నారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న కెఎల్. మల్లయ్య, ప్రొఫెసర్ బాగయ్య, దత్తాత్రేయ తదితరులు

## ముదిరాజ్‌లను బిసి-ఎలో చేర్చొద్దు

### తెలంగాణ బిసి-ఎ రిజర్వేషన్ పరిరక్షణ సమితి

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** ముదిరాజ్‌లను బిసి-ఎలో చేర్చొద్దని తెలం గాణ బిసి-ఎ పరిరక్షణ సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లోలో ఏర్పాటు చేసిన సమావేశంలో సమితి వ్యవస్థాపకులు ఎ.ఎల్ మల్లయ్య, ప్రొఫెసర్ ఎం.బాగయ్యలతోపాటు బిసిఏలోని వివిధ కులాల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 1968లో నాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరామన్ కమిటీ ఆధారంగా రాష్ట్రంలోని కులాలను పరిశీలించి 93కులాలను సామాజిక, ఆర్థిక విద్యాపరంగా వెనకబడిన కులాలుగా 4విభ్యాగాలుగా విభజించి జీవో తెచ్చిందన్నారు. బిసి ఏగ్రూప్‌లో అర్ధసంచార, సంచార జాతులు, విముకనత జాతులు ఆదిమ జాతులను మాత్రమే చేర్చడం జరిగిందని ఏకులాలు కూడా ఇప్పటివరకు విద్య, వైద్య ,ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో 1 శాతం కూడా లబ్ధి పొందలేదన్నారు. అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిన ముదిరాజ్‌లను బిసిఏల్లో కలిసి మమ్ముల్ని మరింత క్షీణపరచొద్దని డిమాండ్ చేశారు. అలాగే బిసిఏల్లోని కులాలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఓయూ జేఏసీ నేత ఎల్చల దత్తాత్రేయ, గోపి, నర్సింగరావు, మహేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తసిక్తమైన ఔటర్ రింగురోడ్డు

### డ్రైవర్ నిద్రమత్తుతో ఘోర రోడ్డుప్రమాదం
### ముగ్గురు దుర్మరణం, ఆరుగురికి గాయాలు
### దైవదర్శనానికి వెళ్లి వస్తూ కానరాని లోకాలకు..



వాహనం నుంచి మృతదేహాలను వెలికితీస్తున్న దృశ్యం

**మేడ్చల్, అక్టోబరు 31, ప్రభాతవార్త :** మేడ్చల్ పమీప ఔటర్ రింగు రోడ్డు రక్తసిక్తంగా మా రింది. దైవదర్శనం చేసుకుని ఇంటికి వెళుతున్న సమ యంలో కమ్ము కొచ్చిన నిద్రమత్తులో ముందు వెళుతున్న బారీ వాహనాన్ని డీ కొట్టడంతో అక్కడికక్కడే ముగ్గురు మృతి చెంది కానరాని లోకానికి వెళ్లగా మరో ఐదు మంది గాయాలపాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల గ్రామానికి చెందిన 5 మందితో పాటు వారి బందువులు మియాపూర్‌కు చెందిన ముగ్గురు, చిట్కుల్‌కు చెందిన మరో ముగ్గురు కలిసి మొత్తం 11 మంది వింగర్ వాహనంలో శ్రీశైలం వెళ్లి అక్కడ దైవదర్శనం చేసుకుని ఆదివారం సాయంత్రం తిరుగుప్రయాణమయ్యారు. ఈ క్రమంలో వారు ఔటర్‌రింగురోడ్డుపై వస్తుండగా మద్యరాత్రి 12 గంటల ప్రాంతంలో మేడ్చల్ సమీపంలోని కండ్లకోయ ఓఆర్‌ఆర్ జంక్షన్ సమీపంలో ముందు వెళుతున్న గుర్తు తెలియని బారీ కంటైనర్ వాహనాన్ని ఢీ కొట్టారు.

ఈ ప్రమాదంలో డ్రైవర్ నర్సింహారెడ్డితో పాటు శంకర్ గుప్తా(45), సురేష్ గుప్తా(48)లు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఏడు మందికి గాయాలు కాగ వారిని సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు. అందులో రూప, సంధ్య పరిస్థితి విషమంగా ఉండగా లావణ్య, శశికిరణ్, నరేందర్, బబిత, విజ్ఞేష్ గాయాలతో చికిత్స పొందుతున్నారు. మరో ఇద్దరు విజ్ఞు, అశ్రితలు ప్రమాదం నుంచి గాయాలు కాకుండా తప్పించుకున్నారు. ఈ ప్రమాదంలో వాహనం నుజ్జు నుజ్జయ్యింది. సమాచారం తెలుసుకున్న మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ముందుగా క్షత గాత్రులను ఆస్పత్రికి తరలించారు. అనంతరం మృత దేహాలను పొస్టోమార్టం నిమిత్తం మార్చురీకి తరలిం చారు. కాగా నిద్రమత్తులోనె ఈ ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు.

# బిజెపి నేతల్లారా.. నోరు అదుపులో పెట్టుకోండి

- కమ్యూనిస్టులను విమర్శించే నైతికహక్కు మీకు లేదు
- మునుగోడులో టీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** భారతీయ జనాతా పార్టీ(బీజేపీ) నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని.. లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హెచ్చరించారు. కమ్యూనిస్టులను విమర్శించే నైతిక హక్కు బీజేపీ నాయ కులకు లేదన్నారు. కమ్యూనిస్టులు టీఆర్‌ఎస్‌కు మద్ధతు నప్రకటించడాన్ని బీజేపీ నాయకులు భరించలేపోతున్నారని.. టీఆర్‌ఎస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుస్తారని వారికి అర్థం అయిందని.. అందుకే కమ్యూనిస్టులపై నోటికొచ్చినట్టు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. టీఆర్‌ఎస్‌కు కమ్యూనిస్టులు అమ్ముడుపోయారని విమరిస్తున్నారని.. నిజాయితీగా ఉండే కమ్యూనిస్టుల గురించి బీజేపీ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. సోమవారం సీపీఎం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్యతో కలిసి తమ్మినేని వీరభద్రం మీడియాతో మాట్లాడారు. అమ్ముడుపోయే చరిత్ర కమ్యూనిస్టులకు లేదని తమ్మినేని స్పష్టం చేశారు. రూ. 22 వేల కోట్ల కాంట్రాక్ట్ రాలేదని.. కేవలం రూ. 18 వేల కోట్ల కాంట్రాక్టే వచ్చిందని బీజేపీ నేత కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చెప్తున్నారని అన్నారు. ఇలాంటి అమ్ముడుపోయిన వారు పవిత్రమైన కమ్యూనిస్టులపై అంభాండాలు వేయడం సిగ్గు చేటన్నారు. బీజేపీ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని.. లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని తమ్మినేని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పాగా వేయాలన్న కుట్రలో భాగంగానే మునుగోడు ఉప ఎన్నిక వచ్చిందన్నారు. కాంగ్రెస్‌ను బలహీనం చేసి.. రాబోయే సాధారణ ఎన్నికల్లో టీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ అని నిరూపించేందుకు ఈ ఉప ఎన్నికలొచ్చాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కూల్చే కుట్రతోనే టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం సాగిందని తమ్మినేని విమర్శించారు. బీజేపీ నాయకులకు తెలియకుండానే కేంద్ర నాయకులు స్వామిజీలను పంపించిందన్నారు. దేశంలోని 7, 8 రాష్ట్రాల్లో బీజేపీయేతర ప్రభుత్వాలను కూల్చి కుట్రలు చేసి అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలను లొంగదీసుకునేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసి.. ఈడీ, సీబీఐని ప్రయోగిస్తున్నదని తమ్మినేని చెప్పారు. గత నెల 20న మునుగోడు సభలో రాజగోపాల్‌రెడ్డిని గెలిపించండి నెల రోజుల్లో ఈ ప్రభుత్వాన్ని కూల్చుతామంటూ సాక్షాత్తు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారని గుర్తు చేశారు. అందులో భాగంగానే నలుగురు టీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని చూశారని తమ్మినేని విమర్శించారు. సీఎం కేసీఆర్ ఏమీ చేసినా సమర్థించేది లేదని తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. మంచి చేస్తే మద్ధతిస్తామని.. చెడు చేస్తే విమర్శిస్తామన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండటం దేశానికే కాకుండా ప్రజలకు అరిష్టమన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండెంట్ వారి కార్యాలయం: మోడ్రన్ వర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్, పేట్లబురుజు, హైదరాబాద్-తెలంగాణ రాష్ట్రం

లేఖ నెం. మెడికల్ స్టోర్/MGMH/2002 టెండరు నోటిఫికేషను తేది: 27.10.2022

ఆస్పత్రి ప్రాంగణముయందు రోగుల సహాయకుల కొరకు ఒక సంవత్సర కాలానికి క్యాంటీన్‌ను నిర్వహించుటకు సీల్డు టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరు ఫారములు 10.11.2022 నుండి అన్ని పనిదినాలలో ఉ.11.00గం.ల నుండి మ.3.00గం.ల వరకు అమ్మబడతాయి. టెండరు ఫారముల అమ్మకమునకు చివరి తేది: 14.11.2022న మ.3.00గం.లు. సీల్డు టెండర్ల సమర్పణకు తేది: 15.11.2022న మ.3.00గం.లు. టెండర్లు 16.11.2022న మ.1.00గం.లకు తెరువబడతాయి. కాంట్రాక్టు నియమ నిబంధనలు మరియు ఇతర వివరములను ఈ కార్యాలయము నుండి 10.11.2022 నుండి అన్ని పనిదినాలలో ఉ.11.00గం.ల నుండి మ.3.00గం.ల వరకు పొందవచ్చును.

DIPR.No.2090-DP/CL/Advt/1/2022-23 తేది: 31.10.2022 సం/-. సూపరింటెండెంటు.



MVSR ENGINEERING COLLEGE
Approved by AICTE & Affiliated to Osmania University
Nadergul(V), Balapur(M), Ranga Reddy (D), Hyderabad-501510
ISO 9001:2015 Certified Institution, www.mvsrec.edu.in (Courses accredited by NBA and NAAC)
(An Autonomous Institution)
(Sponsored by Matrusri Education Society, Estd.1980)

SPOT ADMISSIONS - TSEAMCET - 2022

A few seats are available in **BE I Year.** Candidates may attend for Spot Admissions on **02.11.2022** at college campus at **11.00 AM.** Admissions will be made as per the guidelines of the Convenor, TSEAMCET-2022.

**For details visit our web site: www.mvsrec.edu.in.**

Date: 01.11.2022 PRINCIPAL



MATRUSRI ENGINEERING COLLEGE
(Sponsored by Matrusri Education Society, Estd.1980)
(Approved by AICTE & Affiliated to Osmania University)
#16-1-486, Saidabad, Hyderabad - 500 059. Ph: 040-24072764.

SPOT ADMISSIONS - TSEAMCET - 2022

A few seats are available in **BE I Year.** Candidates may attend for Spot Admissions on **02.11.2022** at college campus at **11.00 AM.** Admissions will be made as per the guidelines of the Convenor, TSEAMCET-2022.

**For details visit our web site: www.matrusri.edu.in.**

Date: 01.11.2022 PRINCIPAL



తెలంగాణ ప్రభుత్వం
తూముకుంట మునిసిపాలిటీ
ఆసక్తి వ్యక్తీకరణ EOI

నెం. 135/E1/TMC/EOI/1/2022-23 తేది: 31.10.2022

తూముకుంట మునిసిపాలిటీ వారు "స్వచ్ఛ్ సర్వేక్షన్-2023 కోసం ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్" గురించి పేరొందిన ఏజెన్సీలు/ సంస్థలు/కాంట్రాక్టర్లు/ఆర్గనైజేషన్ల నుండి దిగువ తెలిపిన నిబంధనలకులోబడి అర్హులకు బిడ్డర్ల నుండి దిగువ సంతకందారుచే సాంకేతిక మరియు ఆర్థిక బిడ్లు ఆసక్తి వ్యక్తీకరణ (EOI) లు కోరబడుచున్నవి. (i) సీల్డు సాంకేతిక మరియు ఆర్థిక బిడ్‌ల సమర్పణకు చివరి తేది : 07.11.2022న ఉ.11.00గం.లు. (ii) ఆసక్తి వ్యక్తీకరణ తెరచు తేది: 07.11.2022న ఉ.11.30గం.లు, నిబంధనలు: (1) సదరు ఏజెన్సీ /సంస్థ/కాంట్రాక్టర్లు/ ఆర్గనైజేషన్లు ఈపాటికే ఎండ్ టు ఎండ్ కలెక్షన్ ప్రక్రియ యందు 100% సామర్థ్యంతో QR కోడ్‌లు వాహనాలకు RFID ట్యాగింగ్ మానిటరింగ్ పద్ధతి జీపిఎస్ సిస్టమ్‌తో కూడినది ప్రతీ దానికి వాస్తవ ట్రాకింగ్ సిస్టమ్, వెబ్‌పోర్టల్ అప్లికేషన్‌తో సహాను నిర్వహించి ఉండవలెను. (2) సదరు ఏజెన్సీ /సంస్థ/కాంట్రాక్టర్లు/ఆర్గనైజేషన్లు GIS సాఫ్ట్‌వేర్ మరియు వేయింగ్ బ్రిడ్జ్ వంటి IOT పరికరాలతో పాటుగా అప్లికేషన్ సామర్థ్యాన్ని కలిగియుండవలెను. (3) సదరు ఏజెన్సీ /సంస్థ/కాంట్రాక్టర్లు/ఆర్గనైజేషన్ కమిషనరు. తూముకుంట మునిసిపాలిటీ వారి పేరిట రూ.10,000/-ల ప్రాసెసింగ్ ఫీజు (వాపసు చేయబడనిది) డిడిని సమర్పించవలెను. సవివరమైన పని తరహా మరియు టెండరు నిబంధనలకు, ఆసక్తి గల బిడ్డర్లు RFPను ఇంజనీరింగ్ విభాగము, తూముకుంట మునిసిపాలిటీ నుండి పొందవచ్చును. సంప్రదించాల్సిన మొబైల్ నెం. +91-7995307809 (కమిషనరు), +91-8333856780 (మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీరు). అన్ని సంబంధిత డాక్యుమెంట్లతో కూడిన సీల్డు కొటేషన్లు ఈ కార్యాలయానికి 07.11.2022న ఉ.11.00గం.లకు ముందుగా చేరునట్లు పంపవలెను. కమిషనరు, తూముకుంట మునిసిపాలిటీ వారికి ఎటువంటి నోటీసు/సమాచారం ఇవ్వకుండానే స్వీకరింపబడిన EOIలను రద్దు చేయు/మార్పు చేయు అధికారముగలదు.

సం/-. కమిషనర్, తూముకుంట మునిసిపాలిటీ.

DIPR.No.8396-PP/CL/Advt/1/2022-23 తేది: 31.10.2022



APPLICATION FOR REGIMENTAL SHOPS AT MILITARY HOSPITAL, SECUNDERABAD - 500015

1. The Commandant, Military Hospital, Secunderabad invites applications for the following Regimental Shops located Inside the Military Hospital, Secunderabad campus, for welfare & Convenience of Military personnel and their families.
   (a) Wet Canteen
   (b) Optical Shop
2. Eligibility : (a) War Widows/Widows of defence personnel killed while on duty.
   (b) Disabled soldier/Ex servicemen
   (c) Spouses/Widows of ex-servicemen.
3. Application : The application form (enclosed), details of license fees, instructions for applicant and general terms & condition etc, will be available at QM Office of Military Hospital Secunderabad on all working days between 0830hrs to 1300hrs. The last date for receipt of completed application is 16 Nov 2022, 1300hrs. Auction will be held on 19 Nov 2022 at 11.00 Hrs at Dhanwantri Hall.

Presiding Officer, MH secunderabad

వార్త

ఈ విశ్వం శత్రువు కాదు, మిత్రుడు కాదు. అదెప్పుడూ తటస్థంగా ఉంటుంది.

-జాన్ హేనెస్ హోమ్స్

# మాటలకు అందని విషాదం!

మానవ తప్పిదంతో ఘోరాలు జరుగుతున్నాయి. ఎందరో అమాయకులు బలైపోతున్నారు. ఆదివారం సాయంత్రం గుజరాత్‌లోని మోర్బిలో జరిగిన సంఘటనలో దాదాపు 140 మందికిపైగా మరణించారు. మరెందరో క్షతగాత్రులయ్యారు. వారిని ఆస్పత్రులకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. త్రివిధ దళాలు, ఎన్‌డిఆర్‌ఎఫ్, స్థానిక పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలు కలిసి దాదాపు రెండువందల మందికిపైగా నీట మునిగిపోతున్నవారిని రక్షించారు. అయితే లోతట్టుప్రాంతంలో పడినవారు నీటమునిగి మృతిచెందారు. లోతు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో పడిన వారిని ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది చాలావరకు రక్షించ గలిగారు. మృతిచెందిన వారిలో అధికశాతం పిల్లలు, మహిళలున్నట్లు చెప్తున్నారు. రాజ్‌కోట పార్లమెంట్ సభ్యుడు మోహన్‌బాయ్ కళ్యాణ్‌జి కుందారియా కుటుంబానికి చెందిన పన్నెండు మంది ఈ సంఘటనలో ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటనకు మానవ తప్పిదమే కారణమని విమర్శలు వెల్లుబుకుతున్నాయి. వాస్తవంగా కాలం చెల్లిన ఈ తీగలవంతెన తరచూ మరమ్మతుకు వస్తున్నది. ఏదో తాత్కాలిక మరమ్మతులు చేసి కాలం గడుపుతుండడంతో ఈపరిస్థితి దాపురించిందని ఆరోపణలు ఉన్నాయి. ఇంజినీరింగ్ అద్భుతంగా గుజరాతీయులు గర్వంగా చెప్పుకునే ఈ తీగల వంతెన 1879 ఫిబ్రవరి 20న నాటి ముంబాయి గవర్నర్ రిచర్డ్ టెంపుల్ ప్రారంభించాడు. అప్పట్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఇందుకు అవసరమైన మెటీరియల్ కూడాఇంగ్లాండ్ నుంచే తెప్పించారు. అప్పట్లో దీని నిర్మాణానికి మూడున్నర లక్షలరూపాయలకు పైగా వెచ్చించినట్లు రికార్డులు చెబుతున్నాయి. ఐరోపాలో అప్పట్లో అందుబాటులో ఉన్న అత్యాధు నిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిర్మించిన ఈ వంతెన ద్వారా మోర్బి నగరానికి గుర్తింపు తీసుకువచ్చే ప్రయత్నాలు చేశారు. అప్పటి పాలకులు నివాసం ఉంటు న్న దర్బార్‌గడ్ ప్యాలెస్‌ను నజీర్‌బాగ్‌కు అనుసంధానం చేసేవిధంగా మచ్చు నది పై దీనిని నిర్మించారు. ఈ వంతెనను గుజరాత్‌కే ఒక గర్వకారణంగా చెప్పుకోవడమే కాదు దూరప్రాంతాల నుంచి సందర్శకులు వచ్చి చూసివెళ్లేవారు. అయితే 2001లో వచ్చిన భూకంపంతో బ్రిడ్జ్ తీవ్రంగా దెబ్బ తిన్నది. అప్పటి నుంచి తరచుగా మరమ్మతులు వస్తూనే ఉన్నాయి. ఇటీవల బాగా దెబ్బతినడంతో వంతెననుమూసి వేసి రెండు కోట్ల రూపాయల వ్యయంతో ఏడునెలలకు పైగా మరమ్మతులు చేశారు. అయితే దీనిపై కూడా విమర్శలు వచ్చాయి. పటిష్టతపై మరమ్మతులలో వాడిన సామగ్రి నాణ్యతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పలువురు శాసన సభ్యులు సందేహాలు వ్యక్తం చేయడంతో గుజరాత్ అసెంబ్లీలో చర్చకు వచ్చింది. మొన్న గుజరాత్ నూతన సంవత్సరం సందర్భంగా అక్టోబరు 26న సందర్శకులకు అనుమతి ఇచ్చారు. మూడురోజులు సజావుగా సాగినా ఆదివారం సాయంత్రం అత్యంత పవిత్రమైన ఛట్‌పూజల సంబరాలతోపాటు సెలవులు కలిసిరావడంతో పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఆ వంతెన సామర్థ్యానికి మించి దాదాపు ఐదువందల మందికిపైగా సందర్శకులు బ్రిడ్జ్‌పైకి వచ్చి ఎవరిహడావుడిలో వారుఉండగా ఒక్కసారిగాఒకవైపు తీగలుతెగి బ్రిడ్జ్ కుప్పకూలిపోయింది. తీగలు తెగినవైపు ఉన్నవారంతా నదిలోకి జారి పోయారు. ఒక దశలో ఏం జరుగుతుందో అర్థమయ్యే లోపే నదిలో పడిపోయారు. మరోవైపు ఉన్నవారు చేతికి అందిన తీగలను పట్టుకొని నదిలోకి జారకుండా తమను తాము కాపాడుకోగలిగారు. మరమ్మతుల్లో జరిగిన అవక తవకలు, కాలంచెల్లిన పరికరాలు, సామగ్రిలో సామర్థ్యం లోపించడంవల్ల బరువు మోయలేక తెగిపోయినట్లు చెప్తున్నారు. మరమ్మతుల అనంతరం సంబంధిత అధికారుల తనిఖీలు లేకుండానే, సేఫ్టీసర్టిఫికేట్ అందకుండానే అనుమతి ఇచ్చేసిందనే ఆరోపణలున్నాయి. మరమ్మతులు సమగ్రంగా పూర్తిఅయిన తర్వాత సంబంధిత అధికారులు తనిఖీచేసి అది ఎంత బరువు తట్టుకోగలదో తదితర వివరాలు సమగ్రంగా అంచనా వేసి సేఫ్టీసర్టిఫికేట్ ఇవ్వాల్సి ఉంటుంది. నిర్ణీత బరువు కంటే మించి సందర్శకులను ఎట్టిపరిస్థితుల్లో అనుమతించకూడదు. అలాంటి జాగ్రత్తలు ఏమీ అధికారులు తీసుకోకపోవడం కొట్టొచ్చినట్టు కన్పిస్తున్నది. అయితే ప్రమాదానికి కారణమైన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. ఇందు కోసం ఐదుగురు సభ్యులతో ప్రత్యేక కమిటీని నియమించింది. వంతెన ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి అమిత్‌షా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే, వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రులు దిగ్భ్రాంతి ప్రకటించారు. గుజరాత్‌లోనే ఉన్న ప్రధానమంత్రిమోడీ దీనిపై ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్‌తో ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ బాధితులకు అవసరమైన అన్నిరకాల సహాయసహకారాలు అందించాల్సిందిగా ఆదేశించారు. మరోకపక్క మృతుల కుటుంబాలకు గుజరాత్ ప్రభుత్వం నాలుగులక్షలు, కేంద్రప్రభుత్వం రెండు లక్షలు పరిహారం ప్రకటించాయి. దేశంలో తీగవంతెనలే కాదు ఇతర వంతెనలు ఎన్నోశిధిలావస్థకు చేరుకున్నాయి. అప్పుడప్పుడు కూలిపోతూనే ఉన్నాయి. దేశవ్యాప్తంగా ఎన్నో వంతెనలు కాలంచెల్లినట్లు ఇంజినీరింగ్ నిపుణులనివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ప్రమాదంలో భారీ ప్రాణనష్టం జరిగిన తర్వాత చర్యలు చేపట్టేకంటే శిధిలావస్థలో ప్రమాదకర పరిస్థితిలో ఉన్న వంతెనలను గుర్తించి సకాలంలో పటిష్టమైన మరమ్మతులు చేయకుంటే ఈ మారణహోమం ఇలాగే కొనసాగుతూనే ఉంటుంది.

చక్కని ప్రతిభకు సరైన తోడ్పాటు నివడం, ప్రతిభను సృష్టించినంత ప్రత్యేక విషయం.



ఎడ్వార్ డబ్ల్యు.వర్క్

పరుగులెత్తించే ప్రతిపక్షమే ప్రజాప్రభుత్వానికి భద్రత చేకూరుస్తుంది.



బెంజమిన్ డిజ్రాయిలీ

## ప్రజావాక్కు



### అధికారాలు, నిధులు ఏవి?

గత ఎన్నికల్లో అత్యధిక శాతం ఎస్సీలు, బిసిలు, ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ ఓటర్లు వైకాపాకు ఓట్లేసి గెలిపించారు. గత మూడున్నర సంవత్సరాల్లో వారికి ప్రత్యేకంగా ఒనగూరిన మేలు ఏమీలేదు. కొద్దిమందికి పదవులిచ్చి ఆయావర్గాల వారిని తామే ఉద్ధరించినట్లు వైకాపా నేతలు మాట్లాడుతున్నారు. నిజానికి ఆ పదవులు పొందిన వారికి కూడా పేరు తప్పితే అధికారాలు లేవు. నిధులు అంతకంటే లేవు. వివిధ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా వాటికి నిధులులేవు. కనీసం చైర్మన్‌లుగా నియమితులైనవారికి కూర్చోవడానికి కుర్చీ, పని చేయడానికి కార్యాలయాలు కూడాలేవు. ప్రభుత్వ తిరోగమన విధానాలతోఓట్లేసిన బడుగు, బలహీనవర్గాల వారిజీవన ప్రమాణాలుమరింత దిగజారాయి అనిచెప్పడంలో అతిశయోక్తి లేదు.

-జి.రామకృష్ణ, కృష్ణాజిల్లా

### వరదల్లో కనుమరగవుతున్న పంటలు

గోదావరి జిల్లాల్లో వరదలు ముంచెత్తే సమయంలో సస్యశ్యామలమైన పంటభూములు, కొబ్బరితోటలు, పశువుల పాకలు, జనావాసాలు, దేవాలయాలు, ఏటికేడు కనుమరుగైపోతున్నాయి. నదీతీరానికి ఐదువందల గజాలు దాటి కొబ్బరి మొక్కలు నాటితే ఫలసాయం వచ్చేనాటికి నదిచొచ్చుకుంటూ కబళించి వేయడంతో తాతలు ఇచ్చిన భూములు కంటిముందే అంతరించిపోతున్నాయి. ఆయా ప్రాంత ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని పరిశీలించి పంటభూములు, ఆవాసాలు కోల్పోతున్న తీర ప్రాంతాన్ని గ్రోయన్లు, రివిట్మెంట్లతో పటిష్ఠంగా నిర్మించి వారి మనోవేదనకు అడ్డుకట్ట వేయాలి. రైతన్నలకు లక్షల కోట్ల రూపాయలు సాయం చేశామంటున్న ప్రభుత్వాలు నదీతీర ప్రాంతాన్ని రక్షణవలయం చేపట్టవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. లేకుంటే భావికాలంలో వందల ఎకరాల భూములు, ఊళ్లు కనుమరుగయ్యే ప్రమాదముంది.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### నోటిఫికేషన్స్ పేపర్‌లో వేయాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే ప్రభుత్వఉద్యోగ నియామకాలకుసంబంధించి ప్రకటనను అన్నిప్రధాన వార్తా పత్రికల్లో వేయాలి. ప్రస్తుతం ఉద్యోగ నియామకాలుఅంతర్గతంగా ఎప్పుడో జరిగిపోతున్నాయి. ఉద్యోగ నియామకాలుప్రకటనలు, నిరుద్యోగులకు, ప్రజలకు తెలియకుండా జరిగిపోతున్నాయి. అలాగే విద్యార్థులకుఅడ్మిషన్స్ సంబంధిత నోటిఫికేషన్స్ కూడా ప్రధాన పత్రికల్లోవేయాలి. అలాగే ఉద్యోగనియామకాల్లో ఉపాధి కార్యాలయాల సీనియార్టీని పరిగణనలోకి తీసుకోవాలి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

### కళ తప్పుతున్న పార్కులు

ఉరుకుల పరుగుల జీవితంలో సాయంత్రం వేళ కాస్త సేద తీరేందుకు నగరవాసులకు ఎంతగానో ఉపయోగపడే పార్కులు అభివృద్ధికి నోచుకోకపోవడంతో నేడు కళావిహీనంగా కనిపిస్తున్నాయి. నగరాలు, పట్టణాలలోని పార్కులు సాయంత్రం వేళల్లో పిల్లలు, పెద్దలతో కళకళలాడేవి. పిల్లలు జారుడు బల్లలపై జారుతూ, ఉయ్యాలలో ఊగుతూ ఆటలాడుకుంటుంటే మహిళలు వాకింగ్ ట్రాక్‌పై నడుస్తూ యువత ఫిట్నెస్‌పై దృష్టి సారిస్తూ, పెద్ద వయసు వారు సిమెంట్ బల్లలపై కూర్చుని స్నేహితులతో కబుర్లు చెప్పుకుంటూసేదతీరే దృశ్యాలు కనిపిస్తూఉండేవి. నేడు ఆట వస్తువులు మరమ్మతులకు నోచుకోకవాకింగ్ ట్రాక్‌లు దెబ్బ తిని శిథిలావస్థకు చేరుకున్నాయి. వాటర్ ఫౌంటెన్లు మూలకు చేరాయి. విద్యుత్‌దీపాల వెలుగులు మాయమయ్యాయి. పార్కుల అభివృద్ధికి నగర పాలక సంస్థ అధికారులు కృషి చేయాలి.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విద్యుత్ సరఫరా వ్యవస్థ గాలికి?

రాష్ట్రంలో ఎక్కడ చూసినా విద్యుత్ స్తంభాలు, తీగెలు సరైన పర్యవేక్షణ, నిర్వహణలేక నేలకొరుగుతున్నాయి. ఆపైన విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, తగినంతమంది సిబ్బంది లేకనేలకు వాలిన తీగెలతో అమాయకులు అనేకమంది విద్యుత్ ఘాతానికి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. నిత్యం ఈవిద్యుత్ ఘాతాలకు గురై మరణించిన వారి వార్తలు పత్రికల్లో వస్తున్నాయి. గ్రామాల్లో రైతులు, రైతుకూలీలు లోపభూయిష్ట విద్యుత్ సరఫరా వ్యవస్థ వలన విద్యుత్ ఘాతాలకుగురై మరణిస్తున్నారు. ఆయా కుటుంబాల వారుఇంటిపెద్ద దిక్కును కోల్పోయి వీధినపడుతున్నారు. ఇందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకొని మృతుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### గాంధీజీపై అనుచిత వ్యాఖ్యలా?

రాష్ట్ర ఎస్‌సి కమిషన్ చైర్మన్ జాతిపిత గాంధీజీపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు తమ ప్రభుత్వానికి బాధ్యత లేదని మంత్రి మేరుగ నాగార్జున చెప్పడం పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఆ పదవికి చైర్మన్‌ను రాష్ట్ర ప్రభుత్వమే నియమించింది. మంత్రిగారు చైర్మన్ వ్యాఖ్యలను తప్పుపడుతూనే ప్రభుత్వానికి బాధ్యత లేదనడం సరికాదు. తప్పుడు వ్యాఖ్యలు చేసిన వారిని కనీసం సంజాయిషీ కోరలేని బలహీన స్థితిలో ప్రభుత్వం ఉందా? ఇలా అయితే ప్రభుత్వానికి చెడ్డపేరుఉందా? ఈ ప్రభుత్వంలో ఎవరు ఎవరికి జవాబుదారీ అనేది ఎవరికీ అర్థంకాని అయోమయ స్థితిలో రాష్ట్ర పాలన సాగుతుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# ఓట్ల సమీకరణ సాధనంగా ఒబిసిలు?

*జస్టిస్ రోహిణికమిషన్ ఉద్యోగాలు, విద్యవంటి అంశాలతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని బిసికులాలకు అందేవిధంగా 10:10:7 నిష్పత్తిలో మొత్తం ఒబిసిలను ఎక్స్‌ట్రీమ్ బ్యాక్‌వర్డ్ క్లాస్ (ఇబిసి), మోస్ట్ బ్యాక్‌వర్డ్‌క్లాస్ (ఎంబిసి), బ్యాక్‌వర్డ్ క్లాస్ (బిసి) అనే మూడు కేటగిరిలుగా విభజించనున్నది. సామాజిక, రాజకీయ అంశాలలో ఇదేతరహా రిజర్వేషన్లను అమలుకు ప్రతిపాదన చేసే అవకాశంఉంది. ప్రతిపాదనలను కేంద్రసామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ ఆమోదం తెలపడంతోపాటు ఒబిసికులాల గణనకు కూడా అంగీకరించినట్లయితే దేశరాజకీయాలలో విప్లవాత్మకమార్పులు చోటుచేసుకొంటాయి.*



అన్నవరపు బ్రహ్మయ్య

వెనుకబడిన తరగతులు (ఒబిసి) విభజనకు సంబంధించి ఉత్తర్వుల కోసం దేశవ్యాప్తంగా బిసి వర్గాలు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నాయి. ఒబిసి జాబితాలోని అన్ని కులాలకు న్యాయం జరిగే విధంగా ఒబిసి వర్గీకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను ఢిల్లీ హైకోర్టు రిటైర్డ్ చీఫ్‌జస్టిస్ జి.రోహిణి నేతృత్వంలో అక్టోబర్ 2, 2017న కమిషన్ ఏర్పాటు చేశారు. ఆనాడు నిర్ణయించిన ప్రకారం ఈ కమిషన్ 12 వారాల నివేదిక సమర్పించాల్సి ఉంది. కాని నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ నివేదిక సిద్ధం కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ఒకవేళ నివేదిక పూర్తయినా ఉద్దేశ్యపూరితంగా బహిర్గతం కాకుండా చేస్తున్నారా? అనే అనుమానం కలుగుతుంది. వెనుకబడిన తరగతులకు సంబంధించి తెలుగు రాష్ట్రాలతోసహా అనేక రాష్ట్రాలలో బిసి రిజర్వేషన్లను ఎబిసిడి వర్గాలకు విభజన చేసి అమలు చేస్తున్నారు. కేంద్రప్రభుత్వం మాత్రం ఒబిసి రిజర్వేషన్‌లను అమలు చేసే సమయంలో ఒబిసిలందరిని ఒకే కేటగిరిగా పరిగణిస్తోంది. ఒబిసి జాబితాలో 2,600కుపైగా కులాలు ఉన్నాయి. అయినా రిజర్వేషన్ ఫలాలనుమాత్రం అభివృద్ధి చెందిన అయిదారు బిసి కులాలవారే అందిపుచ్చుకుంటున్నారు. జస్టిస్ రోహిణి కమిషన్ ప్రాథమికంగా సేకరించిన సమాచారం ప్రకారం మొత్తం ఒబిసి కులాలలో దాదాపు 900 బిసి కులాలు విద్య, ఉద్యోగం, స్వయం ఉపాధి వంటి అంశాలలో ఒక్క ప్రయోజనం కూడా పొందలేదు. అయినప్పటికీ కేంద్రప్రభుత్వం బిసి కులాల విభజన పట్ల ఆసక్తి చూపకపోవడానికి ఒబిసి అంశాలు ఓట్లు సమీకరించే సాధనంగా మారినట్టుగా కనిపిస్తోంది. ఉద్యోగాల విషయంలో కూడా ఏ ప్రభుత్వ కార్యాలయంలో కూడా నిష్పత్తి ప్రకారం కనిపించరు. దేశ జనాభాలో ఒబిసిలు 52 శాతం ఉన్నందున కలెక్టర్, ఎస్పీ వంటి అన్ని రంగాలలో ఒబిసిలు కూడా 52 మంది ఉండాలి. కాని కోర్టుల ఉత్తర్వులకు లోబడి 27 శాతానికి పరిమితం చేస్తున్నారు. అయినా సమాజంలో అన్ని రంగాలలో బిసిలకు 52శాతం వాటా లభించే విధంగాచూడాలి. ప్రభుత్వ ఉద్యోగులలో 9 శాతం కూడా చేరుకోలేదు. న్యాయస్థానాలలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. సుప్రీంకోర్టులు మొత్తంగా 43 మంది న్యాయమూర్తులు ఉండగా, అందులో బిసి సామాజిక వర్గానికి చెందిన వారు కేవలం ముగ్గురు మాత్రమే. రాష్ట్రాలకు చెందిన హైకోర్టుల్లో కూడా ఇదే పరిస్థితి. ఇటువంటి అనేక సమస్యలకు జస్టిస్ రోహిణి కమిషన్ నివేదిక ద్వారా పరిష్కారం లభిస్తుందనే భావన వ్యక్తం అవుతోంది. తెలుగురాష్ట్రాల్లో మొత్తం అసెంబ్లీలో ఉన్న 296 స్థానాలకుగాను కనీసం 148 స్థానాలు బిసిలకు చెందాలి. కానీ ఆయా పరిస్థితులు, పార్టీ అవసరాలను బట్టి 90 నుంచి 100 స్థానాలను మాత్రమే బిసిలకు కేటాయిస్తున్నారు. ఆ స్థానాలను కూడా సంఖ్యాపరంగాను, ఆర్థికంగాముందున్న కొన్ని కులాలకు చెందిన వారికి మాత్రమే కేటాయిస్తున్నాయి. బిసిలలో తీరప్రాంతంలో సంఖ్యాపరంగా ఎక్కువగా ఉండే వారికి మాత్రం రెండు స్థానాలను కేటాయిస్తున్నారు. సంఖ్యాపరంగా ఎక్కువగా ఉన్న ఆయా సామాజికవర్గాలకు చెందిన నాయకులకు సీట్లు ఇస్తే చాలు. మిగిలిన బిసి కులాలను ఖాతరు చేయాల్సిన





అవసరం లేదనే భావనలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. నిజానికి సంఖ్యాపరంగా యాదవ, గౌడ వంటి కులాలు ఆధిక్యత కలిగి ఉన్నప్పటికీ మిగిలిన కమ్మరి, రజక, మేదర వంటి ఇతర కులాల సంఖ్యను కలిపితే 52 శాతం బిసి జనాభాలో 30 నుంచి 32 శాతం ఉంటారు. కాని విడివిడిగా ఆయా కులాల సంఖ్యాబలం తక్కువగా ఉండటం వల్ల వారిని పట్టించుకొనే స్థితి కనిపించడం లేదు. ఇక పార్లమెంటులో బిసి సభ్యుల సంఖ్య ఏనాడు 20 శాతానికి మించలేదు. అగ్రకులాలు ప్రాధాన్యత కలిగిన హర్యానా, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో బిసి పార్లమెంటు సభ్యుల సంఖ్య 12 శాతానికి మించడం లేదు. ప్రభుత్వాల వద్ద బిసి కులాలకు సంబంధించిన నిర్దిష్టమైన వివరాలు కూడా లేకపోవడం వల్ల కాకిలెక్కలపై ఆధారపడాల్సి వస్తోంది. స్వాతంత్ర భారతదేశంలో ఇప్పటివరకు శాస్త్రీయంగా వెనుకబడిన కులాల వివరాలను సేకరించలేదు. బ్రిటిష్ ప్రభుత్వకాలంలో 1931లో జరిగిన జనాభా గణన సమయంలో కులాల వారీగా జనాభా గణన చేశారు. మండల కమిషన్ బిసి గణన చేసినప్పటికీ ఈ కమిషన్ కూడా 1931 సంవత్సరం నాటి జనాభా గణాంకాలనే ప్రామాణికంగా తీసుకొంది. మొత్తం జనాభాలో 52 శాతం బిసిలు ఉన్నారంటూ రాజకీయ పార్టీల నేతలు పదేపదే వ్యాఖ్యానిస్తుంటారు. పార్లమెంటులో మొత్తం 542 స్థానాలు ఉండగా, బిసిల 52 శాతంనిష్పత్తి ప్రకారం 275స్థానాలలో బిసిలు ఎంపిక కావాల్సి ఉంటుంది. కాని ప్రస్తుత పార్లమెంట్ (లోక్‌సభలో) బిసి వర్గాలకు సంబంధించి కేవలం 93మంది (బిజెపి, కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలతో సహా అన్ని పార్టీల నుంచి) సభ్యులు మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బిసి సామాజికవర్గానికి చెందిన ఒక సామాన్య ఛాయ్‌వాలను ప్రధానమంత్రిని చేశామని గొప్పలు చెప్పుకొనే భారతీయ జనతాపార్టీ రోహిణి కమిషన్ నివేదికపట్ల శ్రద్ధ చూపకపోవడం, జనాభాలెక్కల సేకరణలో భాగంగా ఒబిసి కులాల గణాంకాలను సేకరించకపోవడానికి, అంగీకరించకపోవడానికి వెనుక ఉన్న ఆలోచనను అర్థం చేసుకోవచ్చు. 'యేట్లో వేసినాఎంచివేయాలి' అని పెద్దలు చెబుతారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసిల అభివృద్ధి నిమిత్తం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెబుతుంటారు. కానీ దేశంలో ఎంతమంది ఒబిసిలున్నారు? ఎంతమందికి, ఎంత డబ్బు ఖర్చు చేశారంటే మాత్రం సమాధానం ఉండదు. రోహిణి కమిషన్ ఒబిసిల కేంద్రజాబితాలో చేర్చబడిన వివిధ కులాలు, వర్గాల సాపేక్ష జనాభాను నిర్ణయించడమే కాకుండా ఆయా వర్గాల విద్య, ఉపాధి, ఆర్థికస్థితి గురించి సమాచారాన్ని కూడాఅందిస్తుంది. అందువల్ల రోహిణి కమిషన్ నివేదిక తక్షణం ఆమోదించడం అవసరం. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఒబిసి కులాలకు అమలు చేస్తున్న 27శాతం కోటాకోసం మొత్తం 2,633 ఉమ్మడిగా పోటీపడుతున్నాయి. జస్టిస్ రోహిణి కమిషన్‌ను మొత్తం 27శాతాన్ని మూడు విభాగాలుగా విభజించనున్నది. జస్టిస్ రోహిణికమిషన్ ఉద్యోగాలు, విద్య వంటి అంశాలతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని బిసి కులాలకు అందేవిధంగా 10:10:7నిష్పత్తిలో మొత్తం ఒబిసిలను ఎక్స్‌ట్రీమ్ బ్యాక్‌వర్డ్ క్లాస్ (ఇబిసి), మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాస్ (ఎంబిసి), బ్యాక్‌వర్డ్ క్లాస్ (బిసి) అనే మూడు కేటగిరిలుగా విభజించనున్నది. సామాజిక, రాజకీయ అంశాలలోఇదేతరహా రిజర్వేషన్లను అమలుకు ప్రతిపాదన చేసే అవకాశంఉంది. ప్రతిపాదనలను కేంద్రసామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ ఆమోదం తెలపడంతోపాటు ఒబిసికులాల గణనకు కూడా అంగీకరించినట్లయితే దేశరాజకీయాలలో విప్లవాత్మకమార్పులు చోటుచేసుకొంటాయి. ●

(రచయిత:సీనియర్ పాత్రికేయులు)

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

తీగల అశోక్‌కుమార్

ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు. ప్రతి ఒక్కరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలి. ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఓటు హక్కు పవిత్రమైనది. పరిపాలన విధానానికి ఆయుధం లాంటిది. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్యానికి దిక్సూచి ఓటు వినియోగించుకోవడం ప్రధాన కర్తవ్యం. దానికి సార్థకత ఉంటుంది. అందుకే ఎవరూ ఓటు అనే విలువైన ఆయుధాన్ని నోటుకు అమ్ముకోవద్దు. మనం వేసే ఓటుతోనే నవసమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైన ఆయుధం. ప్రజల చేత ఏర్పాటు చేయబడి, ప్రజల పరిపాలన విధానాల కొరకు పనిచేసే ప్రజాప్రభుత్వమే ప్రజాస్వామ్యం. మనది సర్వస్వతంత్ర దేశం. లౌకిక సామ్యవాద, సర్వసత్తాక, ప్రజాస్వామికమని మన రాజ్యాగంలో మనమే చెప్పుకున్నాం. సమాజంలో అంతర్భాగం కాకుండా ఏ వ్యక్తీ విడిగా మనుగడ సాగించనూలేడు. అందుకే 'అందరికోసం ఒక్కడు నిలిచి, ఒక్కని కోసంఅందరు కలిసి, ప్రజాస్వామ్య మనుగడ కాపాడుకోవడానికి ఓటు హక్కు ఒక్కటే మార్గం. ఓటు అనే రెండు అక్షరాలు దేశ చరిత్రనే మార్చేస్తాయి. ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తున్న అధికార యంత్రాంగం సమర్థులైన పాలకులను ఎన్నుకునే అవకాశాన్ని సైతం కల్పించింది. అందుకే ఓటును దుర్వినియోగం చేయకుండా దానికి ఉన్న ప్రాధాన్యతను తెలుసుకొని సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాలి. ఎన్నికల్లో తమకు నచ్చిన అవినీతిరహిత పాలన అందించే సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునే హక్కు ఈ ఓటుద్వారానే సాధ్య



పడుతుంది. ప్రజాస్వామ్య విలువలున్న సమాజం ప్రజా సంక్షేమానికి నాంది. ప్రస్తుత ఎన్నికల సమయంలో ప్రతి పౌరుడికి ఈ ఓటు ఎంతో కీలకం. ఎక్కడైనా, ఏనోట విన్నా అంతటా రాజకీయాల గురించే చర్చ. ఒక వ్యవస్థకు ప్రజాప్రతినిధి ఎంత అవసరమో, ఆ ప్రజాప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరం. కానీ చాలా మంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి, మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండడమే కాదు ఓటూ ముఖ్యమే. అందుకే భారతప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ప్రతిఒక్కరూ ఓటు వేయాలి. ప్రస్తుత ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వార్థ రాజకీయం కోసం కోట్ల రూపాయల డబ్బు ఉంటే చాలు. ఎన్నికల్లో టికెట్ ఇచ్చి ప్రోత్సహిస్తుంది. ఓటు కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. నోటుకు నోరెళ్లబెట్టుకొని ఓటు వేసి నోరుమెదపలేని పరిస్థితుల్లో కృంగిపోతున్నారు. నోటు అనే నాణ్యాన్ని ప్రజలకు పంచి, బలహీనపరిచి, గెలుపును పటిష్టం చేసుకొంటున్నారు. కొన్ని పార్టీలు నోటుని నినాదంగా ఏర్పరుచుకొని, ఓటుని వాళ్లకి అనుగుణంగా మార్చుకొనే స్థితిలో కొంతమంది ప్రజాప్రతినిధులు మన ప్రజాస్వామ్యంలో ఉన్నారు. నోటుకు ఓటు వేసి ప్రశ్నించే హక్కుని కోల్పోతున్నాం. డబ్బుకు అమ్ముడుపోయి అవినీతి, కుళ్లు రాజకీయాలను ప్రజలను తప్పుడు దారిలోకి తీసుకొనిపోతున్నారు. రాజకీయ ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటేసాంఘిక, ఆర్థిక, సమానత్వాన్ని సాధించాలంటే మన జీవితాంతం తలరాతను మార్చేది ఎన్నికలు. మనం వేసే ఓటుతోనే నవ సమాజం నిర్మితమవుతుంది. మనం వేసే ఓటే మన భవిష్యత్తు. రాబోయే తరాల మనుగడ నిర్ణయిస్తాయి. రాజకీయనాయకుల తలరాతల్ని మార్చే ఆయుధం ఓటు. అందరూ ఓటు వేసినప్పుడే రాజ్యాంగం కల్పించిన హక్కుకు సార్థకత లభిస్తుంది. ●

# ప్లెక్సీల నిషేధంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమా?

డాక్టర్ తన్నీరు కళ్యాణ్ కుమార్

రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఒక్కో నిర్ణయం ఒక్కో రంగాన్ని కోలుకోలేనంతగా దెబ్బతీస్తోంది. రాష్ట్రంలో తాజాగా ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధిస్తున్నామంటూ ముఖ్యమంత్రి ప్రకటించడం ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారింది. నవంబరు 1వ తేదీ నుంచి రాష్ట్రంలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధిస్తూ ప్రభుత్వం ఈ మేరకు నోటిఫికేషన్ జారీ చేసింది. ప్లాస్టిక్ ఫ్లెక్సీల దిగుమతి, ఉత్పత్తికి అనుమతి లేదని స్పష్టం చేసింది. ఫ్లెక్సీల వినియోగం, ప్రదర్శన, ముద్రణ, రవాణా వంటివాటిపై నిషేధం విధించింది. నగరాలు, పట్టణాలలో అధికారులు దీనికి బాధ్యత వహించాలని ప్రభుత్వం చెప్పింది. గ్రామీణ ప్రాంతాల్లో ఫ్లెక్సీలు వాడకుండా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లపై పెట్టింది. నిబంధనను అతిక్రమించిన వారికి రూ.100 జరిమానా విధించనున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వ ఉత్తర్వులు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. నిషేధాన్ని అమలు చేయాల్సిన బాధ్యత పోలీసులు, జిఎస్టీ అధికారులు, రవాణా శాఖ అధికారులపై ఉంచింది. ఆగస్టు 26వ తేదీన అకస్మాత్తుగా ముఖ్యమంత్రి విశాఖలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రకటించారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు తాను కాన్వాయ్‌తో వస్తున్నప్పుడు రోడ్లపై ఫ్లెక్సీలను గమనించానని, కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ కోసం వాటిని నిషేధిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నట్లు అట్టహాసంగా ప్రకటించారు. ఫ్లెక్సీలకు బదులుగా కాటన్ ఫ్లెక్సీలు, నేత వస్త్రాలు వాడాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధం అమలులోకి తెచ్చింది. ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు, గ్లాస్‌లు నిషేధించాలి. కానీ రాష్ట్రంలో అటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు ఎక్కడా లేవు. కేవలం ప్లాస్టిక్ కవర్‌లు వినియోగించే షాపులకు వర్తమానం నామమాత్రంగా పంపారంతే. ఫలితంగా నేడు ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలే కనిపిస్తున్నాయి. అయినప్పటికీ వీటి నిషేధంపై ఎలాంటి చర్యలు తీసుకోని ముఖ్యమంత్రి 350 మైక్రాన్లకుపైగా ఉండే ప్లాస్టిక్ ఫ్లెక్సీలను నిషేధిస్తూ నిర్ణయం తీసుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ నిర్ణయం ఇప్పుడు ఫ్లెక్సీ షాపుల వారిని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఏళ్లతరబడి ఫ్లెక్సీ వ్యాపారాలు నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ రంగంపై ఆధారపడి లక్షలమంది జీవనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో వీరంతా ఉపాధి కోల్పోయే పరిస్థితి నెలకొంది. వాస్తవానికి మార్కెట్‌లో కడుతున్న ఫ్లెక్సీలు ప్లాస్టిక్ నిషేధిత జాబితాలోకి రావంటూ తయారీదారులు చెబుతున్నారు. వాటిని తిరిగి వినియోగించుకునే ప్లాస్టిక్‌గా పర్యావరణ శాఖ నిర్ధారించింది. ఇతర రాష్ట్రాల్లో ఇదే మాదిరిగా నిషేధం విధిస్తే అక్కడ తయారీదారులంతా పర్యావరణ సర్టిఫికేట్‌లు తెచ్చుకొని ఎప్పటిలాగే ఫ్లెక్సీలు తయారు చేస్తున్నారు. ఇప్పటికే ఫ్లెక్సీల యాజమాన్యం ప్రభుత్వ నిర్ణయంపై కోర్టును ఆశ్రయించింది. ప్రస్తుతం వినియోగంలో ఉన్న ఫ్లెక్సీలలో ప్లాస్టిక్ తొమ్మిది శాతమే ఉంటుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఫ్లెక్సీల్లో అత్యధికంగా కాల్షియం కార్బొనేట్ అంటే సున్నం 36శాతం, పునర్వినియోగానికి పూర్తిగా పనికివచ్చే పివిసి రెజిన్ 33 శాతం, పాలిస్టర్ వస్త్రం 18 శాతం, ప్లాస్టిక్ 9 శాతం, ఇతర రసాయన మిశ్రమాలు నాలుగు




శాతం ఉంటాయంటున్నారు. వీటిలో 9శాతంగా ఉన్న ప్లాస్టిక్ మినహాయ మిగిలినవన్నీ పునర్వినియోగానికి పనికి వచ్చేవనిస్పష్టం చేస్తున్నారు. మైక్రాన్ల రూపంలో చూసినా ఫ్లెక్సీ 350 మైక్రాన్లకంటే మందంగా ఉంటుందని, అలాంటి ఫ్లెక్సీలను నిషేధించడం అనాలోచిత నిర్ణయంగా వారు అభివర్ణిస్తున్నారు. ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని ముఖ్యమంత్రిని వేడుకుంటున్నారు. ప్రస్తుతం తయారవుతున్న ఫ్లెక్సీలపై అడుగుకు రూ.10 వ్యయం అవుతోంది. అదే గుడ్డతో తయారు చేయాలంటే రూ.35 వెచ్చించాలి. అదికూడా ప్రస్తుతం ఉన్న యంత్ర పరికరాలతో సాధ్యంకాదు. పరికరాలను మార్చుకోవాలి. కనిష్టంగా రూ.20లక్షలు పెట్టుబడి అవసరం కానుంది. అంత పెద్దమొత్తంలో ఒకేసారి పెట్టుబడి పెట్టే పరిస్థితిలో తయారీదారులు లేరు. మరోవైపు గుడ్డతో తయారు చేస్తే ధర అధికమవుతుంది. ఇంత భారీ ఖర్చు భరించలేని సామాన్య, మధ్యతరగతి ప్రజలు, చిరువ్యాపారులు బ్యానర్లు వేయించేందుకు ముందుకురారు. పైగా వస్త్రం ఫ్లెక్సీమన్నిక కూడా చాలా తక్కువ కావడం వల్ల వ్యాపారులు ఎవరూ బ్యానర్లు, హోర్డింగులువేయించే అవకాశమే లేదు. ఇలా మొత్తంగా వ్యవస్థ కుప్పకూలిపోయే పరిస్థితి నెలకొంది. ఇదిలావుంటే పురపాలక సంఘాలు, కార్పొరేషన్లు ఇప్పటికే ఫ్లెక్సీల యాజమాన్యాలతో సమావేశాన్ని నిర్వహించి నవంబర్ 1తేదీ నుండి ఎక్కడా ప్లాస్టిక్ ఫ్లెక్సీలు కనబడకూడదని హుకుం జారీ చేశాయి. గతంలో ఎప్పటి నుండో ఉన్న ఫ్లెక్సీలు సైతం తీసివేయాలని లేకుంటే చర్యలు తప్పవని ప్రకటించాయి. నవంబర్ 1వ తేదీ నుండి కొత్తవి అనుమతించమని అనడం సమంజసమే కానీ అంతకుముందు నుండి ఉన్నవి కూడా ఎక్కడా కనిపించరాదని అనడం ఎంతవరకు సబబు? పురపాలక సంఘాలకు, కార్పొరేషన్లకు హోర్డింగ్‌ల నుండి అధిక ఆదాయం వస్తుంది. ఇప్పుడు ఒక్కసారిగా హోర్డింగ్‌లో ఉన్న ఫ్లెక్సీలను తొలగించడం వల్ల అవి ఏర్పాటు చేసిన సంస్థలకు, వ్యాపార సంస్థలకు ఎంతో నష్టం వాటిల్లుతుంది. తద్వారా పురపాలక సంఘాలకు కూడా ఆదాయం పడిపోతుంది. నిజానికి ఫ్లెక్సీలను సామాన్య ప్రజానీకం కన్నా రాజకీయ నాయకులకే ఎక్కువగా ఉపయోగించుకొని లబ్ధి పొందారు. ఇప్పటి ముఖ్యమంత్రి నాడు ప్రతిపక్ష నాయకునిగా చేసిన ఓదార్పు యాత్ర, పాదయాత్రల్లో ప్రచారానికి అధికంగా వాడుకుంది ఈ ఫ్లెక్సీలనే. నదుల్లో ఇసుకను ఇష్టం వచ్చినట్లు తోడేస్తున్నారు. అడవులను ఇష్టం వచ్చినట్లు నరికేస్తున్నారు. పర్యావరణానికి విరుద్ధంగా గనులు తవ్వేస్తున్నారు. యధేచ్ఛగా రాష్ట్రంలో యురేనియం తవ్వకాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వభూములను ఆక్రమించుకునే క్రమంలో నదీపాయలు ప్రవహించే మార్గాలను చదును చేసి ప్లాట్లుగా మారుస్తున్నారు. రియల్ ఎస్టేట్ పేరుతో పంటపొలాలను నాశనం చేస్తున్నారు. విశాఖలో కాలుష్యనివారణకు అసలు చర్యలు తీసుకోకపోగా రుషికొండను బోడిగుండునుచేశారు. ఇలాంటివి ఎన్నో ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లోనే జరుగుతుందనేది వాస్తవం. నీటి వనరులను, పంట పొలాలను, మత్స్య సంపదను నాశనం చేస్తున్న కంపెనీలను అడ్డుకునే ప్రయత్నం ఒక్కటి కూడా వైకాపా ప్రభుత్వం చేయలేదు. ముఖ్యమంత్రికి నిజంగా పర్యావరణ పరిరక్షణ పట్ల చిత్తశుద్ధి ఉంటే ముందు రాష్ట్రంలో జరుగుతున్న పర్యావరణ విధ్వంసాన్ని ఆపాలి. నివారణ చర్యలు చేపట్టాలి. కానీ వాటన్నింటిని వదిలిపెట్టి ఫ్లెక్సీలను నిషేధించడం ఎంతవరకు సమంజసం? బాగా వాడుకల్లో ఉన్న ఒకవస్తువుని నిషేధించాలంటే అది ఒక క్రమపద్ధతిలో అంచలంచెలుగా జరగాలి. అంతేకాని ఉన్నపళంగా నిషేధం అంటే లాభం సంగతి అటుంచి నష్టమే ఎక్కువ జరుగుతుంది. నిజంగా సామాజిక శ్రేయస్సు, భద్రత దృష్ట్యా చిత్తశుద్ధితో తీసుకునే నిర్ణయాలు కాస్తా ఆలస్యంగానైనా తప్పకుండా జనామోదాన్ని పొందుతాయి. అంతేకానీ వ్యక్తిగత కక్షలతో తీసుకునే నిర్ణయాలు ఎప్పటికీ జానమోదం పొందవు సరికదా, ప్రజాపోరాటాలకు దారితీస్తాయి. పర్యావరణానికి అత్యంత హాని కలిగిస్తున్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లు, గ్లాస్‌లు నిషేధించకుండా ఫ్లెక్సీలను నిషేధించడమనేది నేల విడిచి సాము చేసినట్లే అవుతుంది. ●

## ఒక్కరోజులో కరోనా కేసులు 1321, ముగ్గురు మృతి

### దేశంలో మొత్తం బాధితులు 4,46,53,592

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్31:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1321కేసులు నమోదయ్యాయి.ముగ్గురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితుల సంఖ్య 4,46,53,5928 చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,06,656 మంది కోలుకోగా 17,912మంది దేశంలోని వివిధ ఆసు పత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,29,024కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనాపాజిటివ్ కేసులసంఖ్య 81,31,744కి చేరగా 79,81,854మంది వరకు కోలుకున్నారు. 1,48,386మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 68,21,762కి చేరింది. అందులో 67,47,067మంది కోలుకున్నారు. 71,383మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,68,911కి చేరింది.అందులో 40,26,529మంది కోలుకున్నారు. 40,298 మందిమరణించారు. తమిళనాడులో కరోనాబాధితులసంఖ్య 35,91,891కి చేరింది. అందులో 35,52,111 మంది కోలుకున్నారు. 38,048మంది మరణించారు.

## నరమాంసభక్షక బ్యాక్టీరియా 'నెక్రోటైజింగ్ ఫాసిటిస్'

### కోల్‌కతాలో ఒక వ్యక్తి ఈ వైరస్‌బారిన పడి మృతి



**కోల్‌కత్తా, అక్టోబరు 31:** మానవశరీరంలోని మాంసాన్ని తినేసే ఓప్రమాదకర బ్యాక్టీరియా బారినపడి కోల్‌కత్తాలో ఒక వ్యక్తి మృతిచెందాడు. కోల్‌కత్తాలోని ఆర్జీ కర్ మెడికల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆ 44 ఏళ్ల మృణ్మయ్‌రాయ్ అనే వ్యక్తిప్రాణాలు పోగొట్టుకున్నాడు. ఈ బ్యాక్టీరియాను నెక్రోటైజింగ్ ఫాసిటిస్ అని పిలుస్తారని డాక్టర్లు తెలిపారు. అత్యంతప్రాణాంతక నెక్రోసిస్ ఇన్ఫెక్షన్ కలిగిస్తుందన్నారు. చర్మం కింది కణజాలంలో వ్యాపించే ఈ మాంసభక్షక బ్యాక్టీరియా ఎంతో అరుదైనదని వివరించారు. ఇది ఎంతో వేగంగా వ్యాపిస్తుందని సకాలంలో గుర్తించి చికిత్స అందించకపోతే ప్రాణహాని తప్పదని వెల్లడించారు. మృణ్మయ్‌రాయ్ మధ్యమ్‌గ్రామ్‌ప్రాంతానికి చెందిన వ్యక్తి. ఇటీవల రైలులో ప్రయాణిస్తూ బోగీనుంచి పడిపోయాడు. నడుంకిందిభాగంలో ఆతడికి ఓరాడ్‌గుచ్చుకుంది. ఓవారంపాటు స్థానిక నర్సింగ్‌హోమ్‌లో చికిత్స పొందాడు. ఆతడి ఆరోగ్యపరిస్థితి మరింత క్షీణించడంతో ఆర్జీకర్ మెడికల్‌కళాశాల ఆసుపత్రికి తరలించారు. ట్రవుమా కేర్ యూనిట్‌లో ఆతడికి చికిత్స అందించగా పరిస్థితి మరింతగా విషమించింది. ఆతడి తీవ్ర అవయవ్యాగానికి కారణం ఏంటన్నది వైద్యపరీక్షల్లో వెల్లడయింది. ఆతడు ప్రాణాంతక నెక్రొటైజింగ్ ఫాసిటిస్ బారినపడినట్లు నిర్ధారణ అయింది. అప్పటికే ఆ మాంసాహార బ్యాక్టీరియా ఆతడి జననావయవాల లోపలి భాగాలను తినేసినట్లు గుర్తించారు. ఇతర శరీరభాగాల కణజాలం కూడా నెక్రోసిస్‌కు గురికావడంతో తాము ఏమీ చేయలేకపోయామని వైద్యులు తెలిపారు. నెక్రోటైజింగ్ ఫాసిటిస్ బ్యాక్టీరియా మొదట రక్తనాళాలపై దాడిచేసి థ్రాంబోసిస్ (నాళాల్లో గడ్డలు) కలిగిస్తుందని వైద్యకళాశాల ప్రొఫెసర్ హిమాన్షురాయ్ వెల్లడించారు. కండరాలు, కణజాలాలకు క్రమేపీ రక్తసరఫరాను తగ్గించి చివరికి ఏమాత్రం రక్తం అందకుండా చేస్తుందని వివరించారు. కాగా మృణ్మయరాయ్ మద్యపానానికి బానిస అవడంవల్ల ఆతడిలో వ్యాధి నిరోధక శక్తిచాలా తక్కువగా ఉందని అందుకే ఆతడు నెక్రోసిస్‌కు త్వరగా బలయ్యాడని ఆసుపత్రి వైద్యులు తెలిపారు.



## చైనాలో కంచెలు దూకి పారిపోయిన ఉద్యోగులు!

### అక్కడి ఐఫోన్ ఫ్యాక్టరీలో తగ్గనున్న ఉత్పత్తి

**బీజింగ్, అక్టోబరు 31:** చైనా కొవిడ్ జీరో పాలసీ ఆ దేశ ప్రజలను బెంబేలెత్తిస్తోంది. అక్కడివారు లాక్‌డౌన్ పేరు వింటేనే వణికిపోతున్నారు. కొవిడ్ ఆంక్షలను తప్పించుకునేందుకు జెంగ్‌ఝౌలోని అతి పెద్ద ఫ్యాక్టరీ నుంచి సిబ్బంది ఫెన్సింగ్ దూకి బయటకు వెళుతున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. వారంతా వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న స్వస్థలాలకు కాలినడకనే వెళుతున్నట్లు సమాచారం. చైనా మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం వారంతా ఫాక్స్‌కాన్ సిబ్బంది అని తెలుస్తోంది. జెంగ్‌ఝౌ నగరంలో అతిపెద్ద ఐఫోన్ ఫ్యాక్టరీ నుంచి కార్మికులు కంచెలు దూకుతున్నారు. అక్కడి నుంచి దొంగచాటుగా బయటపడి, పారిపోతున్నారు అంటూ ఓ నెటిజన్ వీడియో షేర్ చేశారు. హెనాన్ జెంగ్‌ఝౌలో ఫాక్స్‌కాన్ ప్లాంట్ ఉంది. దానిలో యాపిల్ ఉత్పత్తులు అసెంబుల్ చేస్తారు. అందులో తాజాగా విడుదలైన ఐఫోన్ 14 పరికరాలు కూడా ఉన్నాయి. ఆ ఫ్యాక్టరీలో కొవిడ్ కేసులు వెలుగు చూడడంతో పలువురు సిబ్బందిని ఫాక్స్‌కాన్ సంస్థ క్వారంటైన్‌లో ఉంచిందని వార్తలు వచ్చాయి. ఉద్యోగుల సంచారంపై కఠిన ఆంక్షలు విధించినట్లు కథనాలు వెలువడ్డాయి. ఆ తర్వాత నుంచి కంచెలు దూకిన దృశ్యాలు బయటకు వచ్చాయి. ఈ ఫాక్స్‌కాన్ కేంద్రం 3,50,000 మందికి ఉపాధి కల్పించగలదు. అయితే ప్రస్తుతం ఎంతమంది పనిచేస్తున్నారో తెలీదు. అలాగే ఆ కేంద్రంలోని 20 వేల మందికి వైరస్ సోకిందన్న వార్తలను ఫాక్స్‌కాన్ తోసిపుచ్చింది. అయితే ఈ వీడియోలు వెలుగులోకి రావడంతో ఇంటికి వెళ్లాలనుకునే ఉద్యోగుల కోసం సంస్థ, ప్రభుత్వ యంత్రాంగం వాహనాలను ఏర్పాటు చేసింది. చైనా కొవిడ్ ఆంక్షలను కఠినతరం చేయడంతో యాపిల్ ఐ ఫోన్ల ఉత్పత్తి వచ్చే నెలలో దాదాపు 30 శాతం పడిపోవచ్చని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ లోటును భర్తీ చేసుకోవడానికి షెన్‌జెన్ నగరంలోని మరో కేంద్రంలో ఉత్పత్తిని పెంచనున్నట్లు తెలుస్తోంది. ఎలక్ట్రానిక్ తయారీదారులకు అత్యంత కీలకమైన సెలవుల సీజన్‌లో ఈ ఆంక్షలు రావడంతో ఉత్పత్తిపై ప్రభావం పడనుంది. దీనిపైఫాక్స్‌కాన్ స్పందించింది. లోటును భర్తీ చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది.

## అధ్యక్ష తరహా పాలన దిశగా భారత్!

### కేంద్రం తీరుపై హెచ్చరించిన పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ



**కోల్‌కతా, అక్టోబరు 31:** కేంద్రంలోని బిజెపి పాలనపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పరోక్షంగా విరుచుకుపడ్డారు. దేశంలో ప్రజాస్వామిక అధికారాన్ని సమాజంలోని ఓవర్గం తమ చేతుల్లో ఉంచుకుంటోందని ఆరోపించారు. ఇదే ధోరణి కొనసాగితే దేశం అధ్యక్ష తరహాపాలన దిశగా వెళుతుందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజాస్వామ్యాన్ని, సమాఖ్యనిర్మాణాన్ని పరిరక్షించాలని న్యాయవ్యవస్థను కోరారు. కోల్‌కతాలోని నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ జురిడికల్ సైన్సెస్ స్నాతకోత్సవంలో భాగంగా సిజెఐ జస్టిస్ యుయులలిత్ సమక్షంలో మమత ఈమేరకు ప్రసంగించారు. దేశంలో ప్రజాస్వామ్యం ఎక్కడుంది? అధికారాన్నంతా ఓవర్గమే తన చేతుల్లో ఉంచుకుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలను అన్యాయం నుంచి రక్షించాలి. వారి అభ్యర్థనలను వినాలి. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి అని మమత వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే ఎన్‌యుజెఎస్‌ను ప్రపంచంలోని ముఖ్యమైన సంస్థల్లో ఒకటిగాప్రశంసించారు. రెండునెలల్లో న్యాయవ్యవస్థ అంటే ఏమిటో చూపించారంటూ సిజెఐ జస్టిస్ యుయు లలిత్‌ను ఈ సందర్భంగా అభినందించారు.

## లొంగిపోయిన మిలిటెంట్లకు లక్షన్నరచొప్పున పునరావాసం

### అస్సాం సిఎం హిమంత బిశ్వశర్మ




**గువాహతి, అక్టోబరు 31:** అస్సాం ప్రభుత్వం లొంగిపోయిన మిలిటెంట్ల పునరావాసం కోసం ప్రతి ఒక్కరికి రూ.1.5 లక్షలుచొప్పున నగదుసాయం అందచేసింది. ఇప్పటివరకూ 318 మంది మిలిటెంట్లు లొంగిపోయినట్లు సర్కారు ప్రకటించింది. యునైటెడ్ గూర్ఖా పీపుల్స్ ఆర్గనైజేషన్, టివా లిబరేషన్ ఆర్మీ, కుకి నేషనల్ లిబరేషన్ ఆర్మీ, యునైటెడ్ లిబరేషన్‌ఫ్రంట్ ఆఫ్ అస్సాం, దిమాసా నేషనల్ లిబరేషన్ ఆర్మీలకు చెందిన లొగిపోయిన మిలిటెంట్లకు ఈసాయం అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ అన్నారు. లొంగిపోయిన మిలిటెంట్లు జనజీవనస్రవంతిలో కలిసి స్వయం ఉపాధిని వెదుక్కునేందుకు వీలుగా ఈ సాయం అందిస్తున్నట్లు తెలిపారు. హింసామార్గం వీడి జనజీవన స్రవంతిలోనికి వచ్చేవారికి ఈసాయం విధిగా అందిస్తామన్నారు. డిఎన్ఎల్ఎకు చెందిన 11 మంది సభ్యులు మాత్రమే లొంగిపోయారని, ఇపుడు మొత్తం గ్రూప్ శాంతిచర్చల్లో పాల్గొంటున్నదని అన్నారు. ఈ గ్రూపుతో శాంతి ఒప్పందం జరుగుతుందన్న విశ్వాసం ప్రకటించారు. గడచిన 18 నెలలుగా ఉల్ఫా మినహా ఇతర అన్ని గ్రూపులు కూడా జనజీవనస్రవంతిలోకి వచ్చాయని అనేకమంది శాంతి ఒప్పందాలపైనా సంతకాలుచేసారనిశర్మ అన్నారు. ఒకానొకరోజు ఉల్ఫా కూడా చర్చలకు వస్తుందన్న నమ్మం ఉందని ఆయన అన్నారు. ఉల్ఫా మిలిటరీచీఫ్ పరేష్ బారువా శాంతిప్రక్రియలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తిచేసారు. రక్తంతోకాదని, చర్చలద్వారానే అస్సాం సమస్య పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు. ఉల్ఫాలో రెండు వర్గాలున్నాయి. ఒక వర్గం శాంతి చర్చల్లో పాల్గొన్నది. బారువా ఆధ్వర్యంలోని గ్రూప్ ఇప్పటికీ తుపాకీలతోనే కొనసాగుతోంది. మైన్మార్‌నుంచి కార్యకలాపాలు సాగిస్తోంది. ఎగువ అస్సాంలోని నాలుగైదు జిల్లాల్లో పటిష్టంగా ఉంది. గడచిన 18 నెలలుగా ప్రభుత్వం చేపట్టిన పునరావాసంలో 6780 మంది మిలిటెంట్లు సాయం పొందారన్నారు. ప్రజలను చీల్చేందుకు ఎలాంటి హింసావాదాన్ని అస్సాం ప్రజలు అంగీకరించరన్నది తేలిందని ఆయన అన్నారు. ఆఫ్‌స్పా చట్టం 1980నుంచి అమలులో ఉందని, ఇపుడు 65శాతం ప్రాంతంలో చట్టం ఎత్తివేసారన్నారు. రానున్న కాలంలో మరికొంత ప్రాంతంలో ఈ చట్టం ఎత్తివేయగలమని హిమంతబిశ్వశర్మ పేర్కొన్నారు.



## రాజ్‌కోట్ ఎంపి కుటుంబంలో 12 మంది మృతి

### విషాదాన్ని నింపిన కేబుల్‌బ్రిడ్జి సందర్శన

**మోర్బి(గుజరాత్),అక్టోబరు 31:** రాజ్‌కోట్ లోక్‌సభసభ్యుడు మోహన్ కుందారియా కుటుంబానికి చెందిన 12మంది కేబుల్ బ్రిడ్జి కూలిన ఘటనలో మృతి చెందినట్లు వెల్లడించారు. వారంతా కూడా ఆదివారం బ్రిడ్జిని సందర్శించేందుకు వెళ్లారని బిజెపికి చెందిన రాజ్‌కోట్ ఎంపి వెల్లడించారు. కుందారియా మాట్లాడుతూ తన కుటుంబంలోని 12మంది చనిపోయారని, వారిలో ఐదుగురు చిన్నారులు, నలుగురు మహిళలున్నారని ముగ్గురుపురుషులు ఉన్నారని, వీరంతా తనకు తన సోదరునికి అత్యంత సన్నిహిత బంధువులని తెలిపారు. ఈ ఘటనకు బాద్యులను ఎవ్వరినీ వదిలిపెట్టబోమని కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టంచేసారు. ఆదివారం శెలవుదినం కావడంతో కేబుల్‌బ్రిడ్జికి సందర్శకుల తాకిడి పెరిగింది. సామర్థ్యానికి మించి వెళ్లడంవల్లనే వంతెన కూలిందని నిపుణులు చెపుతున్నారు. అయితే వారిలో ఎంపి కుటుంబీకులు కూడా ఉండటం విషాదాన్ని నింపింది. సంఘటన జరిగిన అర్థగంటకే ఈప్రాంతానికి వచ్చానని, ముందురోజునుంచి సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## చెన్నై నగరాన్ని భారీగా విస్తరిస్తున్న తమిళనాడు!




**చెన్నై, అక్టోబరు 31:** ఎపికి దక్షిణ సరిహద్దుగా తమిళనాడు రాష్ట్రం ఉన్న సంగతి తెలిసిందే. ఎపిలోని చిత్తూరు, తిరుపతి జిల్లాలు తమిళనాడు సరిహద్దు జిల్లాలుగా ఉన్నాయి. తమిళనాడు సర్కారు చేపడుతున్న చర్యలు పూర్తయితే ఎపి సరిహద్దును దాటేస్తే మన అడుగు నేరుగా చెన్నైలో పడిపోతుంది. అంటే చెన్నై మహానగరాన్ని ఎపి సరిహద్దు దాకా విస్తరించేందుకు తాజాగా తమిళ నాడు సర్కారు తీర్మానించింది. ఈ విస్తరణ చర్యలు పూర్తయితే ఎపి సరిహద్దు లను దాటుతూ చెన్నై కనిపిస్తుంది. ఈ విస్తరణలో 15 అసెంబ్లీ నియోజక వర్గాలు, 1,225 గ్రామాలు పూర్తిగా చెన్నైలో కలవనున్నాయి. ప్రస్తుతం చెన్నై మెట్రోపాలిటన్ అథారిటీ పరిధి 1,189 చదరపు కిలోమీటర్లుగా ఉంది. దీనిని ఏకంగా 5,904 చదరపు కిలోమీటర్లకు పెంచాలని తమిళనాడు సర్కారు తీర్మా నించింది. హైదరాబాద్ మహానగరం కన్నా మిన్నగా చెన్నైని విస్తరించాలన్న దిశగా తమిళనాడు సర్కారు 2018లోనే ఆలోచన చేసింది.హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ పరిధి 7,257 చదరపు కిలోమీటర్లు కాగా దానిని మించి సిఎండిఎను 8,878 చదరపు కిలోమీటర్ల మేర విస్తరించాలని తలచింది. అయితే ఆ తర్వాత ఈ ఆలోచనను ఆ రాష్ట్ర ప్రభుత్వం పక్కనపెట్టేసింది. తాజాగా ఈ ప్రతిపాదనలకు బూజు దులిపిన డిఎంకె సర్కారు సిఎండిఎ విస్త రణకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇటీవలి కాలంలో చెన్నైలోని మీనంబాక్కం విమానాశ్రయానికి విపరీతంగా రద్దీ పెరుగుతోంది. రానున్న 30 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నగరంలో మరో భారీ విమానాశ్రయానికి తమిళనాడు ప్రణాళికలు రచిస్తోంది. కాంచీపురం జిల్లాలోని పరందూరులో కొత్త విమానాశ్రయాన్ని నిర్మించాలని యోచిస్తోంది. ఇందుకోసం అక్కడి దాదాపు 13 గ్రామాల పరిధిలోని 4,563 ఎకరాలను సేకరించేందుకు యత్నిస్తోంది. చెన్నై విస్తరణతో తిరుపతి, చిత్తూరు జిల్లాలకు ఎంతో మేలు జరగనుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. చెన్నై విస్తరణతో ఈ రెండు జిల్లాల ప్రజలకు ఉపాధి అవకాశాలతో పాటు ఇతరత్రా పారిశ్రామీకరణ ఫలాలు కూడా అందనున్నట్లుగా అం చనా వేస్తున్నారు. ఇక తమిళనాడులోని తెలుగు ఓటర్లు అధికంగా కలిగిన పలు నియోజకవర్గాలు చెన్నైలో విలీనం కానున్నాయి. వీటిలో తిరువళ్లూరు, రాణిపేట, పొన్నేరి, ఉత్తుకోట, శ్రీపెరంబుదూరు నియోజకవర్గాలు ఉన్నాయి.

## స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీకి ఘననివాళి



**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** స్వర్గీయ ప్రధాని ఇందిరాగాంధీకి వర్ధంతి సంద ర్భంగా ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీకేంద్ర కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, మాజీ పార్టీ చీఫ్ సోనియాగాంధీ ఇతర సీనియర్ నాయకులు శక్తిస్థల్ స్మారకం వద్ద పూల మాలలు వేసి నివాలులర్పించారు. ఆమె చూపించిన ప్రేమ ఉన్నత విలువలనే గుండెనిండా నింపుకుని ముందుకు సాగుతున్నట్లు ఎంపి రాహుల్ గాంధీ పేర్కొన్నారు. వ్యవసాయం, ఆర్థికవ్యవస్థ, మిలిటరీశక్తిపరంగా స్వర్గీయ ఇందిర చేసిన సేవలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలిచాయని ప్రపంచదేశాల్లో భారత్‌ను మరింత శక్తివంతంగా తీర్చిదిద్దాయని అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో బంగ్లాదేశ్‌కు విముక్తికల్పించడంలోనూ, హరిత విప్లవం సాధనలోను, ఇందిరాగాంధీ దేశాన్ని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చారని అన్నారు. దేశ అభివృద్ధికి మొక్కవోని ధైర్యంతో ఆమెచూపించిన తెగువ, విశేష కృషి అందరికీ మార్గదర్శకమని వెల్లడించింది. 1984లో ఇందిరాగాంధీని ఇదేరోజు ఇద్దరు ఆమె సొంత సెక్యూరిటీ గార్డులే హత్యచేసిన సంగతి తెలిసిందే.

## 'రెండువేళ్ల పరీక్షలు' చేసేవారికి కఠిన శిక్షలు: సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ,అక్టోబరు 31:** అత్యాచారం జరిగినట్లు తేల్చడానికి రెండువేళ్లతో పరీక్ష (టూ ఫింగర్ టెస్ట్) నిర్వహించడం పట్ల సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మన సమాజంలో ఈ విధానం ఇంకా కొనసాగుతుండడం దురదృష్టకరమని వ్యాఖ్యానించింది. ఇక మీదట కొనసాగకుండా చర్యలు తీసుకోవాలని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. అత్యాచారం, హత్య కేసులో ఓ వ్యక్తిని ట్రయల్ కోర్టు దోషిగా తేల్చగా, దీన్ని కొట్టివేస్తూ ఝార్ఖండ్ హైకోర్టు నిందితుడిని విడుదల చేసింది. హైకోర్టు తీర్పును జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ హిమాకోహ్లీతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం రద్దు చేసింది. ట్రయల్ కోర్టు తీర్పునే సమర్థించింది. అత్యాచార బాధితులను పరీక్షించేందుకు చేసే టూ ఫింగర్ టెస్ట్ మహిళల గోప్యత, గౌరవానికి భంగకరమని దశాబ్దం క్రితమే సుప్రీంకోర్టు స్పష్టం చేయడాన్ని గుర్తుచేసింది. ఓ మహిళ శృంగారంలో చురుగ్గా ఉన్నంత మాత్రాన ఆమె అత్యాచారానికి గురి కాదని చెప్పలేమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పాఠ్యాంశాల నుంచి, విద్యా మెటీరియల్ నుంచి టూ ఫింగర్ టెస్ట్ అంశాన్ని తొలగించాలని ఆదేశించింది. ఈ టెస్ట్ నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను, రాష్ట్రాల డిజిపిలను కోరింది.

## అంతులేని బాధను అనుభవించా: ప్రధాని మోడీ



**గాంధీ నగర్, అక్టోబరు 31:** గుజరాత్‌లోని మోర్బీ నగరంలో మచ్చు నదిపై తీగెల బ్రిడ్జి ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటన తననెంతో బాధించిందని ప్రధాని నరేంద్రమోడీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని కేవడియాలో ఉన్న ఐక్యతా ప్రతిమ వద్ద ప్రధాని నివాళి అర్పించారు.' ప్రస్తుతం కేవడియాలో ఉన్నా, నా ఆలోచనంతా మోర్బీ బాధి తుల గురించే. ఇంతటి బాధను అనుభవించిన సందర్భాలు చాలా తక్కువ. ఒకవైపు గుండె అంతా విషాదం నిండి ఉన్నా, తప్పక నిర్వహించాల్సిన విధులు ముందున్నాయి. ఆదివారం రాత్రే గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మోర్బీకి చేరుకున్నారు. సిఎం సహాయ చర్యలను పర్య వేక్షిస్తున్నారు.వాటిలో ఎలాంటి అలసత్వం ఉండదని మీకు హామీ ఇస్తు న్నాను. ఈఘటనకు గత కారణాలను గుర్తించేందుకు కమిటీని నియ మిం చాం. ఈ క్లిష్టసమయంలో బాధితకుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుం దని, గాయపడిన వారికి తక్షణ వైద్యం అందేలా చూస్తున్నాం' అని ప్రధాని నరేంద్ర మోడీ విచారం వ్యక్తంచేశారు. సవాళ్లను ఎదుర్కొంటూ తన పనిని కొనసాగించిన విషయంలో పటేల్ ఆదర్శమని నివాళి అనంతరం వ్యాఖానించారు.

## 141కి పెరిగిన 'బ్రిడ్జి' మృతులు

- సామర్థ్యం 150 అయితే, 650 మంది సందర్శకులు వంతెనపైకి
- ఇంకా 100మంది ఆచూకీ గల్లంతు

**అమ్మదాబాద్, అక్టోబరు 31:** గుజరాత్‌లోని మోర్బిప్రాంతంలోని మచ్చునదిపై జరిగిన కేబుల్‌బ్రిడ్జి కూలిపోయిన సంఘటన గుజరాత్ చరిత్రలో బ్లాక్ సండే లాంటిదని నిపుణులు చెపుతున్నారు. ఈ వంతెనపై నడిచేందుకు 17 రూపాయలు టికెట్ వసూలుచేస్తారు. కానీ ఆదివారం జరిగిన సంఘటనతో ఈ 17 రూపాయల టికెట్ డెత్ టికెట్‌గా పలువురికి మారింది. నిర్వహణ, పర్యవేక్షణకు నియమించిన ఓరేవా కంపెనీ ఈ కాంట్రాక్టును 15 ఏళ్లపాటు కొనసాగిస్తోంది. ఈజీ మనీకోసం చేపట్టిన వంతెన ప్రారంభం ఒక్కసారిగా విషాదంతో ముగిసింది. శతాబ్దాలకుపైబడిన ఈ వంతెనపైకి సామర్థ్యానికి మించి సందర్శకులను వదిలారు. సుమారు 650 టికెట్లను విక్రయించినట్లు తేలింది. అయితే ఈ వంతెన కేవలం 150నుంచి 200 మందిని మాత్రమే భరిస్తుంది. వంతెనపై నడిచేందుకు వీలులేదని చెపుతున్నప్పటికీ పర్యాటకులను ఒక్కసారిగా వదిలారు. ఇప్పటివరకూ సుమారు 11 మందిని అరెస్టుచేసారు. ఐపిసి 304, 308, 114 సెక్షన్లకింద ఏజెన్సీపై కేసులు నమోదుచేసారు. ఓరేవా కంపెనీపేరిట నమోదయిందేకానీ ఎవరిపేర్లు లేవు. అలాగే బాధ్యత వహించాల్సిన మున్సిపల్‌సిబ్బందిపైనా ఎలాంటి కేసులు నమోదు చేయలేదు. ఇప్పటికీ 100 మందికిపైగా ఆచూకీ గల్లంతయిందని అధికారులే పేర్కొంటున్నారు. మోర్బి మున్సిపాలిటీ చీఫ్ ఆఫీసర్ సందీప్‌సింగ్ ఝాలా మాట్లాడుతూ మచ్చునదిపై ఉన్న ఈ కేబుల్ బ్రిడ్జి ఓరెవా కంపెనీకి నిర్వహణ, మరమ్మతులు, పర్యవేక్షణకు 15 ఏళ్లకు లీజుకిచ్చినట్లు తెలిపారు. ఆధునీకరణకోసం ఈ ఏడాది మార్చిలో మూసి వేసామని తెలిపారు. ఈనెల 26వ తేదీనే పనుల తర్వాత ప్రారంభించారని, అదికూడా గుజరాతీ కొత్తసంవత్సరంరోజున ప్రారంభించినట్లు తెలిపారు. ఆదునీకరణ తర్వాత ఓరెవ కంపెనీ యజమాని జైసుఖ్ ఈ వంతెననుప్రారంబించారని తేలింది. ఇప్పటి వరకూ మొత్తం 141 మంది చనిపోయారు. మరికొందరి ఆచూకీ తెలియాల్సి ఉంది. రాజ్‌కోట్ రేంజి ఐజి యజమాని పేరు లేకపోవడంపై స్పందిస్తూ ఎవరు బాద్యులని తేలినా వారిపై చర్యలు తప్పకుండా ఉంటాయని, సిట్ నియమించినందున వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన అన్నారు. ఈ వంతెనను యూరోపియన్ తరహా డిజైన్‌లో మోర్బి వాఘ్జీ ఠాకూర్ మహారాజా నిర్మించారు. 125 ఏళ్లక్రితం ఆయన్ను బ్రిటన్ రాణి నైట్ కమాండర్ ఆఫ్‌ది స్టేట్ ఆఫ్ ఇండియాగా అవార్డునిచ్చింది. 765అడుగుల పొడవు, 4.6 అడుగుల వెడల్పు, భూమికి 60అడుగుల ఎత్తులో ఉంటుంది. మోర్బి మహారాజా ఈ ప్రాంతాన్ని 1922 వరకూ పరిపాలించారు.ఆయనే ఈవంతెనను నిర్మించాలని నిర్ణయించారు. ఆకాలంలోనే అది సాంకేతికతకు పెట్టిందిపేరుగా నిలిచింది. దర్బార్‌గఢ్‌పేలస్‌నుంచి నజర్‌బాగ్‌పేలస్‌ను కలిపే విధంగా ఈ వంతెనను నిర్మించారు. ఆనాటి మహారాజాల నివాసాలను కలిపేందుకు ఈ వంతెన ఉపకరించింది.



## సుప్రీంకోర్టు మాజీ జడ్జితో విచారణ జరిపించాలి: కాంగ్రెస్



**గాంధీనగర్, అక్టోబరు 31:** గుజరాత్‌లోని మోర్బీ నగరంలో మచ్చు నదిపై తీగల వంతెన కూలిన ఘటనపై సుప్రీంకోర్టు లేదా హైకోర్టు మాజీ జడ్జితో విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ ప్రమాదంలో బాధితులకు ప్రభుత్వం ఆర్థిక, వైద్య సాయం అందించాలని కోరింది. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 130 మందికిపైగా మరణించారు. ఈ ఘటనలో మృతులకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాళులు అర్పించారు. బాధి తుల కుటుంబాలకు ఈ కష్టాన్ని తట్టుకొనే శక్తి ఆ భగవంతుడు ఇవ్వాలని ఆయన ప్రార్థించారు. ఖర్గే విలేకర్లతో మాట్లాడుతూ, ఐదు రోజుల క్రితమే సందర్శకుల కోసం వంతెనను తెరిచారని, ఈ నేపథ్యంలో అంతమందిని వంతెనపైకి ఎలా అనుమతించారనే విషయం తెలియాల్సి ఉందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం,సాయంఅందచేసి ఆదుకోవాలని ఖర్గే కోరారు. గాయపడిన వారికి తగిన చికిత్సను అందించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు అక్కడికి చేరుకొన్నారు. అశోక్ గహ్లోత్ కూడా వెళ్లారు. వీలైనంత సాయం చేసేందుకు ప్రయత్నిస్తాం. ఈ అంశంపై మేము రాజకీయం చేయం. ప్రస్తుతా నికి ఎవరినీ నిందించం. దర్యాప్తు నివేదిక వచ్చిన తర్వాతే తప్పు ఎవరిదో తేలుతుందిఅని ఖర్గే పేర్కొన్నారు. గుజరాత్‌లోని మోర్బీ నగరంలో మచ్చు నదిపై తీగల వంతెన కూలిన ఘోర దుర్ఘటనలో మృతుల సంఖ్య భారీగా పెరుగుతోంది.

## ఆసుపత్రిలోచేరిన ఎన్‌సిపినేత శరద్‌పవార్



**ముంబయి:** రాజకీయ కురువృద్ధుడు ఎన్సీపి అధినేత శరద్‌పవార్ ఆసుపత్రి లోచేరారు. ఒంట్లో నలతగా ఉందని చికిత్సకోసం ముంబయిలోని బ్రీచ్‌కాండీ ఆసుపత్రిలో చేరినట్లుఎన్‌సిపి నేతలు తెలిపారు. కొద్దిరోజులపాటు పవార్ ఆసుపత్రిలోనే ఉంటారని, ఆ తర్వాత నవంబరు3నుంచి జరిగే పార్టీ సమా వేశాల్లో పాల్గొంటారని ఎన్‌సిపి ప్రధాన కార్యదర్శి శివాజీరావు గార్జే వెల్లడించారు. మూడు రోజులపాటు ఆసుపత్రిలోనే ఉంటారని, నవంబరు 2న డిశ్చార్జి చేయవచ్చున్నారు. పవార్‌కోసం ఆసుపత్రివద్ద గుమికూడవద్దని ఎన్సీపీ పార్టీనేతలు కార్యకర్తలకు ఆ ఆపార్టీ విజ్ఞప్తి చేసింది. మరోవైపు గత ఏడాది మార్చినెలలో పొత్తికడుపులో నొప్పికారణంగా ఇదే ఆసుపత్రిలో చేరగా ఆయనకు వైద్యులు గాల్‌బ్లాడర్ శస్త్రచికిత్స చేసారు.

## 63.55 కోట్లకు పెరిగిన కరోనా బాధితులు

### 65.94 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, అక్టోబరు 31:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. సోమవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 63.55 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.94 లక్షలమంది చనిపోయారు. మరో 36,144 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 61.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.43 కోట్లమందికికరోనాసోకి 19.41లక్షలమంది చనిపోయారు. మరో 7706మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.71 కోట్లకుపైగా నమోదుకాగా మరో 53.01 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.77కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.52 లక్షలమంది చనిఓయారు. మరో 7793 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.58 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.37 కోట్లకుపైగా నమోదయ్యాయి. వారిలో 14.87 లక్షలమంది చనిపోయినట్లు తేలింది. మరో 9513 మందిపరిస్థితి విషమంగాఉంటే రికవరీలు పెరుగుతున్నాయి. 18.72 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. 49.47 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.32లక్షలమంది చనిపోయారు.మరో10,130 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,39,462 మందిపరిస్థితి విష మంగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.26కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా వారిలో 2,57,850 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,10,153 మందిపరిస్థితి మరింత విష మించింది. 19ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 21,581 మంది చనిపోయారు. రికవరీలు 1.23 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 2,52,214 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు.

## ఉరి ప్రాక్టీస్ చేస్తూ 12యేళ్ల బాలుడి మృతి



**బెంగళూరు, అక్టోబరు 31:** స్కూలులో జరిగే నాటకంలో పాల్గొనేందుకు ఇంట్లో ప్రాక్టీస్ చేస్తూ ఓ విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. కర్ణాటకలోని చిత్రదుర్గలో చోటు చేసుకుందీ విషాదకర సంఘటన. బాలుడి తల్లిదండ్రులు, పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, చిత్రదుర్గకు చెందిన నాగరాజ్ గౌడ, భాగ్యలక్ష్మి దంపతులు తిప్పాజీ సర్కిల్‌లో చిన్నపాటి హోటల్ నడుపుతుంటారు. ఈ దంపతుల కుమారుడు సంజయ్ గౌడకు 12యేళ్లు. బదవానెలోని ఓ స్కూల్‌లో ఏడవ తరగతి చదువుతున్నాడు. సంజయ్‌ను ఇంట్లో ఉంచి నాగరాజ్, భాగ్యలక్ష్మి హోటల్‌కు వెళ్లిపోయారు. రాత్రి తొమ్మిది గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకున్న భాగ్యలక్ష్మి ఎన్నిసార్లు తలుపుతట్టినా సంజయ్ తెరవలేదు. దీంతో పక్కింటి వాళ్ల సాయంతో తలుపులు బద్దలు కొట్టి చూడగా, ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకున్న సంజయ్ కనిపించాడు. కిందకి దింపి పరీక్షించగా, అప్పటికే ప్రాణాలు కోల్పోయిన తేలింది. స్కూలులో త్వరలో జరగబోయే వేడుకలలో పాల్గొనేందుకు సంజయ్ ప్రాక్టీస్ చేస్తున్నాడని తండ్రి నాగరాజ్ చెప్పారు. భగత్‌సింగ్ నాటకం ప్రాక్టీస్ చేస్తున్నాడని వివరించారు. ఈ తరుణంలో ఉరి వేసుకునే సీన్‌ను ప్రాక్టీస్‌చేస్తూ ప్రమాదవశాత్తూ చనిపోయి ఉంటాడని నాగరాజ్ చెప్పారు. అయితే స్కూల్ యాజమాన్యం మాత్రం నాటకం వేయాలని కానీ, భగత్‌సింగ్ వేషం పోషించాలని కానీ విద్యార్థులు ఎవరికీ చెప్పలేదని స్పష్టం చేసింది. దీంతో సంజయ్ మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



## పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా మంత్రులు కెటిఆర్, జగదీశ్‌రెడ్డి

### జగదీశ్ కుటుంబానికి రూ.18 లక్షలు ఎంపి రవిచంద్ర అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 31:** ప్రమాదవశాత్తూ మృతి చెందిన టిఆర్ఎస్ కార్యకర్త తాడిశెట్టి జగదీశ్‌కుమార్ కుటుంబానికి మంత్రులు కెటిఆర్, జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌లు కొండంత అండగా నిలిచారు. మునుగోడు ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆయన నారాయణపురం మండలం పుట్టపాకలో ప్రమాదవశాత్తు భవనంపై నుంచి కిందపడి తీవ్ర గాయాలపాలై తుదిశ్వాస విడిచారు. విషయం తెలి సిన వెంటనే రవిచంద్ర హస్తినాపురంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి మృత దేహాన్ని సందర్శించి, కుటుంబాన్ని ఓదార్చారు. జగదీశ్ అంత్యక్రియల ఖర్చులతో పాటు పెద్ద కుమాఉడు సచిన్ అమెరికా నుంచి వచ్చి వెళ్లడానికి వద్దిరాజు విమాన టిక్కెట్లు సొంతంగా ఏర్పాటు చేశారు. అలాగే సోమవారం రవిచంద్రతో పాటు రామ్మోహన్ రామంతాపురంలోని నివాసానికి వెళ్లి జగదీశ్ సతీమణి పద్మజ, కుమారులు సచిత్, తరుణ్‌లను పరామర్శించి రూ.18లక్షలు అందజేశారు. తరుణ్‌కు త్వరలో ఉద్యోగం ఇప్పిస్తానన్న కెటిఆర్ భరోసా గురించి బొంతు రామ్మోహన్ వారికి తెలిపారు.

### జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో

## రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 147 జయంతి సందర్భంగా ప్రతి యేటా నిర్వహించే రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను పుర స్కరించుకుని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో కమిషనర్ చాంబర్‌లో కమిషనర్ లోకేశ్ కుమార్ ఇతర విభాగాల అధికారులతో కలిసి రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ లోకేశ్‌కుమార్ మాట్లాడుతూ సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ రాజకీయ ఏకీకరణతోపాటు ఐక్య స్వతంత్ర దేశంగా మార్గనిర్దేశం చేశారని అన్నారు. 2014 నుంచి ప్రతి సంవత్సరం అక్టోబరు 31న భారతదేశంలో జాతీయ ఐక్యత దినోత్సవంను జరుపుకుంటున్నామని అన్నారు. భారతదేశానికి మొదటి హోం మంత్రి, ఉప ప్రధానమంత్రిగా పనిచేసిన కాలంలో భారతదేశంలో ఏకీకరణను క్రియా శీలకంగా వ్యవహరించారన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు శృతిఓజా, బి.సంతోష్, కృష్ణ, జయరాజ్‌కెనడి, సిపిఆర్ఓ మహమ్మద్ ముర్తుజ, సెక్రటరీ లక్ష్మి, అజయ్‌కుమార్, భరత్, జయంత్, రమణ పాల్గొన్నారు.



డిజిపి కార్యాలయంలో జరిగిన ఏక్తా దివస్‌లో పాల్గొన్న అదనపు డిజిలు రాజీవ్ రతన్, శివధర్ రెడ్డి, ఐజి కమలాసన్ రెడ్డి

## డిజిపి కార్యాలయంలో ఘనంగా ఏక్తా దివస్

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** భారత ఉక్కు మనిషిగా పేరొందిన స్వర్గీయ సర్దార్ వల్లభ భాయి పటేల్ జయంతి పురస్కరించుకుని సోమవారం నాడు డిజిపి కార్యాలయంలో ఏక్తా దివస్ ఘనంగా నిర్వహించారు. ప్రతీయేటా అక్టోబర్ 31వ తేదీన సర్దార్ వల్లభ భాయి పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివస్‌ను నిర్వహిస్తుం డడం తెలిసిందే. ఈ ఏడాది కూడా డిజిపి కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా డిజిపి కార్యాలయంలో సీనియర్ ఐపిఎస్ అధికారి అయిన అదనపు డిజి రాజీవ్ రతన్ డిజిపి కార్యాలయంలోని అధికారులు ఉద్యోగుల చేత ఐక్యంగా వుంటామనే ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిజి శివధర్‌రెడ్డి, ఐజి కమలాసన్‌రెడ్డి సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నకిలీ వరి విత్తనాలతో నష్టపోయిన రైతులు

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నకిలీ, నాసి రకం వరి విత్తనాలతో పలువురు రైతులు నష్టపోయారు. ప్రధానంగా ఎంటియు 11516 రకం పేరుతో నకిలీ వరి విత్తనాలు కొనుగోలు చేసి రైతులు మోసపోయారు. 1001 తదితర రకాలకు చెందిన వరి విత్తనాలకు బదులు 11516 రకం మంచి దిగుబడి వస్తుందని చెప్పి కొనుగోలు చేయించినట్లు చెబుతున్నారు. ఈ విత్తనాలను సాగు చేయగా, కంకులు వేయ లేదని ఆందోళన చెందుతున్నారు.

ఎకరానికి కనీసం 10 బస్తాలు కూడా దిగుబడి రావడం లేదని కన్నీటి పర్యాంత మవుతున్నారు. ఈ విధంగానే మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని పలువురు రైతులు ఎంటియు 1156 రకం వరి విత్తనాలను కొనుగోలు చేశారు. అయితే ఇవి నకిలీగా గుర్తించారు. దాదాపు 20 మంది రైతులు 50 ఎకరాల్లో వరి వేయగా వారంతా మోసపోయినట్లు గుర్తించారు. దున్నటం నుండి కలుపుతీత, మందులు వరకూ ఎకరానికి 25 వేల రూపాయల పెట్టుబడి పెట్టినట్లు చెబుతున్నారు. ఇప్పుడు ఎకరానికి 10 బస్తాలు కూడా దిగుబడి రావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఆరునెలల్లో ఖజానాకు రూ.95 వేల కోట్ల ఆదాయం

### వ్యయం రూ.85 వేల కోట్లు

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో గత నెలాఖరు వరకూ తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు 95 వేల కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది. వార్షిక అంచనా బడ్జెట్‌లో ప్రతిపాదించిన మొత్తం ఆదాయం 2,52,661 కోట్ల రూపాయలు కాగా పన్నుల ద్వారా 1,26,606 కోట్ల రూపాయలు, రెవెన్యూ ఆదాయం కింద 1,93,029 కోట్ల రూపాయలుగా అంచనా వేసింది. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) తాజా లెక్కల ప్రకారం బడ్జెట్ ప్రతిపాదించిన మొత్తం ఆదాయంలో అర్థ సంవత్సరానికిగాను 39 శాతం మేర 95 వేల కోట్ల రూపాయలు సమకూరాయి. ఇందులో రెవెన్యూ ఆదాయంగా 73 వేల కోట్ల రూపాయలు వచ్చాయి.

ఈ రెవెన్యూ ఆదాయంలో పన్నుల ద్వారా 59 వేల కోట్ల రూపాయలకు పైగా రెవెన్యూ వచ్చింది. మరో 21 వేల కోట్ల రూపాయల మేర అప్పులు చేయడం ద్వారా లభించాయి. రెవెన్యూ ఆదాయంలో ప్రధానంగా జీఎస్టీ ద్వారా 19,593 కోట్ల రూపాయలు, ఎక్సైజ్ పన్నుల ద్వారా 8,899 కోట్ల రూపాయలు, అమ్మకం పన్ను ద్వారా 14,953 కోట్ల రూపాయలు, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటాగా 5,087 కోట్ల రూపాయలు వచ్చాయి. అదేవిధంగా పన్నేతర ఆదాయం ద్వారా 8,400 కోట్ల రూపాయలు, గ్రాంట్ల రూపంలో 5,507 కోట్ల రూపాయలు సమకూరాయి. ఇక అర్థ సంవత్సరానికి అంటే సెప్టెంబర్ నెలాఖరు నాటికి 21 వేల కోట్ల రూపా యలకుపైగా అప్పులు చేయడం ద్వారా రాష్ట్ర ఖజానాకు సమకూరింది. ఇక వ్యయం విషయానికి వస్తే ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో గత నెలాఖరు వరకూ తెలంగాణ ప్రభుత్వం 85,123 కోట్ల రూపాయల మేర ఖర్చు చేసింది. సాధారణ రంగానికి 25 వేల కోట్ల రూపాయలు, సామాజిక రంగానికి 28 వేల కోట్ల రూపాయలు, ఆర్థిక రంగంపై 30 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసింది. ఇది బడ్జెట్ అంచనాల్లో 39 శాతంగా ఉంది.

## క్రీమీలేయర్‌తో బిసిల నోట్లో మట్టి కొట్టారు: విహెచ్

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంస్థలను అమ్మేసి రిజర్వేషన్లు లేకుండా చేస్తున్నారంటూ కాంగ్రెస్ సీనియర్ నేత వి.హను మంతరావు మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇందిరాగాంధీ బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషిచేసారన్నారు.

బిసిలకు ఐఐటి,ఐఎంఎంలలో బడగు బలహీన వర్గాల కోసం పార్లమెంటు బిల్లు పెట్టి ఎంతోమంది బడుగు బలహీన వర్గాలు కోసం సోనియాగాంధీ ఎంతో కృషి చేసారన్నారు. బిసి ప్రధాన మంత్రిగా ఉన్న మోడీ బిసిలకే ఏమీ చేయలేదన్నారు. క్రీమీలేయర్ పెట్టి బిసిల నోట్లో మట్టి కొట్టారన్నారు. ప్రభుత్వ సంస్థలను అమ్మేసి రిజర్వేషన్ లేకుండా చేస్తున్నారన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాలంటే బిసిలకు 50శాతం ఇవ్వాలన్నారు. గుజరాత్‌లో బ్రిడ్జి కూడి 100 మంది చనిపోతే ప్రధాని స్పందిం చలేదని, గుజరాత్ మోడల్ అంటే ఇదేనా అంటూ ప్రశ్నించారు. జనాభా ప్రాతి పదికన రిజర్వేషన్లు ఇవ్వాలంటే బిసిలకు 50శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో జరగబోయే రాహుల్‌గాంధీ జోడో యాత్రను విజయవంతం చేయాలన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే టిఆర్ఎస్‌కు వేసినట్టే

- రాహుల్‌ది కాంగ్రెస్, టిఆర్ఎస్‌ది జోడోయాత్ర
- బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాత వార్త:** తెలంగాణలో జరగనున్న మునుగోడు ఉపఎన్నికలో కాంగ్రెస్‌కు ఓటు వస్తే టిఆర్ఎస్‌కు ఓటు వేసి నట్లేనని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లా డారు. మునుగోడు ఉపఎన్నిక అహం కారానికి, ఆత్మగౌరవానికి మధ్య జరుగుతుందన్నారు. మునుగోడులో సిఎం కెసిఆర్ చెప్పినవన్ని అబద్ధాలు అన్నారు. అసత్యాలు, వక్రీకరణలు



తప్ప అందులో ఏమీ లేదన్నారు. ప్రధాని మోడీ మీద అరిగిపోయిన టేపు రికార్డులా కేసులా కెసిఆర్ మాట్లాడారన్నారు. ఎనిమిది సంవత్సరాల్లో ఏం చేసారో చెప్పాలన్నారు. రాహుల్‌గాంధీది కాంగ్రెస్, టిఆర్ఎస్‌ది జోడో యాత్ర అంటూ ఎద్దేవా చేశారు. మోడీని, బిజెపిని ఎదుర్కొనేందుకు గుంపులుగా వస్తున్నారన్నారు. చేనేత రంగంపై కేంద్ర ప్రభుత్వం జిఎస్టి విధించిందని టిఆర్ఎస్ అసత్య ఆరోపణలు చేస్తున్నదన్నారు. చేనేతపై ఐదు శాతం జిఎస్‌టికి తెలంగాణ ఆర్థికమంత్రి ఒప్పుకుని సంతకం చేసింది నిజం కాదా? అంటూ ప్రశ్నించారు. రూ.20 లక్షల టర్నోవర్‌పై పన్ను కోరుకున్నది మీరేనని అన్నా రు. నిజంగా చేనేత కార్మికులపై ప్రేమ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం 2.5 శాతం పన్ను వదులుకోవచ్చు కదా అంటూ వ్యాఖ్యానించారు. గీత కార్మికులకు రూ.10 లక్షల గీత బంధు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలన్నారు. ఈ ఎనిమిది సంవ త్సరాల్లో నియోజకవర్గంలో అద నంగా ఒక్క గుంట భూమికి నీళ్లు ఇవ్వలేదని లక్ష్మణ్ విమర్శించారు. నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే బిజెపి అభ్యర్థిని గెలిపించాలన్నారు. దేశం మొత్తం 50 మందికి ఒకటి చొప్పున బెల్ట్ షాపు పెట్టించేందుకు జాతీయ రాజకీయాల్లోకి వస్తున్నారా? అంటూ మండిపడ్డారు. ఒక్కటిగా ఉండాల్సిన దేశం ముక్కలు అవ్వడానికి కారణం ఎవరో రాహుల్‌గాంధీ చెప్పాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్‌ను పక్కల్లో బల్లెంలా చేసింది కాంగ్రెస్ కాదా అన్నారు. కాంగ్రెస్ హయాంలో అనేక కుంభకోణాలు జరిగాయన్నారు.

## ఇకనుంచి కాలేజీలు, విద్యాసంస్థల్లో మాదకద్రవ్యాల నిరోధక కమిటీలు తప్పనిసరి

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** జంటనగరాలోని అన్ని కాలేజీలు ఈ హోదా కలిగిన విద్యా సంస్థల్లో ఇకముందు మాదకద్రవ్యాల నిరోధక కమిటీ తప్పనిసరి గా ఏర్పాటు చేయాలని సిటీ కొత్వాల్ ఆనంద్ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలన్న సర్కారు సంకల్పా న్ని నెరవేర్చేందుకు కాలేజీలు, విద్యా సంస్థల్లో ఈ కమిటీలను ఏర్పాటు చేయాల్సిన అవసరం వుందని ఆయన వెల్లడించారు. భావి పౌరులైన విద్యార్థులు మాదకద్రవ్యాలకు బానిసలుగా మారకుండా తల్లిదండ్రులతో పాటు విద్యా సంస్థలు కూడా తమ వంతుగా కృషి చేయాలని ఆయన కోరారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలో ఐదుగు రికి తక్కువ కాకుండా సభ్యులు వుండాలని, ఇందులో విద్యా సంస్థల ఫ్యాకల్టీలలోని ముఖ్యమైన వారితో పాటు విద్యార్థులు కూడా వుండాలని ఆయన సూచించారు. ఈ కమిటీలు సిటీ పోలీసు విభాగం సూచించిన మార్గనిర్దేశాల ప్రకారం విద్యా సంస్థల ప్రిన్సిపాళ్ల ఆధ్వర్యంలో పనిచేస్తాయని ఆనంద్ తెలిపారు. కాలేజీలు, విద్యా సంస్థలకు చెందిన అనేక మంది విద్యార్థులు గడచిన రెండేళ్ల కాలంలో మాదకద్రవ్యాలకు బానిసలుగా మారడంతో వారిని ఉత్తమ పౌరులుగా మార్చేందుకు ఈ కమిటీలను నియమి ంచినట్లు ఆయన వెల్లడించారు. కాలేజీలు, విద్యా సంస్థల్లో ఏర్పాటైన మాదకద్రవ్యాల నిరోధక కమిటీలు విద్యార్థులకు మాదక ద్రవ్యాలవల్ల కలిగే దుష్పరిణామాల గురిం చి వివరించడంతో పాటు వారిలో చైతన్యం తేవాలని ఆయన సూచించారు. కాగా ఇదే సమయంలో మాదకద్రవ్యాల గురించి ఎలాంటి సమాచారం వున్నా ఆయా ప్రాం తాల ప్రజలు 8712661601 లేదా 27852080 నంబర్లకు ఫోన్ ద్వారా తెలపాలని ఆనంద్ కోరారు.

## కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లోని అవకతవకలను సరిదిద్దాలి

- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య



అభ్యర్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** ఇటీవల ప్రకటించిన పోలీస్ కానిస్టేబుల్ పరీక్షా ఫలితాల్లో అవక తవకతవకలను ప్రభుత్వం సరిదిద్దాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం నిరుద్యోగ అభ్యర్థులు పరీక్షల్లో అన్యాయం జరిగిందని తప్పుగా వచ్చిన 22ప్రశ్నలకు 22 మార్కులు ఇవ్వాలని కోరుతూ ఓయూ నుంచి విద్యానగర్ వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. దీనికి ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పోలీస్ కానిస్టేబుల్ రాతపరీక్ష ఫలితాల్లోచాలా అవకతవకలు జరిగాయని వాటిని సరిదిద్దాలన్నారు. సమస్య చాలా తీవ్రంగా ఉందని ఇప్పటికే 12మంది అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. న్యాయం కోసం పోరాడి విజయం సాధించాలని ఏనిరుద్యోగి ఆత్మహత్యకు పాల్పడరాదని కృష్ణయ్య పిలుపునిచ్చారు. న్యాయం జరిగేవరకు నిరుద్యోగులకు అండగా ఉంటామన్నారు. మార్కుల పరంగా క్వాలిఫై అయినప్పటికీ ఎస్సీ,ఎస్టీ -40, బిసి-50, ఓసి -60పైగా వచ్చిన రిజల్ట్‌లో నెంబర్ లేదని వీరందిరి ఓఎంఆర్ రివాల్యుయేషన్ చేయాలన్నారు. మల్టిపుల్ ఆన్సర్లు ఉన్న ప్రశ్నలు అన్నింటిని తొలగించి మార్కులు కలపాలని ప్రతిఒక్కరి మార్క్స్ లిస్ట్ రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈర్యాలీలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీలం వెంకటేష్, ఉదయ్, జయంతి, నర్సింహ్మాగౌడ్, చంటి ముదిరాజ్, తిరుపతి, మల్లేష్, భాస్కర్, హేమంత్, మంజుల, రమ తదతరులు పాల్గొన్నారు.

## రాజాసింగ్ పిడి యాక్ట్ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 31:** బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ పీడీ యాక్ట్ పిటీషన్‌పై విచారణను తెలంగాణ హైకోర్టు మంగళవారం నాటికి వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ పిటీషన్‌పై మంగళవారం మరోసారి రాజాసింగ్ తరఫు న్యాయవాది రామచందర్ వాదనలు వినిపించనున్నారు. ఇదిలా ఉండగా, గడిచిన 10 సంవత్సరాలలో అనేక మందిపై నమోదైన పీడీ యాక్ట్ కేసులను కోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో పీడీ యాక్ట్‌పై సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులను రామచందర్ హైకోర్టు ధర్మాసనం ఎదుట ప్రస్తావించారు. రామచందర్ వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను మంగళవారం నాటికి వాయిదా వేసింది. మరోవైపు రాజాసింగ్ దాఖలు చేసిన పీడీ యాక్ట్ పిటీషన్‌పై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. దీంతో దాదాపు రెండు నెలలుగా రాజాసింగ్ జైలులోనే ఉన్నారు. ఇక రాజాసింగ్‌పై పీడీ యాక్ట్‌ను అడ్వైజరీ బోర్డు సమర్థించింది. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక కూడా అందించింది.

## స్కూల్ నుంచి సస్పెండ్ చేయడంతో విద్యార్థి ఆత్మహత్య



దినేష్‌రెడ్డి (ఫైల్)

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 31, ప్రభాతవార్త:** ఓ విద్యార్థి సెల్‌ఫోన్‌తో స్కూల్‌కు వచ్చాడని ప్రిన్సిపల్ మందలించి సస్పెండ్ చేయడంతో మనస్థాపానికి గురైన తీవ్రంగా కలత చెందిన విద్యార్థి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిన విషాదకర సంఘటన మల్కాజిగిరి అమ్ముగూడ వద్ద జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి కె.రమణ కుమారుడు కొండా దినేష్ రెడ్డి(15) స్థానికంగా ఉండే ఓ పాఠశాలలో 10 తరగతి చదువుతున్నాడు. ఇదిలా ఉండగా కొండా దినేష్‌రెడ్డి సోమవారం రోజూ లాగే స్కూల్‌కు వెళ్లాడు. సెల్‌ఫోన్‌ను తీసుకొని స్కూల్‌కు తీసుకెళ్లాడు. ఇది గమనించిన టీచర్ ప్రిన్సిపల్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన తీవ్రంగా మందలించాడు. క్రమశిక్షణలో భాగంగా బాలుడి పేరెంట్స్‌కు సమాచారం ఇచ్చి అతనిని 12 రోజులపాటు సస్పెండ్ చేసి ఇంటికి పంపించి వేశారు. దీంతో తీవ్రంగా కలత చెందిన దినేష్‌రెడ్డి సైకిల్‌పై ఇంటికి బయలు దేరాడు. తీవ్ర మనస్థాపానికి గురై మల్కాజిగిరి అమ్ముగూడ రైల్వే స్టేషన్ వద్ద తన సైకిల్‌ను పడేసి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో విషయం తెలుసుకున్న ఆర్‌పిఎఫ్ పోలీసులు మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. ఈ మేరకు ఆర్‌పీఎఫ్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇందిరాగాంధీ, వల్లభ్‌భాయ్‌పటేల్‌కు గాంధీభవన్‌లో నివాళులర్పించిన నేతలు

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్థంతి, మాజీ కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సం దర్భంగా గాంధీభవన్‌లో ఘన నివాళులు అర్పించారు. గాంధీభవన్‌లో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి అధ్యక్షుడు హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, నాయకులు కుమార్‌రావు, నిరంజన్, జనక్‌ప్రసాద్ పాల్గొన్నారు. నెక్లెస్‌రోడ్డులో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పించి, అనంతరం విగ్రహం వద్ద మౌనం పాటించారు. అదేవిధంగా వి.హనుమంతరావు నాంపల్లి వద్ద ఉన్న పటేల్ విగ్రహానికి సైతం నివాళులు అర్పించారు.

## నేడు రాష్ట్రానికి ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే మంగళవారం రాష్ట్రానికి వస్తున్నారు. ఎఐసిసి అధ్యక్షుడు అయ్యాక తొలిసారిగా హైదరాబాద్‌కు వస్తున్నారు. మంగళవారం సాయంత్రం 4 గంట లకు హైదరాబాద్‌లో భారత్ జోడోయాత్రలో రాహుల్‌గాంధీతోపాటు ఖర్గే పా ల్గొంటున్నారు. అదేవిధంగా సాయంత్రం నెక్లెస్‌రోడ్డులో జరిగే భారత్ జోడో యాత్ర కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొంటారని పార్టీవర్గాలు వెల్లడించాయి.

## స్వదేశీ జాగరణ్‌మంచ్ తెలంగాణ ప్రాంత ప్రచార ప్రముఖ్‌గా కేశవ్‌సోనీ

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ ప్రాంత ప్రచార ప్రముఖ్‌గా ఎబివిపి పూర్వ కార్యకర్త కేశవ్ సోనిని రాష్ట్ర కన్వినర్ ఎం.హరీష్ బాబు, సౌత్ జోన్ కోకన్వీనర్ ప్రొ.ఎస్.లింగమూర్తి, ప్రాంత సంఘటన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌ల సమక్షంలో నియమించారు. గతంలో ఏబివిపిలో హైదరాబాద్ విభా గ టెక్నికల్ సెల్ కన్వీనర్‌గా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడుగా క్రియాశీలకంగా పనిచేసి, రైట్ థింకర్స్ ఫోరం కన్వీనర్‌గా, బెంగుళూరులోని కన్నడ రాష్ట్ర తెలంగాణ అసోసి యేషన్ అధి కార ప్రతినిధిగా పనిచేశారు. జాతీయ భావాలు కలిగిన కేశం సోని విద్యార్థి దశ నుంచి సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. సోని నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



సింగపూర్‌కు వైడ్‌బాడీ విమాన సర్వీసును ప్రారంభిస్తున్న ప్రతినిధులు

## హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు వైడ్‌బాడీ విమానసర్వీసు ప్రారంభం

**శంషాబాద్, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు లిమిటెడ్ నుంచి హైదరాబాద్-సింగపూర్ సెక్టార్ మధ్య ఎ-350-900 వైడ్‌బాడీ విమానసర్వీసు సోమవారం తెల్లవారుజామున ప్రారంభమైంది. సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ప్రారంభ వైడ్-బాడీ సర్వీస్ ఎస్‌క్యూ 523 సోమవారం తెల్లవారుజామున హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి రాత్రి 11:20 గంటలకు బయలుదేరివెళ్లింది. ఎయిర్‌పోర్టు అధికారులు, సింగపూర్ ఎయిర్‌లైన్స్ అధికారులు, ఇతర భాగస్వాములు సమక్షంలో మొదటి వైడ్-బాడీ విమాన సర్వీసును ప్రారంభించారు. సింగపూర్ ఎయిర్ లైన్స్ హైదరాబాద్-సింగపూర్ మధ్య ప్రతి గురు, శుక్ర, శని ఆదివారాల్లో ఎ-350 సర్వీసును నడుపుతుంది. మిగిలిన రోజుల్లో బి-737-8 నారో బాడీ సేవలు కొనసాగుతాయి వైడ్ బాడీ ఎ-350-900లో ఎత్తయిన సీలింగ్ పెద్ద కిటికీలు ఎక్స్‌ట్రా వైడ్ కారణంగా ఎక్కువ స్థలం, సౌకర్యం ఉంటుంది. అలాగే దీని లైటింగ్‌ను కూడా జెటాలాగ్‌ను తగ్గించేలా రూపొందించారు. దక్షిణ, మధ్య భారతదేశ ప్రయాణికులకు అత్యంత ఇష్టమైన గమ్యస్థానాలలో సింగపూర్ ఒకటి. అంతర్జాతీయ ప్రయాణాల పట్ల క్రమంగా పెరుగుతున్న ఆసక్తి కారణంగా హైదరాబాద్ నుండి అంతర్జాతీయ ప్రయాణికుల రద్దీ పెరి గింది. ఈ నూతన బాడీసర్వీసు హైదరాబాద్-సింగపూర్ ఆపైనున్న దేశాల్లోని పర్యాటక ప్రదేశాలను సందర్శించే అవకాశాన్ని కల్పిస్తుంది. సింగపూర్‌ను దాటి ఆస్ట్రేలియా వంటి గమ్యస్థానాలకు ప్రయాణించే ప్రయాణికులకు ఇప్పు డు హైదరాబాద్ నుండే ఆధునాతన ఎ-350 విమానం సేవలు పొందవచ్చు. ఆస్ట్రేలియాకు వెళ్లే అంతర్జాతీయ పర్యాటకుల్లో భారతీయ పర్యాటకులే అత్య ధికం. భారత-ఆస్ట్రేలియా మధ్య రాకపోకలు క్రమంగా పెరుగుతున్నాయి. భారతదేశ ఆర్థిక వ్యూహ్యం ప్రకారం 2035 నాటికి యేటా 70 మిలియన్లకు పైగా భారతీయులు విదేశాలకు ప్రయాణిస్తారు.

## సింగరేణిలో అవినీతికి తావు లేదు

- విజిలెన్స్ వారోత్సవాల్లో జిఎం సూర్యనారాయణ

**హైదరాబాద్, అక్టోబరు 31, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో అవినీతికి ఏ మాత్రం తావు లేదని ఆ సంస్థ జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్) కె సూర్యనారాయణ స్పష్టం చేశారు. ఇందుకు సంస్థలో పటిష్టమైన నియమ నిబంధనలు, పద్ధతులను అమలు చేస్తున్నామని, వీటిని మరింత పటిష్టంగా అమలు చేసేందుకు ఉద్యోగులు తమ వంతు సహకారాన్ని అందివ్వాలని పిలుపునిచ్చారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు, జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది విజిలెన్స్ వారోత్సవాలను 'అవినీతిరహిత భారత దేశం-అభివృద్ధి చెందిన దేశం' అన్న నినాదంతో జరుపుకొంటున్నట్లు వెల్లడించారు. అవినీతి నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత స్థాయిలోను, పనిచేసే శాఖల్లోనూ కృషి చేస్తే దేశం అవినీతి రహిత, అభివృద్ధికర దేశంగా రూపుదిద్దుకుంటుందన్నారు. సింగరేణి ఆస్తుల పరిరక్షణలో ఉద్యోగుల సహకారం అవసరమన్నారు. అవినీతి, అక్రమాలకు అవకాశం లేకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసేందుకు సింగరేణి విజిలెన్స్ విభాగం కృషి చేస్తోందని చెప్పారు. ఈ విభాగాన్ని మరింత పరిపుష్టం చేసేందుకు రామగుండం రీజియన్‌లో కూడా విజిలెన్స్ అదనపు విభాగాన్ని కంపెనీ ఏర్పాటు చేసిందని తెలిపారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు పౌరుల సమగ్రత ప్రతిజ్ఞతను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ జీఎం ఎం సురేశ్, బొగ్గు గని అధికారుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జక్కం రమేశ్, ఎన్‌వి రాజశేఖర్‌రావు తదితరు పాల్గొన్నారు.

**వల్లభ్‌భాయ్ పటేల్‌కు ఘన నివాళి**

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా సోమవారం సింగరేణి భవన్‌లో జరిగిన మరో కార్యక్రమంలో జీఎం సూర్యనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్యా నంతరం భారత తొలి హోంమంత్రి, ఉపప్రధాని పటేల్ దేశంలోని దాదాపు 564 సంస్థానాలను విలీనం చేశారన్నారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర నిజాం పాలన నుండి విముక్తి అయి భారత్‌లో అంతర్భాగం కావడంలో ఆయన పాత్ర మరువ లేనిదని పేర్కొన్నారు. పటేల్‌కు ఘనంగా నివాళులర్పించిన అనంతరం జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సెక్యూరిటీ అధికారి సిహెచ్ శశిధం రాజు, చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ బి హన్మంతరావు, చీఫ్ ఆఫ్ పవర్ విశ్వనాధరాజు, ఎఎం ఎన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలో కాపులకు ఎంతో మేలు

## రాజమండ్రిలో వైఎస్సార్సీ కాపు నేతల సమావేశం

## చంద్రబాబు కాపులను దగా చేశారు

## జనసేన రాజకీయపార్టీ కాదు

## ధైర్యం ఉంటే సింగిల్‌గా పోటీ చేయాలని పవన్‌కు సవాల్



రాజమహేంద్రవరంలో సోమవారం వైఎస్సార్సీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశ దృశ్యం

**రాజమహేంద్రవరం, అక్టోబరు 31 (ప్రభాతవార్త బ్యూరో);** రాష్ట్రంలో అన్ని రంగాల్లోనూ కాపులకు ప్రాధాన్యతనిచ్చి రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయం చేసింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని వైఎస్సార్‌సీపీ కాపు నేతలు అన్నారు. చంద్రబాబుకంటే కాపులకు జగన్ నేతృత్వంలోని ప్రభుత్వం లక్ష రెట్లు మేలు చేసిందన్నారు. గడచిన మూడేళ్ల కాలంలో కాపులకు రూ.27 వేల కోట్లు ప్రభుత్వం కేటాయించిందని, గతంలో వైఎస్సార్ ప్రభుత్వం ఒక్కటే కాపులకు మేలు చేసిందని, కాపులను చంద్రబాబు దగా చేశారని విమర్శించారు. రాజమహేంద్రవరంలో సోమవారం వైఎస్సార్సీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, మంత్రలు బొత్సా సత్యనారాయణ, అంబటి రాంబాబు, దాడిశెట్టి రాజా, మాజీ మంత్రి కురసాల కన్నబాబు మీడియాతో మాట్లాడారు. మంజీరా కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ సమా వేశంలో సుమారు రెండు గంటల పాటు నేతలు చర్చించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కాపు ఎమ్మెల్యేలపై జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాన్ వ్యాఖ్యలను ఈసంరద్భంగా ఖండించారు. జనసేన పార్టీ అసలు రాజకీయ పార్టీనే కాదని, దానికి ఒక విధానం లేదన్నారు. అది కేవలం సెలబ్రిటీ పార్టీ అని, తమకు కేవలం పది సీట్లు ఇవ్వాలని కోరుతున్న పవన్ పార్టీని ఎవరికో తాకట్టు పెట్టినట్లేనన్నారు. పవన్‌ను తిట్టేందుకు తామంతా సమావేశం పెట్టుకోలేదని, అయన్ను మేము తిట్టలేదు, నా కొడకా అనలేదు, చెప్పు చూపలేదని మాకు సభ్యత, సంస్కారంఉందని ఎద్దేవా చేశారు. స్వశక్తితోఎదిగామన్న వైఎస్సార్సీ నేతలు పవన్‌కల్యాన్ తీరుపై మాత్రం విమర్శలు ఎక్కుపెట్టారు. పవన్‌కల్యాన్ సింగిల్‌గా పోటీ చేస్తారా.. ధైర్యం ఉంటే చెప్పండి.. అంటూ సవాల్ విసిరారు..

**కాపులు సంతృప్తిగా ఉన్నారు.. బొత్సా..**

గత ప్రభుత్వాలన్నీ కాపులను కేవలం ఓటు బ్యాంకు గానే చూశాయని, కానీ కాపులను ఉపయోగించుకుని వారి అభ్యున్నతిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కానీ జగన్ పాలనలో కాపు సామాజిక వర్గానికి గౌరవం దక్కిందన్నారు. కాపు నేస్తం పథకం ద్వారా కాపు సామాజికవర్గ మహిళలకు రూ. రెండు వేల కోట్ల మేర ప్రయోజనం జరిగిందన్నారు. అందుకే కాపులు చాలా వరకు సంతృప్తికరంగా ఉన్నారన్నారు. తమ పార్టీలోని తమ సామాపజికవర్గానికి చెందిన నేతలను ఓ సెలబ్రిటీ పార్టీ నాయకుడు అసభ్యకరంగా మాట్లాడారని, వీటిని ఖండిస్తున్నానన్నారు. కాపు సామాజిక వర్గం కోసం మా ప్రభుత్వం ఏం చేసింది.. ఇంకా ఏం చేస్తే బాగుంటుందన్న అంశంపై చర్చించామని, ఒకకార్యచరణ రూపొందించుకన్నట్లు వెల్లడిం చారు. త్వరలోనే విజయవాడలో జరిగే సమావేశంలో మిగిలిన నామినేటెడ్ పదవులు పొందిన వారు, జడ్పీ ఛైర్మన్లు, మేయర్లుకూడా పాల్గొంటారని, త్వరలోనే విజయవాడలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తామని, తేదీని కూడా ప్రకటిస్తామని బొత్సా తెలిపారు.

పవన్ కల్యాణ్ చంద్రబాబుతో అంటకాగుతూ గత ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించిన పాపన పోలేదని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ విమర్శించారు. ఈ రోజు పవన్ కల్యాన్ నిజస్వరూపం బయటపడిందని, చంద్రబాబుతో మళ్లీ కుమ్మక్కై విజయవాడలో పార్టీ సమావేశం నిర్వహించాడన్నారు. వైఎస్సార్సీ కాపు నాయకులపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధాకరమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. అదేవిధంగా మూడు పెళ్లిళ్లపై కూడా పవన్‌కల్యాన్ చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. కాపులంతా జగన్‌తోనే ఉండాలన్నారు.

టిడిపి పాలనలో కాపులను చంద్రబాబు అణచివేశారని, చంద్రబాబు నాయకత్వంలో ఉన్న టిడిపి కాపు వ్యతిరేక కార్యకలాపాలు చేసి కాపు వ్యతిరేక పార్టీగా వ్యవహరించిందని జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. దివంగత కాపు నేత వంగవీటి మోహనరంగా హత్య, రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి మోసం చేసిన పార్టీ టిడిపి అని, రిజర్వేషన్ల కోసం కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ఉద్యమం చేస్తే దాన్ని అణిచి వేయడం కోసం చంద్రబాబు అనుసరించిన విధానం, ముద్రగడపై పోలీసులతో చేయిచేసుకొనడం, వారి భార్యను తిట్టడం, వారి కుమారులు, కోడళ్లను వేధించడం మర్చిపోలేదన్నారు. అనాడు వైఎస్సార్ ప్రభుత్వంలోనూ. నేడు జగన్ ప్రభుత్వంలోనూ కాపులకు న్యాయం జరిగిందని, ఈప్రభుత్వాలు మాత్రమే కాపులకు పెద్దపీట వేశాయన్నారు. పవన్ కల్యాణ్ రాజకీయాలకు అనర్హుడుని, వైసీపీ కాపు నేతలపై పవన్ మాట్లాడిన తీరు అతని దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. వంగవీటి మోహనరంగా హత్యకు కారకుడైన చంద్రబాబును పవన్ కల్యాన్ కలిశారని, ఈ దుర్మార్గాన్ని కాపు సామాజిక వర్గం అంతా గుర్తించాలన్నారు. కాపు రిజర్వేషన్ల ఉద్యమంలో చాలా మందిపై అక్రమంగా కేసులు పెట్టారని, జగన్ సీఎం కాగానే వాటన్నిటినీ ఎత్తేశారని గుర్తు చేశారు. పవన్ కల్యాణ్ ముసుగు తొలగిపోయిందని, చంద్రబాబును ముఖ్యమంత్రినిచేయడంకోసమే పవన్ పనిచేస్తున్నారని అంబటి రాంబాబు విమర్శించారు.

# నాపై ఆరోపణలకు ఆధారాలు ఉంటే చూపించు

## కెసిఆర్‌కు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సవాల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్31:** తాను రూ.18వేల కోట్ల విలువ చేసే కాంట్రాక్టు పనుల కోసమే బిజెపిలో చేరానంటూ టిఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలపై మును గోడు బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పందించారు. ' కెసిఆర్.... నాపై ఆరోపణలకు ఆధారాలు ఉంటే చూపించు' అంటూ సవాల్ విసిరారు. తన కుటుంబం 36 ఏళ్లుగా వ్యాపార రంగంలో ఉందని రాజగోపాల్‌రెడ్డి వెల్లడించారు. ఇప్పుడు తన కుమారుడు కంపనీ వ్యవహారాలు చూసుకుంటున్నారని వివరించారు. కోల్ ఇండియా సంస్థలో తమ కంపెనీకి ఓ గ్లోబల్ కాంపిటీటివ్ టెండరు దక్కితే,దాన్ని వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. ఈ వ్యవహారానికి రాజకీయ రంగు పులిమారని ఆగ్రహం వ్యక్తం చేశారు.' నేను తప్పు చేశాననేందుకు వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేవు అని తెలిపారు. ఇక్కడ కెసిఆర్ నామినేషన్ పద్దతిలో ఎన్నో కాంట్రాక్టులను ధారాదత్తం చేయడం లేదా? అని ప్రశ్నించారు. మునుగోడు నియోజకవర్గం సహజంగానే కాంగ్రెస్‌కు అడ్డా అని రాజగోపాల్‌రెడ్డి వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలు తనను ఎంతగానో అభిమానిస్తారని, ఇప్పుడు తాను బిజెపిలో చేరడంతో తనను నమ్మే వాళ్లందరూ కూడా బిజెపి మద్దతుదారులుగా మారిపోతారని వివరించారు.

**కాంట్రాక్టుపై రాజగోపాల్‌రెడ్డి కుమారుడు సంకీర్త్‌రెడ్డి వివరణ**

రాజగోపాల్‌రెడ్డి కుమారుడు సుశీ ఇన్ ఫ్రా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సంకీర్త్ రెడ్డి సోమవారం సోషల్ మీడియా వేదికగా ఓ వివరణ ఇచ్చారు. తమకు దక్కిన కాంట్రాక్టుకు సంబంధించిన కాపీని కూడా జత చేశారు. నిజం ఎప్పటికైనా గెలుస్తుందంటూ ఆయన పేర్కొన్నారు. సంకీర్త్‌రెడ్డి పోస్ట్ ప్రకారం జార్ఖండ్‌లోని చంద్రగుప్త్ కోల్ మైన్ బొగ్గు గనుల తవ్వకానికి గ్లోబల్ టెండర్లను 2020 జూన్ 30న ఆహ్వానించింది. ఈ టెండర్‌కు స్పందించిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, అరబిందో, మహాలక్ష్మి, ట్రైడెంట్ కన్సార్టియం,మాంటెకార్లో లిమిటెడ్‌లు తమ బిడ్లను దాఖలు చేశాయి. వీటిలో ఆదానీ గ్రూప్ అతి తక్కువకు కోట్ చేసినా... ఈ ధరలు అమోదయోగ్యం కాదని సెంట్రల్ కోల్ ఫీల్డ్ లిమిటెడ్(సీసీఎల్) ఆ టెండర్లను రద్దు చేసింది. అయితే ఆదే పనికి 2021 ఫిబ్రవరి 30న సీసీఎల్ మరోమారు గ్లోబల్ టెండర్లను పిలుస్తూ పాత ప్రకటనను యథాతథంగా జారీ చేసింది. ఈ టెండర్ నోటీస్‌కు గతంలో బిడ్లను దాఖలు చేసిన ఆదానీ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్, మాంటెకార్లో లిమిటెడ్‌తో పాటు సుశీ ఇన్‌ఫ్రా కూడా బిడ్‌ను దాఖలు చేసింది. బిడ్లను తెరచిన సీసీఎల్ ఎల్1(అతి తక్కువ ధరను కోట్ చేసిన కంపెనీ)గా నిలిచిన సుశీ ఇన్ ఫ్రాను చర్యల కోసం ఆహ్వానించింది టెండర్ బిడ్‌లో టన్నుకు రూ.648 కోట్ చేసిన సుశీ ఇన్ ఫ్రా కేంద్రంతో జరిగిన చర్చల్లో మరింత తక్కువ ధర టన్నుకు రూ.538.29కే ఒప్పుకుంది. దీంతోనే సుశీ ఇన్ ఫ్రాకు ఈటెండర్ దక్కిందని సంకీర్త్‌రెడ్డి చెప్పారు.

**ఆ డబ్బుకు... నాకు సంబంధం లేదు:ఈసీకి రాజగోపాల్ సమాధానం**

ఈసీ ఇచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చానని మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నిక బిజెప అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. తన కుమారుడికి చెందిన సుశీ ఇన్‌ఫ్రాతో తనకు సంబంధం లేదని చెప్పారు. వివరాల్లోకి వెళితే... రూ.5కోట్ల 24లక్షల నగదుకు సంబంధించి ఆదివారం సాయంత్రం 4 గంటల లోగా సమాధానం చెప్పాలని రాజగోపాల్‌రెడ్డికి ఈసీ నోటీసు ఇచ్చింది. దీనిపై స్పందించిన ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆ డబ్బుకు తనకు ఎలాంటి సంబంధం లేదని ,ఇదంతా తనపై ప్రత్యర్థులు అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.


షార్జా నుండి వచ్చిన విమానానికి గన్నవరంలో నీళ్ళు చిమ్ముతూ స్వాగతం పలుకుతున్న దృశ్యం

# విజయవాడ -షార్జాల మధ్య విమాన సర్వీసు ప్రారంభం


**గన్నవరం, అక్టోబర్ 31, ప్రభాతవార్త :** విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి నేరుగా షార్జా వెళ్లేందుకు విమానసర్వీసు సోమవారం నుండి అందుబాటులోకి వచ్చింది. ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం ప్రతి శనివారం, సోమవారం సర్వీసులు నడువనున్నాయి. విమానసర్వీసులు ప్రారంభమైన తొలిరోజు షార్జా నుండి వచ్చిన విమానానికి గన్నవరం విమానాశ్రయంలో ఫైర్ ఇంజిన్‌లతో నీళ్ల చల్లుతూ స్వాగతం పలికారు. తొలిరోజు షర్జా నుండి 50మంది ప్రయాణికులు రాగా ఇక్కడి నుండి 122మంది షార్జా వెళ్లారు. ఈకార్యక్రమానికి హాజరైన విజయవాడ యంపి కేశినేని నాని, మచిలీపట్నం యంపి వల్లభనేని బాలశౌరిలు ప్రయాణికులకు బోర్డిర్ పాస్‌లు అందచేసారు. ఈసందర్బంగా బాలశౌరి మాట్లాడుతూ స్థానిక యంపిగానూ, ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అధారి టీ ఛైర్మన్‌గా అనేక సార్లు ఇక్కడి నుండి విదేశాలకు విమానసర్వీసులు కోసం ప్రయత్నాలు చేయగా తమ ప్రయత్నం ఫలించి ప్రస్తుతం షార్జా సర్వీసు ప్రారంభమైందన్నారు. త్వరలో థాయ్‌లాండ్, సింగపూర్, బ్యాంకాక్‌కు గన్నవరం నుండి విమనసర్వీసుల కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. విజయవాడ యంపి కేశినేని నాని మాట్లాడుతూ 2014 సంవత్సరానికి ముందు గన్నవరం విమానాశ్రయం బస్టాండ్ కంటే హీనంగా ఉండేదని, చంద్రబాబునాయుడు సియం అయిన తరువాత దీని రూపురేఖలే మారిపోయిన సంగతి గుర్తు చేసారు. విమానాశ్రయ విస్తరణ కోసం ఈప్రాంత రైతులను ఒప్పించి 1200 ఎకరాల భూమిని సేకరించినట్లు చెప్పారు. ఈవిమానాశ్రయం అభివృద్దిలో తమ పార్టీ చేసిన కృషి ఎనలేదని, అలాగే అప్పటి విమానయానశాఖా మంత్రి అశోక్‌గజపతిరాజు ఈవిమానాశ్రయం అభివృద్దికి కృషిచేసారని వివరించారు.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెరగనున్న వేతనాలు

## మూలవేతనం రూ.26వేలకు పెరిగే ఛాన్స్

**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ఉద్యోగులకు నాలుగుశాతం డిఎను పెంచింది. ఉద్యోగులకు డిఎ పెరిగినపుడు పింఛన్‌దార్లకు కరువు ఉపశమనం కూడాపెరుగుతుంది. 41.85 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69.76 లక్షలమంది పింఛన్‌దార్లకు డిఎ, డిఆర్ లభిస్తుంది. ఆ ప్రకారమే వేతనాలు పింఛన్లు వస్తాయి. 2022 జులైకి సంబంధించిన డిఎ పెంచారు. మళ్లీ 2023 జనవరిలోనే డిఎ పెంపు ఉంటుంది. అయితే ఉద్యోగులకు మరో శుభవార్త వస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 2.57గా ఉన్న ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను 3.68 చేయాలని చాలాకాలంగా డిమాండ్‌చేస్తున్నారు. ఉద్యోగసంఘాలనుంచి తరచూ వినిపిస్తున్న డిమాండ్ ఇది. పెండింగ్‌లో ఉన్న ఈ డిమాండ్‌పై కేంద్రప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అంచనా. కేంద్ర ప్రభుత్వం ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను పెంచితే ప్రభుత్వరంగంలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ జీతంపెరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు చివరిసారిగా 2016లో ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను పెంచిన సంగతి తెలిసిందే. ఇపుడు ఉద్యోగుల బేసిక్ వేతనం ఆరువేలుగా ఉంటే 18వేలరూపాయలకు పెంచారు. ఆరేళ్లక్రితం ఈ పెంపు అమలయింది.

ఇపుడు అందుతున్న సమాచారం ప్రకారం కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది ప్రారంభంలోప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్‌సమయంలోనే ఈనిర్ణయం తీసుకుంటుందని అంచనా. మరోసారి ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌పెంచితే ఉద్యోగులకు వేతనం పెరుగుతుంది. అపుడు మూల వేతనం రూ.26వేల



వరకూ ఉంటుందని తెలుస్తోంది. ప్రస్తుతం 18వేల రూపాయలున్న బేసిక్ వేతనానికి ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 2.57 గుణిస్తే రూ.46, 260కి వేతనం పెరుగుతుంది. ఒకవేళ ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌పెరిగితే అప్పటి బేసిక్ వేతనం రూ.26వేల ప్రకారం 3.68 రెట్లు లెక్కిస్తే రూ. 95,680గా వేతనం అందుతుంది. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం రైల్వే ఉద్యోగుల ఉత్పత్తి అనుసం ధానిత బోనస్‌ను ఆమోదించింది.

2021:2022 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉత్పత్తి అనుసంధానిత బోనస్‌ఃు ప్రకటించింది. రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్‌ఃు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే.

అదేదామాషాలో ఇపుడు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను పెంచడం ద్వారా వేతనాలను కూడా పెంచుతుందని అంచనా.

# కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ ప్రపంచస్థాయి అభివృద్ధికి బాటలు వేసింది

## టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తెలంగాణ సమాజానికి బహిరంగ లేఖ

**హైదరాబాద్, అక్టోబరు 31 ప్రభాతవార్త:** కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ ప్రపంచ స్థాయి నగరంగా ఎదిగిన జ్ఞాపకాలు మనముందు ఉన్నాయని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం దేశంలో ఉన్న ప్రస్తుత పరిస్థితుల నేపథ్యం, రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు సంబంధించిన పలు అంశాలపై తెలంగాణ సమాజానికి రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ రాసారు. నగర సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకుంటూ అభివృద్ధికి బాటలు వేసింది కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర అక్టోబరు 23న తెలంగాణలో ప్రవేశించిందన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన యాత్రకు అడుగడుగునా ఘనస్వాగతం పలుకుతున్నారన్నారు. నవంబరు 1న చారిత్రక మహానగరమైన హైదరాబాద్‌లోకి ప్రవేశింస్తుదని అన్నారు. చార్మినార్ నుంచి మధ్యాహ్నం 3గంటలకు ప్రారంభమై సాయంత్రం 5గంటలకు నెక్లెస్ రోడ్డుకు చేరుకుంటుందన్నారు. సాయంత్రం బహిరంగ సభ ఉంటుందన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు వస్తారని ఆశిస్తున్నానని, ఈ దేశం కోసం రాహుల్‌తో కలిసి కదం తొక్కుతారని విశ్వసిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

# పథకాల పేరుమార్పు సహించం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

**చీరాల, అక్టోబరు 31, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను పేరుమార్చి రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా ప్రచారం చేసుకోవడాన్ని భారతీయ జనతాపార్టీ తీవ్రంగా పరిగణిస్తుందనీ అంతే తీవ్రంగా ఇటువంటి చర్యలను ఖండిస్తున్నామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పేర్కొన్నారు. సోమవారం చీరాల ఆర్యవైశ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని నిశతంగా గమనిసు_న్నట్లుగా తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉండా అమరావతికి మద్దతు తెలిపి ఇప్పుడు అధికారంలోకి రాగానే మూడు రాజధానుల అంశాన్ని తెరమీదకు తీసుకురావడం సమంజసం కాదన్నారు. పాదయాత్రచేస్తున్న రైతులను ఇబ్బందుల పాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అలానే ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల నమోదు అంశంలో ఉన్న అవకతవకలు కూడా వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్యక్రమంలో అరవపల్లి కుమార్, వెంకటరమణ, హేమంత్‌కుమార్, భరణీరావు, మల్లిఖార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

వేరే కార్యక్రమంలో చీరాల కారంచేడు రైల్వే గేటు సెంటర్‌లోని వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద వెయస్సార్‌సిపి రాష్ట్ర నాయకులు కొండ్రు బాబ్జి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అభినందనలు తెలుపుతూ కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేసారు. కార్యక్రమంలో


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

తలకాయల సుధీర్, సల్లూరి అనిల్, బి. వెంకట్రావ్, రత్నం, రాంబాబు, బి.అనిల్, చారి, ప్రేమ్‌కుమార్, రత్నబాబు, నాని, రాము, కృపారావు, జె.యం.జె యూత్ సభ్యులు పాల్గొన్నారు. అలానే చీరాల గడియారస్థంభం సెంటర్లో, ఆర్.అండ్‌బి అతిధి గృహంలో, మున్సిపల్ కౌన్సిలర్లు ఇంకా అనేక ప్రాంతాలలో వేడుకలు నిర్వహించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేసారు.

# టిటిడి లగేజీ వ్యాన్ డ్రైవర్ గుండెపోటుతో మృతి

**తిరుమల,అక్టోబర్ 31ప్రభాతవార్తప్రతినిధి:** భక్తుల లగేజీలను తిరుమలలో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 1,2ల నుంచి లగేజీ కేంద్రానికి చేరవేసే వాహనం డ్రైవర్ అమరేంద్రకుమార్ (45)గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం ఉదయం ఈ విషాద సంఘటన జరిగింది. తీవ్రమైన పనిభారంతోనే ఒత్తిడికి గురై ప్రాణాలు కోల్పోయాడనే తోటి డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. దేశవిదేశాల నుంచి తిరుమలకు కాలినడకన వచ్చే భక్తు లతోబాటు తిరు మలకు చేరుకున్న భక్తులు తమ తమ లగేజీలను ఆయా ప్రాంతాల్లోని లగేజీభద్రపరిచే కౌంటర్లలో డిపాజిట్ చేస్తారు.ఈ మొత్తం లగేజీలను వాహనంద్వారా తిరుమలలోని కామన్ లగేజీ కేంద్రానికి తరలిస్తారు. ఇందుకు టిటిడి వాహనాలను వినియోగిస్తుంది. ఈ వాహనాలకు డ్రైవర్లుగా సొసైటీ క్రింద తీసుకుని విధులు నిర్వర్తించేలా చూస్తుంది. రవాణావిభాగం క్రింద ఇలా లగేజీ వాహనాలు, రవాణా,ఉద్యానవనం, అటవీశాఖ, ఉచిత బస్సులు(ధర్మరధాలు), అంబులెన్స్‌లు, ఆటోమొబైల్‌క్లినిక్ వాహనాలకు సొసైటీ క్రింద డ్రైవర్లను నియమించుకుని సేవలందుకుంటుంది. ఇలా లగేజీ వాహనాలకు నలుగురు డ్రైవర్లు తిరుమలలో విధులు నిర్వహిస్తున్నారు. తిరుపతి జిల్లా పుత్తూరుకు సమీపంలోని తడుకు గ్రామానికి చెందిన అమరేంద్రకుమార్ ఆదివారం ఉదయం లగేజీవాహనంలో విధులు నిర్వహించేందుకు వచ్చాడు. ఆదివారం సాయంత్రం కొద్దిగా ఛాతీలో నొప్పి అని తెలియడంతో తోటి సిబ్బందికి, సంబంధిత పై అధికారులకు తెలిపాడు .అయితే ప్రత్యామ్నాయం డ్రైవర్ లేకపోవడంతో అతనే వాహనాన్ని నడిపే పరిస్థితి ఎదురైంది. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి ఛాతీలో తీవ్రమైన నొప్పిరావడంతో అశ్వనీకి ,అపోలా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచాడు. దీంతో తోటి డ్రైవర్లు , కన్నీటి పర్యంతమయ్యారు. సొసైటీకి చెందిన డ్రైవర్ మృతితో విషాదం అలముకుంది. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు తోటి డ్రైవర్ మృతితో ఉచిత బస్సులు(ధర్మరథాలు) నడపలేక ఎక్కడివక్కడ ఆగిపోయాయి. డ్రైవర్లు సంతాపంతో విధులుకు దూరమయ్యారు. అయితే సొసైటీ క్రింద పనిచేస్తున్న కార్మికులకు తగిన ఆరోగ్యభద్రత, తగినన్ని సదుపాయాలు టిటిడి అందుబాటులో ఉంచలేదనేది ఆరోపణలు. డ్రైవర్ మృతి విషయం తెలియగానే కుటుంబసభ్యులు తీవ్రంగా విలపించారు.

# టిఎన్‌జిఓ నాయకులపై చర్యలు తీసుకోవాలంటూ ఎన్నికల సంఘానికి బిజెపి ఫిర్యాదు

**హైదరాబాద్, అక్టోబరు 31 ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా టిఎన్‌జిఒ నాయకులు నిబంధనలు ఉల్లంఘించారని వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల అధికారికి బిజెపి నేతలు ఫిర్యాదు చేశారు. రాష్ట్ర బిజెపి కార్యదర్శి డా.ఎస్.ప్రకాష్‌రెడ్డి, అధికార ప్రతినిధి రచనారెడ్డిల బృందం సోమవారం బుద్ధభవన్‌లో ఎన్నికల అధికారిని కలిసి ఫిర్యాదు చేశారు. ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా టిఎన్‌జిఒ అధ్యక్షులు రాజేందర్, సెక్రటరీ శ్రవణ్‌లు నిబంధనలు ఉల్లంఘించారన్నారు. నల్గొండ జిల్లా టిఎన్‌జిఒ భవన్‌లో టిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి నిబంధనలు ఉల్లంఘించి సమావేశం ఏర్పాటు చేసారన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలు ఉల్లంఘించిన నేపథ్యంలో వారిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారిని కోరారు.

# కృష్ణాజలాల తాత్కాలిక సరఫరాకు గుత్తేదార్ నాసిరకం పనులు

**ఎ కొండూరు, అక్టోబరు 31, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో కిడ్నీ' ప్రభావిత 15 గిరిజన తండాల్లో ట్యాంకర్ల ద్వారా కృష్ణజలాలను సింటెక్ ట్యాంక్‌లలో నింపి, ఆ నీటిని ట్యాపుల ద్వారా గిరిజనులు తాగునీటికి వినియోగించటానికి తాత్కాలికంగా రూ.5కోట్లు ప్రభుత్వం విడుదల చేయగా గుత్తేదార్ ఆయా తండాల్లో సింటెక్ ట్యాంకులను అమర్చడానికి నాసిరకం పాత సిమెంట్ వరలపై సిన్‌టెక్ ట్యాంక్‌లను ఏర్పాటు చేయడం, ఆ ట్యాంక్‌లకు అమర్చిన ట్యాపుల నుండి నీరు సరిగా రాకపోవడంతో బిందెల్లో పట్టుకోవడానికి గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తుందని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ మండలానికి కృష్ణాజలాలు పైప్‌లైన్ ద్వారా సరఫరా చేయడానికి రూ.38కోట్లు నిధులు మంజూరు చేయాల్సి ఉండగా, ప్రస్తుతం తాత్కాలికంగా మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం కుదప గ్రామంలోని కృష్ణాజలాల సంప్ నుండి ఈ నీటిని ట్రాక్టర్లకు ట్యాంకర్లు అమర్చి ఆ నీటిని ఆయా తండా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సిన్‌టెక్స్ ట్యాంకుల్లో నింపి ఆ నీటిని గిరిజనులు తాగునీటికి వినియోగించుకోవాల్సి ఉండటంతో ఆ ట్యాంకుల వద్ద కింద బేషన్, దిమ్మలు సరిగా లేకపోవడం వాటిపై ఆర్‌డబ్ల్యుఎస్ఎఇ పర్యవేక్షణ లేకపోవడం రూ.5 కోట్ల నిధులతో తాత్కాలిక పనులు నిర్వహిస్తున్న గుత్తేదార్ నాసిరకం పనులు చేపట్టి తమకు తీరని అన్యాయం చేశాడని, ఇకనైనా ఈ గుత్తేదార్‌ఏ చర్యలు తీసుకొని, ఈ తాత్కాలిక కృష్ణాజలాల సరఫరా అన్ని తండాలకు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకొని ఆదుకోవాలని గిరిజనులు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాష్ట్రంలో తాజా కేసులు-69

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్31:**రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి.సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 69 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,204పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 7330మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,79,28,393 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,35,572మంది కోలుకోగా (99.45శాతం) సోమవారం 43 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 521కు చేరింది. సోమవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 40 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో0,భద్రాద్రి కొత్తగూడెంలో0,జగిత్యాలల0, జనగామ్‌లో0, జయశంకర్ భూపాలపల్లిలో0,జోగులాంబ గద్వాలలో0,కామారెడ్డిలో0, కరీంనగర్‌లో1, ఖమ్మంలో0,కొమురంభీమ్ ఆసిఫాబాద్‌లో0, మహబూబ్‌నగర్‌లో0, మహబూబాబాద్‌లో0,మంచిర్యాలలో6, మెదక్‌లో3,మేడ్చల్ మల్కాజిగిరిలో2,ములుగులో0,నాగర్‌కర్నూలులో0, నల్లగొండలో0, నారాయణ్‌పేటలో1,నిర్మల్‌లో0,నిజామాబాద్‌లో0,పెద్దవల్లిలో1, రాజన్నసిరిసిల్లలో0,రంగారెడ్డిలో3, సంగారెడ్డిలో0, సిద్దిపేటలో1, సూర్యపేటలో1, వికారాబాద్‌లో3,వనపర్తిలో1,వరంగల్ రూరల్‌లో0, హన్మకొండలో4,యాదాద్రి భువనగిరిలో2 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# పలమనేరు ఎమ్మెల్యే అక్రమాల నుండి న్యాయం చేయండి

**శాంతిపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త:** పలమనేరు ఎమ్మెల్యే వెంకటగౌడ నుంచి తనకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి న్యాయం చేయాలని కోలారు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి జనార్థన నాయుడు పేర్కొన్నారు. సోమవారం ఆయన శాంతిపురంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను ప్రస్తుతం వ్యాపార రీత్యా శాంతిపురంలో ఉన్నానన్నారు. తనకు పలమనేరు సమీపంలోని కొలమాసనపల్లి వద్దగల మాదిగ బండ సమీపంలో శ్రీవెంకటేశ్వర స్టోన్ క్రషర్ ఫ్యాక్టరీ ఉందన్నారు. దాన్ని తాను ఇతరుల వద్ద కొనుగోలు చేశానన్నారు. దానికి సంబంధించి ప్రభుత్వ బకాయిలను లక్షలు కట్టి క్లియర్ చేశానన్నారు. అనంతరం తాను రెండు నెలలు కూడా ఫ్యాక్టరీని నడపలేదని, పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అక్రమంగా ప్రస్తుతం ఫ్యాక్టరీని కబ్జా చేసుకుని నడుపుతున్నారన్నారు. అంతకుముందు తాను ఫ్యాక్టరీ నడిపిస్తే మైనింగ్ ఎడి సాయిరాం సింగ్ తన వద్దకు వచ్చి ఎమ్మెల్యేతో మాట్లాడి నడుపుకోవాలని సూచించారన్నారు. తాను అన్ని నిధులు చెల్లించి అనుమతులు పొందానన్నారు. ఫ్యాక్టరీ నిలుపుదల ఉత్తర్వులు ఉంటే ఇవ్వాలని అడిగితే ఇవ్వలేదన్నారు. చివరకు ఎమ్మెల్యేతోనే ఈవిషయంగా చర్చించినా ఫలితం లేకపోయిందని పోలీసులను అడ్డు పెట్టుకుని ఫ్యాక్టరీని , వాహనాలను తీసుకున్నారని 3-4కోట్ల దాకా నగదు చెల్లిస్తామని పేర్కొన్నారన్నారు. వాహనాల ఫైనాన్స్ క్లియర్ చేస్తామని చెప్పి తనకు ఇంతవరకు రూపాయి నగదు ఇవ్వలేదన్నారు.

# సుధీర్ బాబు పాన్ఇండియా మూవీ 'హరోం హర'

నైట్రో స్టార్ సుధీర్‌బాబు 18వ చిత్రానికి యూత్‌ఫుల్‌ఎంటర్‌టైనర్ సెహరితో ఆకుట్టుకున్న టాలెంటెడ్ దర్శకుడు జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వం వహిస్తున్నారు.. తన రెండోసినిమా కోసం భారీ కాన్వాస్‌తో కూడిన కాన్సెప్ట్‌ను ఎంచుకున్నారు దర్శకుడు.. ఎస్ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్.జి నాయుడు ఈచిత్రాన్ని నిర్మించబోతున్నారు.. అక్టోబర్ 31న మాస్



సంభవం అని ఇటీవల ప్రకటించిన నిర్మాతలు బిగ్ అప్‌డేట్‌తో వచ్చారు. ఈచిత్రానికి హరోం హర.. అనే పవర్‌ఫుల్ టైటిల్‌నులాక్ చేశారు.. ది రివోల్ట్ అనే ట్యాగ్ లైన్ కూడ ఉంది. టైటిల్ ఆధ్యాత్మికంగా ఉన్నప్పటికీ , ట్యాగ్‌లైన్ కథలోని ప్రతీకార కోణాన్ని తెలియజేస్తోంది. చిత్తూరు జిల్లా కుప్పంలో 1989 నాటికథ ఇది. సుబ్రహ్మణ్య స్వామి ఆలయం, జగదాంబ టాకీస్, రైల్వేస్టేషన్ వంటి ప్రసిద్ధ ప్రదేశాలు వీడియోలో చూపించారు. ఈవీడియోమునుపెన్నడూలేని విధంగా ఉంది. మాస్ అవతార్‌లో సుధీర్‌బాబు కన్పించారు. ఈసినిమా కోసం ఆయన కంప్లీట్‌గా మేకోవర్ అయ్యారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందించారు. హరోం హర తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో పాన్ ఇండియా మూవీగా విడుదల కానుంది.. ఈచిత్రాన్ని సంబంధించిన మరిన్నివివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

## 'మయూఖి' ఫస్ట్‌లుక్ విడుదల

టిఐఎం గ్లోబల్ ఫిల్మ్స్ సమర్పణలో నంద కిశోర్.డి. టెరెన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం మయూఖి. ఈచిత్రంపోస్టర్‌ను సోమవారం ప్రసాద్ ల్యాబ్స్‌లోవిడుదల చేశారు.. ఈ కార్యక్రమంలో డీజే టిల్లు దర్శకుడు విమల్‌కృష్ణ, రచయిత డార్లింగ్ స్వామి పాల్గొన్నారు. ఏఎల్ నితిన్‌కుమార్ దర్శకత్వం



వహించిన మయూఖి చిత్రం డల్లాస్ ఘర్షణలో అనే సబ్‌టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మేనకోడలి కోసంమేనమామ చేసేసాహసాలు , గ్యాంగ్ వార్స్ నేపథ్యంలో ఆద్యంతం థ్రిల్లింగ్‌గా సాగిపోయే ఈచిత్రం షూటింగ్ మొత్తం అమెరికాలోనే జరుపుకుంది.. అమెరికాలో స్థిరపడ్డ వందమందికి పైగా భారతీయులు, అమెరికన్ల నుంచి ఎంపికచేసిన సరికొత్త నటీనటులకు శిక్షణ నిచ్చి నితిన్‌కుమార్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈ యాక్షన్, అడ్వెంచర్ మూవీఅమెరికాలో నిర్మించినా తెలుగువారి అభిరుచికి అనుగుణంగా ఉంటుంది. ఇది కచ్చితంగా ప్రేక్షకులకు కనువిందుచేస్తుందన్నారు. త్వరలో విడుదలకు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

**కర్ణాటక సీనియర్ పొలిటీషియన్ జమీర్ అహ్మద్ కుమారుడు జైద్ ఖాన్, జయతీర్థ దర్శకత్వం వహించిన పాన్ఇండియా ప్రాజెక్టు 'బనారస్'తో సినీరంగ ప్రవేశం చేస్తున్నారు.. బనారస్ సిటీ (వారణాసి) నేపథ్యంలో సాగే ఆహ్లాదకరమైన ప్రేమకథగా ఈచిత్రం రూపొందుతోంది.. ఈచిత్రంలో సోనాల్ మొంటెరో హీరోయిన్‌గా నటిస్తోంది.. ఎస్‌కె ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తిలకరాజ్ బల్లాల్ ఈచిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు.. నాంది సతీష్ వర్మ ఈచిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో విడుదలచేస్తున్నారు. భారీస్థాయిలో తెరకెక్కిన బనారస్ నవంబర్ 4న విడుదల కానుంది.. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా హీరోయిన్ సోనాల్ మొంటెరోతో ఇంటర్వ్యూ విశేషాలు...**



## నాదృష్టి సౌత్ పైనే

**'బనారస్' విడుదలకు ఇంకా నాలుగు రోజులే ఉంది. ఎలా అన్పిస్తోంది?**

ఎక్సయిట్‌మెంట్, నెర్వస్నెస్, రెండూ ఉన్నాయి.. ఇది నామొదటి పాన్ఇండియా మూవీ. అన్నిపరిశ్రమలకు ఈసినిమాతో పరిచయం కావటం ఎక్సయిటింగ్ అదే సమయంలో నెర్వస్‌గా కూడ ఉంది.. ప్రేక్షకులు తప్పకుండా బనారస్ చిత్రాన్ని ఇష్టపడతారనే నమ్మకం ఉంది.

**పాన్ఇండియాకు మీరు కొత్త..**

**ప్రమోషన్స్‌లో ఎలాంటి స్పందన వచ్చింది?**

కన్నడలో ఎనిమిది సినిమాలు చేశాను.. మిగతాచోట్ల నేను కొత్తే. హిందీ, తెలుగు పరిశ్రమల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది.. ట్రైలర్, సాంగ్స్ ప్రేక్షకులకు నచ్చాయి.. ప్రేక్షకులు ఇచ్చిన ప్రేమను మా నమ్మకాన్ని పెంచింది.

**ట్రైలర్‌లో టైం ట్రావెల్ , ప్రేమకథ కన్పించాయి.. ఇంతకీ బనారస్ జోనర్ ఏంటి?**

టైం ట్రావెల్ కథలోచిన భాగం మాత్రమే.. లవ్‌స్టోరీ, థ్రిల్, సస్పెన్స్, సైన్స్‌ఫిక్షన్ ఇలా అన్ని వైవిధ్యమైన ఎలిమెంట్స్ ఉన్న చిత్రమిది.. ప్రేక్షకులకు విజువల్ ట్రీట్‌గా ఉంటుంది. బనారస్‌ను అద్భుతంగా చూపించాం.. కంటెంట్ పరంగా చాలా స్ట్రాంగ్‌గా ఉంటుంది.. అసాధారణమైన స్క్రిప్టు ఇది.. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుంది.

**బనారస్‌లో మీ పాత్ర ప్రాధాన్యత ఎలా ఉంటుంది?**

జయతీర్థ గారి సినిమాల్లో హీరోయిన్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది.. ఇందులో కూడ నా పాత్రచాలా కీలకమైంది.. ఇందులో ధని అనే పాత్రలోకన్పిస్తా.. నా పాత్రచుట్టూనే కథ తిరుగుతుంది.. హీరోకి ఎంత ప్రాధాన్యత ఉంటుందో హీరోయిన్ కూడ అంతే ప్రాధాన్యత ఉన్న కథ ఇది..

**కాంతార.. లాంటి విజయం తర్వాత కన్నడ నుంచి వస్తున్న చిత్రం బనారస్.. ఎలా అన్పిస్తోంది?**

కాంతార విషయంలో నేను చాలా ఆనందంగా, గర్వంగా ఉన్నాను. మా ప్రాంతానికి చెందిన ఒక గొప్ప కథనిచెప్పారు.. అయితే బనారస్ పూర్తిగా భిన్నంగా ఉండే సినిమా.. రెండు జోనర్స్ వేరు.. కాంతారని ఇష్టపడి నట్టే బనారస్‌నుకూడ ప్రేమిస్తారనే నమ్మకం ఉంది.

**మీకు హిందీలో కూడ అవకాశలు వచ్చాయి కదా.. చేయకపోవటానికి కారణం?**

నా దృష్టి సౌత్‌పైనేఉంది..తలులో నా కెరీర్ ప్రారంభించాను.. కన్నడ పరిశ్రమలోకి అడుగుపెట్టినపుడు నేనేవరో ఇక్కడవారికి తెలుసు.. నాకంటూ ఒక పేరు వచ్చింది.. వేరే పరిశ్రమలోకి డైరెక్టుగా జంప్ చేసేయటం ఇష్టం ఉండదు.. అందులోనూ సౌత్ సినిమాలు బాలీవుడ్ కంటే అద్భుతంగా ఉంటున్నాయి.. ప్రత్యేకంగా బాలీవుడ్‌కి వెళ్లాల్సిన అవసరం ఏముంది. తెలుగులో రాబర్ట్ సినిమాలో ఒక క్యామియో చేశా..తెలుగు సినిమాలు చేయాలనే ఆసక్తి ఉంది.

**తెలుగుసినిమాలు చూస్తారా? తెలుగు పరిశ్రమలోనచ్చిన అంశం ఏంటి?**

తెలుగు భాష అర్థమవుతోంది.. రామోజీ ఫిల్మ్‌సిటీలోనే నా సినిమాలు షూటింగ్‌జరుపుకుంటాయి.. చక్కటి నటన కనబరిస్తే తెలుగు ప్రేక్షకులు ఎంతగానో అభిమానిస్తారు. సీతారామం, ఆర్ఆర్ఆర్, పుష్ప సినిమాలు తెలుగులోనే చూశా.. విజయ్ దేవరకొండ అంటే ఇష్టం.

**జైద్ ఖాన్‌తో పనిచేయటం ఎలా అన్పించింది?**


జైద్ పొలిటికల్ నేపథ్యం నుంచి వచ్చారు.. ఆయన ఎలా ఉంటారోఅన్పించేంది .అయితే జైద్ నా ఆలోచనలు తప్పని నిరూపించారు. జైద్ వండర్‌ఫుల్ వర్సన్.. మంచి పెర్ఫార్మర్. చాలా సపోర్ట్‌చేస్తారు..ట్రైలర్ చూస్తేచాలా అనుభవం ఉన్న నటుడిలానే కన్పిస్తారు.. తప్పితే కొత్త నటుడనే భావన రాదు..

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**

మూడు కన్నడ సినిమాలు చేస్తున్నా.. అలాగే సరోజినీ నాయుడు బయోపిక్ చేస్తున్నా.. ఇది పాన్ఇండియా సినిమాగా రాబోతోంది.

# ప్రేక్షకులకు మరిన్ని మంచి సినిమాలు అందివ్వాలి: బాలకృష్ణ

ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో అల్లు శిరీష్, అను ఇమ్మాన్యుయేల్ జంటగా రాబోతున్నచిత్రం ఊర్వశివో రాక్షసివో.. .. ఈచి త్రానికి రాకేష్ శశి దర్శకత్వం వహిస్తున్నారు. జిఎ2 పిక్చర్స్ ధీరజ్ మొగిలినేని నిర్మించిన చిత్రమిది.. అనూప్ రూబెన్స్, అచ్చు రాజమణి సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రానికి విజయ్.ఎం సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం నుంచి విడుదలైన టీజర్, సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది.. నవంబర్ 4న ఈచిత్రంప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌నుఘనంగా నిర్వహించారు.. నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ వేడుకలో దర్శకులుసాయి రాజేష్, చందు మొండేటి, వశిష్ట, వెంకటేష్, పరశురామ్, మారుతి, నిర్మాత జెమిని కిరణ్, ఎస్‌కెన్ తదితరులు పాల్గొన్నారు. అల్లు శిరీష్ అడిగిన ప్రశ్నలకు బాలకృష్ణగారు లైవ్‌లో ఆన్సర్ ఇవ్వటం అందరినీ ఆకట్టుకుంది.. బాలకృష్ణ ట్రైలర్‌ను విడుదల చేసిన అనంతరం అల్లు అరవింద్ అందించిన ఊర్వశివో రాక్షసివో.. బిగ్ టికెట్‌ను బాలకృష్ణ విడుదల చేశారు.. ఈసందర్భంగా నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, ఇక్కడకు వచ్చిన దర్శకులు అందరూ ఇపుడున్న ట్రెండ్‌కు తగ్గట్టు మంచి కంటెంట్ ఉన్న సినిమాలు తీస్తూ, వారిని వారే ఆవిష్కరించుకుంటూ కొత్త ఒరవడిని సృష్టిస్తున్నారని అన్నారు.. అల్లు ఫ్యామిలీతో మాకు ఎంతో సత్సంబందాలు ఉన్నాయన్నారు. అలాగే అల్లు రామలింగయ్య గారితో కొన్ని సినిమాల్లో నటించే అవకాశం కూడ దక్కిందన్నారు.. యాక్టింగ్ పరంగా నన్ను మంచిన వాడు లేడనే గర్వం ఉండకూడదని అన్నారు. అలా లేనందుకే వారు ఎన్నో సినిమాలు చేశారని అన్నారు.. అల్లు అరవింద్‌గారు గీతాఆర్ట్స్‌ను స్థాపించి పెద్ద స్థాయికి తీసుకువచ్చారన్నారు. దీనికోసం తను చాలా కష్టపడ్డారన్నారు. ఆయన అసోసియేషన్‌లో నేను చేసిన అన్‌స్టాపబుబల్ మంచి సక్సెస్ అయ్యిందన్నారు. అది ఎందుకు చేయాల్సి వచ్చిందో కూడ వివరించటం జరిగిందన్నారు.. ప్రస్తుతం



యూత్ అభిరుచులుమారుతున్నాయన్నారు. సహజీవనం, ఎఫైర్స్ అనేవి నడుస్తున్నాయన్నారు. ఇలాంటి సమయంలో ప్రేక్షకులకు మంచిసినిమాలు అందించేలా దర్శక, నిర్మాతలు కృషిచేయాలన్నారు. ఈసినిమాకు అచ్చు మంచి సంగీతం ఇచ్చారని, అనూప్ పాడిన పాట బాగుందన్నారు. దర్శకుడు తీసిన విధానం, బాగుందన్నారు.. టైటిల్ చూస్తుంటేనే కలర్‌ఫుల్‌గా రొమాంటిక్ కన్పిస్తోందన్నారు.. అందుకే ప్రేమికుల రోజుఫిబ్రవరి 14 అయితే దాన్ని నవంబర్ 4కు మారాచల్సి వస్తుందేమో అన్పించిందన్నారు. నాకు ఇలాంటి చిత్రాల్లో నటించాలని ఉంటుందని కాకపోతే నా అభిమానులు, ప్రేక్షకులకు నచ్చనిది వాళ్లపై బలవంతంగా రుద్దాలనుకోను అన్నారు. ఈచిత్రం అందరికీ పెద్ద విజయం సాధించాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు. చిత్ర సమర్పకుడు అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఈ స్క్రిప్టును ఇచ్చిన భరద్వాజగారికి థాంక్స్ అన్నారు.. అలాగే దర్శకుడు రాకేష్ చేసిన సినిమా అడకపోయినా మేం నమ్మి భరద్వాజగారు ఇచ్చిన స్క్రిప్టును ఇచ్చానన్నారు.. అయితే తను మా నమ్మకాన్నినిలబెడుతూ బాగా తీశాడన్నారు. భరద్వాజగారు ఈసినిమాను చూసి బాగుందని చెప్పటం హ్యాపీగా ఉందన్నారు. జూబ్లీహిల్స్ కుర్రాడిని మిడిల్ క్లాస్ కుర్రాడుగా చూపించామని, తను కూడ ఛాలెంజ్‌గా తీసుకుని నటించాడని అన్నారు.. ప్రస్తుతం యూత్ ఫేస్ చేస్తున్న ప్రాబ్లమ్స్‌ను ఈసినిమాలో చూపించటం జరిగిందన్నారు. యూత్ అందరికీ కచ్చితంగా నచ్చుతుందన్నారు.. బన్నీవాసు ఈసినిమా ముందుకు రాకుండా వెనుక ఉండి వర్క్‌చేశాడన్నారు.. శిరీష్,అనూ ఇద్దరూ బాగా నటించారన్నారు.. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ, చిత్ర దర్శకుడు రాకేష్ శశి, చిత్ర హీరో అల్లు శిరీష్, చిత్ర హీరోయిన్ అనూఇమ్మాన్యుయేల్, ప్రముఖ దర్శకులు మారుతి, చందు మొండేటి, వశిష్ట, వెంకట్ మహా, చిత్రసంగీత దర్శకుడు అచ్చు రాజమణి, నటుడు సునీల్, దర్శకుడు పరశురామ్, లిరిక్ రైటర్ పూర్ణాచారి తదితరులు మాట్లాడారు.,




## మధ్యతరగతి ప్రేమకథ ట్విస్టులు.. 'అమ్మాయిలు అర్థం కారు'


అవార్డు సినిమాల దర్శకుడిగా నరసింహ నందికి ఓ ప్రత్యేకత ఉంది.. 1940లోఒకగ్రామం. కమలతో నాప్రయాణం.. జాతీయ రహదారి వంటి సామాజిక ఇతివృత్తాంతంతో అనే సినిమాలను ఆయన రూపొదించారు..తాజాగా ఆయన దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'అమ్మాయిలు అర్థంకారు'..అల్లం శ్రీకాంత్, ప్రశాంత్, కమల్, మీరావలి హీరోలుగా సాయిదివ్య ప్రియాంక, స్వాతి, శ్రావణి హీరోయిన్లుగా నటించారు.. శ్రీలక్ష్మి నరసింహ సినిమాపతాకంపై నందిరెడ్డి విజయలక్ష్మి రెడ్డి, కర్ర వెంకట సుబ్బయ్య నిర్మిస్తున్నారు.. ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది.. ప్రస్తుతం రీరికార్డింగ్ జరుపుకుంటోంది.. ఈసందర్భంగాసినిమా ఫస్ట్‌లుక్‌ను హైదరాబాద్ ఫిలిం



ఛాంబర్‌లోవిడుదలచేశారు. తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి టి.ప్రసన్న కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈసందర భంగా ఆయనమాట్లాడుతూ ఈచిత్రం మంచి విజయంసాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. చిత్ర దర్శకుడు నరిసంహ నంది మాట్లాడుతూ, ఇంత వరకు తాను తీసినచిత్రాలకు భిన్నంగా మరో కొత్తకోణంలో ఈచిత్రం ఉంటుందన్నారు. నాలుగు జంల ప్రేమకథలో ఏర్పడే మలుపులు, భావోద్వేగాలతో నవరసభరితంగా ఈసినిమా ఉంటుందన్నారు. నిజజీవితానికి దగ్గరగా, మధ్యతరగతి జీవితాల్లో డబ్బు ఎలాంటి పాత్ర పోషిస్తుంది దాని వల్ల జీవితాలు ఎలా తారుమారు అవుతాయో అన్న అంశాన్ని ఇందులో చర్చించామన్నారు. కొలకలూరి రవిబాబు, మురళి, గనన్, వీరభద్రం, శంకర్ మహంతి, మల్లేష్, మండల విజయ భాస్కర్, జబర్దస్త్ ఫణి తదితరులు ఇతర పాత్రల్లో నటించారు.

## ఓ తండ్రి తీర్పు... ప్రారంభం

తల్లిదండ్రులకు పిల్లలకు మధ్య పెరుగుతున్న ఎడబాటు, తరిగిపోతున్న ప్రేమల ఇతివృత్తంగా రూపొందుతున్నసినిమా ఓతండ్రి తీర్పు... సమర్పకులు లయన ఆరిగపూడి, విజయ్‌కుమార్ జన్మదినం సందర్భంగా ఈసినిమా హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది.. ఏవీకే ఫిలిమ్స్ బ్యానర్‌పై లయన్ శ్రీరామ్ దత్తి నిర్మిస్తునన ఈచిత్రాన్ని ప్రతాప్ భీమవరపు దర్శకత్వం వహిస్తుండగా, రాజేందర్ రాజు కాంచనపల్లి వర్యవేక్షిస్తున్నారు.. నటీనటులపై చిత్రీకరించిన ముహూర్తపు ,సన్నివేశానికి ప్రముఖ నిర్మాత దామోదర్‌ప్రసాద్ క్లాప్ ఇచ్చారు.. ప్రముఖ సంగీత దర ర్శకులు కోటి కెమెరా స్విచ్చాన్ చేశారు. తెలుగుఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు బసిరెడ్డి గౌరవ దర్శకత్వం వహించారు.



నిర్మాతలు తుమ్మలపల్లి రామసత్యనారాయణ , రమేష్ చెప్పాల స్క్రిప్టు అందించారు.. అనంతర సమర్పకులు అరిగపూడి విజయ్‌కుమార్ మాట్లాడారు. తల్లిదండ్రులు, పిల్లల మధ్య బంధాలు ఎలా ఉండాలో ఎలా ఉండకూడదోతెలియజెప్పే సందేశాత్మక కథనమే ఈచిత్రమన్నారు.. మంచి మెసేజ్‌తో సినిమా నిర్మించటానికి ముందుకు వచ్చిన నిర్మాత, యూనిట్‌కు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలోనిర్మాత శ్రీరామ్ దత్తి, దర్శకుడు ప్రతాప్ భీమవరపు, పర్యవేక్షకుడు రాజేందర్‌రాజు కాంచనపల్లి, తదితరులు మాట్లాడారు.

## ఎల్ఎస్అండ్ ఎస్ నుంచి 'లచ్చమమ్మో..' వీడియో సాంగ్

సంతోష్ శోభన్, ఫరియా అబ్దుల్లా , మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లోరాబోతున్నచిత్రం లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్.. అముక్త క్రియేషన్స్, నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈచిత్రం నుంచి లచ్చమమ్మోవీడియో సాంగ్‌ను తాజాగా విడుదలచేశారు. ఇప్పటికే



విడుదలైన ఈచిత్రం టీజర్, ట్రైలర్, పాటలకుమంచి స్పందన వచ్చింది. సినిమాపై అంచనాలను పెంచేశా యి.. తాజాగా ఈ వీడియో సాంగ్ ను మేకర్స్ విడుదల చేశా రు. ప్రవీణ్ లక్కరాజు ఈపాటను ట్రెండీ ఫోక్ సాంగ్‌గా కంపోజ్ చేసిన విధా నం ఆకట్టుకుంది.. గోరేటి వెంకన్న ఈపాటకు సాహిత్యం అందించారు. రామ్ మిరియాల తనదైన వాయిస్‌తో మెస్మరైజ్ చేశారు. సంతోష్ శోభన్, ఫరియా అబ్దుల్లా కెమిస్ట్రీ అలరిస్తోంది.. పాటలో కలర్‌ఫుల్ అండ్ ప్లజంట్‌బీచ్ విజువల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.. ఈచిత్రా నికిప్రవీణ్ లక్కరాజు సంగీతం అందిస్తు న్నారు.. నవంబర్ 4న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఇలా చేస్తే.. నీరు అమృతమే !



**కీరాదోస, పుదీనాతో..** ముందుగా మూడు కీరాదోస కాయల్ని, నాలుగు నిమ్మకాయల్ని తీసుకుని చక్రాల్లా కట్ చేసుకోవాలి. లీటరు నీటిలో ఈ ముక్కల్ని, కొన్ని తాజా పుదీనా ఆకుల్ని వేసి, రెండు గంటలపాటు ఫ్రిజ్‌లో పెట్టాలి. అనంతరం నీటిని వడకట్టుకుని తాగడం వల్ల క్రమంగా బరువు తగ్గడంతోపాటు అనేక ఆరోగ్య ప్రయోజనాల్ని కూడా సొంతం చేసుకోవచ్చు. ఈ నీరు శరీరంలోని మలినాల్ని, విషపదార్థాల్ని బయటికి పంపిస్తుంది. నిమ్మలోని ఆల్కలీన్ సమ్మేళనాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అలాగే పుదీనా జీర్ణశక్తిని మెరుగుపరిస్తే.. కీరాదోస చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**పండ్లతో...** నిమ్మ, ద్రాక్ష, యాపిల్, కివీ, అనాస.. వంటి పండ్లతో తయారు చేసిన పానీయం కూడా బరువు తగ్గడంలో ఎంతగానో



తోడ్పడుతుంది. ఒక గ్లాస్ నీటిలో కొన్ని పండ్ల ముక్కల్ని వేయాలి. ఈ మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో కొన్ని గంటలపాటు ఉంచాలి. ఆ తర్వాత మిశ్రమాన్ని వడకట్టుకొనైనా తీసుకోవచ్చు. లేదంటే ముందు పండ్లు తిని ఆ నీరైనా తాగచ్చు. ఈ పండ్లలో ఎక్కువ మొత్తంలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఎంజైమ్‌లు శరీరంలోని విషతుల్యాలను తొలగించడంలో సహాయపడతాయి. అంతేకాదు.. జీవక్రియల్ని వేగవంతంచేసి శరీరంలోని మలినాల్ని అతి వేగంగా బయటికి పంపించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. అలాగే వీటిలోని విటమిన్ 'సి' రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

**దాల్చినచెక్కతో..** ఒక గ్లాస్ నీటిలో కొన్ని యాపిల్, దాల్చినచెక్క, ముక్కల్ని వేసి.. ఈ మిశ్రమాన్ని గంటపాటు ఫ్రిజ్‌లో ఉంచాలి. మరీ రుచిగా కావాలనుకున్న వారు యాపిల్, దాల్చిన చెక్క ముక్కల్ని కాస్త ఎక్కువగా కూడా కలుపుకోవచ్చు. ఈ పానీయంలో క్యాలరీ అసలే ఉండవు. కాబట్టి కూల్‌డ్రింక్ బదులు దీన్ని తీసుకోవచ్చు. దీనివల్ల త్వరగా బరువు తగ్గడంతో పాటు శరీరంలోని విషతుల్యాలు కూడా బయటికి వెళ్లిపోతాయి. అలాగే శరీరంలోని జీవక్రియల్ని వేగవంతం



చేయడంలోనూ ఈ నీళ్లు కీలకపాత్ర పోషిస్తాయి.

**కలబందతో...** కప్పు నీటిలో, రెండు చెంచాల చొప్పున నిమ్మరసం, కలబంద గుజ్జు తీసుకుని మిశ్రమంలా తయారుచేసుకోవాలి. మరింత బాగా కలవాలంటే మిక్సీ కూడా పట్టుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల శరీరంలోని అలసట వెంటనే దూరమవడంతో పాటు జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుంది. ఫలితంగా బరువూ తగ్గచ్చు.

**చెరుకుతో...** రెండు లీటర్ల నీటిలో.. అనాస, చెరకు, ముక్కల్ని వేసి రెండు గంటలపాటు ఫ్రిజ్‌లో ఉంచాలి. ఆ తర్వాత వడకట్టుకొని తాగితే మంచి ఫలితం ఉంటుంది. చెరకు వేయడం వల్ల ఈ పానీయం రుచిగా ఉండడంతో పాటు.. శరీరంలోని విషతుల్యాలు కూడా సులభంగా బయటికి పంపిస్తుంది. ముఖ్యంగా అనాస ముక్కలు శరీరంలోని ఫ్రీరాడికల్స్‌ని తొలగించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. చెరకు ఆలసటను దూరం చేసి తక్షణ శక్తిని అందిస్తుంది. అలాగే చెరకులోని విటమిన్లు, ఖనిజాలు.. రొమ్ము క్యాన్సర్, ఇతర ఆరోగ్య సమస్యల్ని దూరం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

**కొవ్వు కరగడానికి...**

శరీరంలో నీటి నిల్వను పెంచి తద్వారా అనవసర కొవ్వుల్ని కరిగించడంలో యాపిల్ సైడర్ వెనగర్‌తో తయారుచేసిన పానీయం



కూడా బాగా ఉపయోగపడుతుంది. ఇందుకోసం గ్లాసు నీటలో కొద్దగా యాపిల్ సైడర్ వెనగర్ వేసి బాగా కలిపి తీసుకోవాలి. చల్లగా కావాలనుకునే వారు అందులో కొన్ని ఐస్ క్యూబ్స్ వేసుకోవచ్చు. ఈ మిశ్రమం అజీర్తి సమస్యను దూరం చేసి తద్వారా బరువను అదుపులో ఉంచుతుంది. ❑

# వేతన వ్యత్యాసం తొలగింది..



ఎకానమీ క్లాసుల్లో ప్రయాణం, అరకొరగా జరిగే మ్యాచ్‌లు, టెస్ట్ మ్యాచుల్లోనూ రోజులు-గంటలు కుదింపు, శక్తి సామర్థ్యాలను తక్కువగా అంచనా వేస్తూ గ్రౌండ్ వైశాల్యం తగ్గించడం, రోజువారీ అలవెన్సులు-మ్యాచ్ ఫీజుల్లోనూ పురుషులకు దరిదాపుల్లో కూడా లేనంత వ్యత్యాసం.. ఐదు దశాబ్దాల భారత మహిళల క్రికెట్‌లో అడుగడుగునా అసామనతలే స్వాగతం పలికాయి. కానీ గత కొన్నేళ్లుగా ఈ సమీకరణాలు మారుతున్నాయి. పురుషులతో సమానంగా బిజినెస్ క్లాస్ ప్రయాణాలు, మ్యాచ్‌ల సంఖ్యలో గణనీయమైన పెరుగుదల, ప్రత్యక్షంగా పరోక్షంగా పెరిగిన ప్రేక్షకాదరణ, వచ్చే ఏడాది నుంచిమహిళా ఐపిఎల్ ప్రారంభ సంకేతాలు. వెరసి మహిళల క్రికెట్ మహర్దశ వైపు అడుగులేసో ఒదనడానికి ఇంతకంటే ప్రత్యక్ష ఉదాహరణలు ఇంకేం కావాలి. తాజాగా ఆ జాబితాలో మరో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది.

ప్రతిభ, ప్రేక్షకాదరణ.. వంటి అంశాల్లో పురుష క్రికెటర్లకు సరిసమానంగా రాణిస్తోన్న మన మహిళల జట్టును వేతన వ్యత్యాసంతో చిన్నబుచ్చడమెందుకనుకుందో ఏమో బిసిసిఐ.. ఈ విషయంలో తాజాగా చారిత్రక నిర్ణయానికి తెరతీసింది. మ్యాచ్ ఫీజు, వార్షిక వేతనాన్ని పురుష క్రికెటర్లతో సమానంగా మహిళలకూ అందించనున్నట్లు ప్రకటించింది. ఇదంతా మహిళా క్రికెటర్ల ప్రతిభ, పట్టుదల, అంకితభావం వల్లే సిద్ధించిందంటున్నారు క్రీడా విశ్లేషకులు, ఈ నేపథ్యంలో ఉనికే ప్రశ్నార్థకంగా మారిన మహిళల క్రికెట్ పురుషులతో సమానంగా ఎదిగిన తీరును ఒక్కసారి నెమరువేసుకుందాం..

**అసమానలను ఆత్మవిశ్వాసంతో ఎదర్కొని..**

క్రికెట్ అంటే జెంటిల్మెన్ గేమ్'.. 2017 మహిళల ప్రపంచకప్ ఫైనల్‌కు ముందు వరకు చాలామంది ఈ ఆటను పురుషుల ఆటగానే భావించేవారు. ఆదరించేవారు. ఆట విషయంలో వారికి దక్కే కర్యాలు, సౌలభ్యాలు, జీతభత్యాలు.. ఇలా అన్ని విషయాల్లోనూ ఆది నుంచి చాలా వ్యత్యాసం ఉండేది. అయినా 'మనకూ ఓ రోజొస్తుందన్న' ఆత్మ విశ్వాసంతో తమ ప్రదర్శనను అంతకంతకూ పెంచుకుంటూ పోయారే తప్ప ఎక్కడా వెనక్కి తగ్గలేదు మన అమ్మాయిలు. గుర్తింపు లేని దశ నుంచి బలమైన జట్టుగా మారడానికి దయానా ఎదుల్జీ, శాంతా రంగస్వామి, అంజుమ్ చోప్రా, మమతా మబేన్. వంటి నాటి క్రికెటర్ల దగ్గర్నుంచి మిథాలీ రాజ్, జులన్ గోస్వామి.. వంటి నేటి తరం సారథుల దాకా ప్రతి ఒక్కరి కృషి అనిర్వచనీయం! ఇలా వారి పట్టు దల, కృషి ఫలితం గానే గత కొన్నేళ్లుగా మహిళల క్రికెట్‌పై ఉన్న అసమానతలు ఒక్కొక్కటిగా తొలగి పోతున్నాయని చెప్పచ్చు.

**ఆదరణ అమాంతం పెంచేసిన మ్యాచ్ అది !**.....ఇక 2017 ప్రపంచకప్ ఫైనల్‌లో తృటిలో టైటిల్ చేజారినా తమ అద్భుతమైన ఆటతీరుతో కోట్లాది మంది భారతీయుల మనసు గెలుచుకుంది మిథాలీ సేన. అప్పట్నుంచే అమ్మాయిల ఆటను ప్రత్యక్షంగా స్టేడియంకు వెళ్లి వీక్షించే అభిమానుల సంఖ్య అమాంతం పెరిగిందని చెప్పచ్చు. అంతేనా.. ఈ మ్యాచ్‌తోనే మహిళల మ్యాచ్‌లకు టీఆర్‌పి రేటింగ్ కూడా భారీగా పెరిగిపోయింది. ఐసిసి గణాంకాల ప్రకారం.. 2013 మహిళల ప్రపంచకప్‌తో పోల్చితే 2017 ప్రపంచకప్‌తో పోల్చితే 2017 ప్రపంచకప్ టోర్నీని అదనంగా 300 శాతం మంది వీక్షించారంటేనే మహిళల క్రికెట్‌కు అభిమాన గణం ఎంతలా పెరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఇక నాటి నుండి నేటి దాకా మ్యాచ్‌ల సంఖ్య, ప్రతిభ, విజయాల విషయంలో పురుషుల జట్టుతో మహిళల జట్టు సరిసమానమైన ప్రదర్శన చేస్తోందని వారి విజయాలే నిరూపిస్తున్నాయి.

**వేతన 'సమానత్వం'...** 1973లో ఏర్పడిన 'భారత మహిళల క్రికెట్ అసోసియేషన్' ను 2006లో బిసిసిఐ విలీనం చేసుకున్న తర్వాత మహిళల జట్టుకు మహర్షశ మొదలైందని చెబుతుంటారు క్రికెట్ విశ్లేషకులు. ఇందుకు.. మ్యాచ్‌లు, విదేశీ పర్యటనలు పెరగడం.. అమ్మాయిలు తమ సత్తా చాటడానికి మరిన్ని అవకాశాలు దొరకడం, వాటిని సద్వినియోగం చేసుకోవడంలో 'విమెన్ ఇన్ బ్లూ' సక్సెసయ్యారని చెప్పచ్చు. ఇక 2017 ప్రపంచకప్‌కు ఇంగ్లండ్ వెళ్లేందుకు వారికి బిజినెస్ క్లాస్ ఫ్లైట్ ఏర్పాటుచేయడం, ఫైనల్ చేరిన నేపథ్యంలో జట్టుకు ప్రోత్సాహకాలు ప్రకటించడం.. ఇవన్నీ మహిళా-పురుష క్రికెటర్ల మధ్య ఉన్న అంత రాలను క్రమంగా చెరేస్తూ వచ్చాయి. అలాగే పురుష ల ఐపిఎల్‌లాగే వచ్చే ఏడాది నుంచి మహిళల ఐపిఎల్ నిర్వహించను న్నట్లు ఇటీవలే బిసిసిఐ ప్రకటించిన విష యం తెలిసిందే! ఇలా ఇవన్నీ ఒకెత్తయితే.. ఇక ఇప్పుడు వీరి మధ్య ఉన్న వేతన వ్యత్యాసాన్ని తొలగించి.. ఇరువురికీ సమాన జీతభత్యాలు దక్కేలా చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది బిసిసిఐ. దీంతో ఆయా గ్రేడ్లు, మ్యాచ్‌లను బట్టి.. ఫీజు, ప్యాకేజీల విషయంలో ఇకపై పురుష క్రికెటర్లతో సమాన వేతనం అందుకోనున్నారు మన అమ్మాయిలు. 'కికెటో లింగ సమాన త్వానికి తెర తీసే క్రమంలోనే ఈ నిర్ణయం తీసుకున్న'ట్లు బిసిసిఐ సెక్రటరీ జైషా ట్వీట్ ద్వారా ఈ ప్రకటన చేశారు. ❑

# మన్నికగా ఉండాలంటే..



అమ్మాయిల ఆభరణాల్లో చాలా కాలం క్రితమే.. హ్యాండ్‌బ్యాగూ చేరిపోయింది. ఆఫీసుకైనా, పార్టీకైనా, పర్యటనకి వెళ్లినా అది వెంట ఉండాల్సిందే అయితే.. ఎంత ఖరీదుది కొన్నా.. దాన్ని సరిగా వాడకపోతే, ఆకృతిని కోల్పోతుంది. మన్నికా తగ్గుతుంది. మరేం చేయాలంటే..

- కనిపించిన వస్తువునల్లా బ్యాగులో వేసి నింపేయడం వల్ల సమయానికి ఒక్క వస్తువూ దొరకదు. పైగా అన్నీ కలిసిపోయి చిందరవందగా మారిపోతాయి. అందుకే వేటికవి విడిగా పెట్టుకంటే తీసుకునేటప్పుడు ఇబ్బంది ఉండదు. అందుకోసం జిప్‌లాక్ కవర్లను ఎంచుకోవచ్చు. అంటే ఉదాహరణకు చిల్లరకి ఓ చిన్న పర్సు మందులకు ఓ కవరూ ఇలా అన్నమాట.
- హ్యాండు బ్యాగుల్లో తేలికపాటి వస్తువులే పెట్టాలి. లేదంటే.. అవి ఆకృతి ఆరిపోయి త్వరగా పాడవుతాయి. చిరుతిళ్ల కవర్లనూ తెరిచి బ్యాగుల్లో పెట్టేస్తారు కొందరు. వీలైనంతవరకూ ఆహార పదార్థాలూ, మూతలు ఒలికే వాటికి రక్షణగా కవర్లు పెట్టడం మరిచిపోవద్దు. లేదంటే ఇతర వస్తవులూ పాడవుతాయి.
- ఇప్పుడు హ్యాండ్ బ్యాగులే.. ఎక్కువ అరలతో కొత్తగా వస్తున్నాయి. స్మార్ట్ రకాలూ ఉండనే ఉన్నాయి. ఇయర్‌పాడ్స్, ఇయర్‌ఫోన్స్ ఇతరత్రా కేబుళ్లూ, ఛార్జర్లు చుట్టేసుకోకుండా ఉండటానికి కేబుల్ ఆర్గనైజర్లు దొరుకుతున్నాయి. ఇలాంటివి ఎంచుకుంటే అవసరమైనప్పుడు వాడుకోవచ్చు లేదంటే కేబుల్‌ని చుట్టేయొచ్చు. ❑

# ఆకర్షణీయమైన కళ్లకు.. అలంకరణ



అందంగా కనిపించడానికి ముఖానికి వేసుకునే మేకప్ ఒక ఎత్తయితే, కళ్లను, అందంగా తీర్చిదిద్దగలగడం మరో ఎత్తు. ఈసారి ఈ మేకప్ మెలకువలు ప్రయత్నించి చూడండి.. మీ పని సులువుగా పూర్తవుతుంది అవేంటంటే..

- కళ్లను అందంగా కనిపించేలా చేయాలంటే.. ముందు కనుబొమల తీరు చక్కగా ఉండాలి. మీ ముఖాకృతికి తగ్గట్లు వాటిని కత్తిరించుకుంటే.. కళ్లను విశాలంగా కనిపించేలా చేస్తాయి.
- మేకప్‌కి ముందు.. మాయిశ్చరైజర్ తప్పనిసరిగా రాయాలి. అపైన ప్రైమర్ వాడటం అస్సలు మరిచిపోవద్దు.. కళ్లకింద కన్సీలర్ వాడితే.. ఎక్కడైనా నల్లటి వలయాలు ఉన్నా చర్మ రంగులో కలిసిపోతాయి. అలంకరణ చేయడం సులువవుతుంది.
- కంటి చుట్టూ న్యూడ్ కలర్ బేస్ రాసి, వేసుకున్న దుస్తుల రంగుని బట్టి కంటి పై భాగంలో రెండు మూడు రంగుల షేడ్స్‌ని రెప్పలకు వాడొచ్చు. కనుబొమల కింది చర్మంపై లేతరంగు మేకప్‌ని వేసి ఐలైనర్ గీస్తే.. కళ్లు, పెద్దగా ప్రకాశవంతంగా కనిపిస్తాయి.
- కనురెప్పలు పలుచగా ఉంటే ఫాల్స్ ఐలాషెస్ వాడొచ్చు. అలా వాడటం ఇష్టం లేకపోతే మస్కారా రాసి కర్లింగ్ చేసినా బాగుంటాయి. అయితే, మస్కారాని ఒకేసారి దట్టంగా రాయొద్దు. రెండు విడతలుగా రాస్తే.. సరైన ఆకృతిలో కనిపిస్తాయి. ❑

## చెలి చిట్కా



గోధుమపిండి, ఉప్పు ఒకే మోతాదులో తీసుకొని తగినంత వెనిగర్ చేర్చి మిశ్రమంలా తయారు చేయాలి. దీంతో రాగిపాత్రలు తోమితే కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# కోవా రవ్వ బర్ఫీ



**కావలసిన పదార్థాలు:**

బొంబాయి రవ్వ-అరకప్పు, పచ్చి కోవా - అరకప్పు, పాలు - అరకప్పు, పంచదార- అర కప్పు, యాలకులపొడి - అర టీస్పూన్, నెయ్యి-పావు కప్పు, కుంకుమ పువ్వు-చిటికెడు

**తయారీ విధానం:**

ముందుగా పాలు వేడి చేసుకోవాలి. రెండు స్పూన్ల వేడి పాలలో కుంకుమ పువ్వును నానబెట్టాలి. నెయ్యి వేడి చేయాలి. తర్వాత. అందులో రవ్వ వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించి తీసి పక్కన పెట్టాలి. అదే మూకుడులో కోవా, పాలు పోసి కోవా కరిగేంత వరకు కలబెట్టాలి. ఇందులో చక్కెర కూడా వేసికరిగేంత వరకు తిప్పాలి. ముందుగా వేయించిన పెట్టుకున్న రవ్వ, నానబెట్టిన కుంకుమ పువ్వు, యాలకుల పొడి జత ఏయాలి. ఈ మిశ్రమం దగ్గర పడేవరకు కలపాలి. మిశ్రమం అంచులు విడుస్తున్నప్పుడు స్టవ్ ఆఫ్ చేయాలి. నెయ్యి రాసిన పళ్లెంలో పోసుకుని.. తరిగిన డ్రైఫ్రూట్స్ కు వాటిపై చల్లి సిల్వర్ ఫాయిల్‌తో అలంకరించుకోవాలి. కొద్దిగా చల్లారకా ముక్కలుగా కట్ చేసుకోవాలి. ❑

# కార్తిక దీపం.. సర్వపాపహారణం..

దీపం మంగళకరమైంది. లక్ష్మీప్రదమైంది శుభం చేకూర్చుతుంది. ఏ శుభకార్యానికైన దీపం వెలిగించిన తర్వాతనే పూజ ప్రారంభిస్తాం. పూజా గృహంలో వెలిగే దీపాల వరసలు సర్వ శుభాలను అనుగ్రహిస్తాయి. అజ్ఞానాన్ని పారద్రోలే సాక్షాత్తు లక్ష్మీదేవి అని, దీపం వున్నా చోట జ్ఞాన సంపద ఉంటుందంటారు. అందుకే ప్రతిరోజు లక్ష్మీదేవిని భక్తి శ్రద్ధలతో పూజిస్తే సర్వ సంపదలు సిద్ధించి, సర్వ శుభాలు కలుగుతాయని నమ్ముతారు. కార్తిక మాసంలో వచ్చే పౌర్ణమి చాలా పవిత్రమైనది. ఆరోజున శివాలయాలలో దీపారాధన చేయడం వలన ముక్కోటి దేవతలను పూజించిన పుణ్యం కలుగుతుందని భక్తుల విశ్వాసం. ఈరోజున మహిళలు 365 వత్తులతో ప్రీతికరంగా దీపాలను వెలిగిస్తారు. దీపాల వరుస చూస్తుంటే ఎంతో రమ్యంగా, నేత్రపర్వంగా, హృదయానందకరంగా ఉంటుంది. చీకట్లను పారద్రోలే దీపం సకల దేవతాస్వరూపం. చెడు అనే చీకటిని పారద్రోలి, మంచి అనే వెలుగును నింపడమే దీపం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. విజయానికి ప్రతీకగా ప్రతి ఇంటా చీకటిని పారద్రోలి వెలుగులను నింపి, భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ మహాలక్ష్మిని ఆహ్వానిస్తా. దీపాల వరుస చూస్తుంటే ఎంతో రమ్యంగా, నేత్రపర్వంగా, హృదయానందకరంగా ఉంటుంది. చీకట్లను పారద్రోలే దీపం సకల దేవతా స్వరూపం. చెడు అనే చీకటిని పారద్రోలి, మంచి అనే వెలుగును నింపడమే దీపం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. విజయానికి ప్రతీతగా ప్రతిఇంటా చీకటిని పారద్రోలి వెలుగులను నింపి, భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ మహాలక్ష్మిని ఆహ్వానిస్తాం. దీపారాధన జరిగే ప్రదేశంలో మహాలక్ష్మి స్థిరనివాసం చేస్తుందని, దీపం లేని ఇల్లు కళావిహీనమై ధరిద్ర దేవతకు స్థానం అవుతుందని చెబుతారు. దీపారాధన లేకుండా దేవతారాధన చేయరు. దీపం ఆత్మ స్వరూపం, కార్తీక దీపం.. సర్వపాపహరణం.



- కాయల నాగ్రేంద

ఆధ్యాత్మికం

# మీ పిల్లల హోంవర్క్ మేం చేయిస్తాం..

పిల్లలు పాఠాలు నేర్చుకోవడంలో వెనుకబడితే ప్రత్యేక తరగతుల్లో చేర్పిస్తాం. ఒకవేళ అక్కడా అర్థం కావడం లేదంటే.. ట్యూషన్లు, పెట్టిస్తాం. మరి హోం వర్క్‌లూ, ప్రాజెక్టలూ, అసైన్‌మెంట్‌ల పరిస్థితో అని అడిగితే.. అమ్మో అది మాత్రం మాకు పెద్ద సమస్యే అనే తల్లిదండ్రులే ఎక్కువ. ఇక ఈ ఇబ్బంది మీకు అక్కర్లేదు, మేం అవన్నీ చేయిస్తా అంటున్నారు హోంవర్క్ ట్యూటర్లు. ఒక్కో సబ్జెక్టుకీ ఒక్కో ట్యూటర్ ఉండటం తెలిసిందే.. కానీ ఇలా హోంప్రాజెక్టు వర్కులూ చేయించే ట్యూటర్లు ఎవరో తెలుసుకుందాం.



వెకటి రోజుల్లో పిల్లల చదువులకు సంబంధించి ఉపాధ్యాయుల పాత్ర ఎక్కువగా, తల్లిదండ్రుల పాత్ర తక్కువగా ఉండేది. కానీ ఇప్పటి పరిస్థితి వేరు. మార్కులకూ, ర్యాంకులకూ ప్రాధాన్యం పెరగడంతో, ఇప్పుడు అందరూ తమ పిల్లలకు కెజి నుంచే ఐఐటి చదువులకు పునాదులు వేయాలనుకుంటూన్నరు. ఎంత కష్టమైనా సరే కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలల్లోనే చేర్పిస్తున్నారు. అయితే, ఇదంతా నాణానికి ఒకవైపు మాత్రమే. మరో వైపు బడికెళ్లిన పిల్లలు అక్కడ ఏం నేర్చుకుంటున్నారో తెలియదు కానీ.. ఇళ్లకు మాత్రం ప్రాజెక్టులంటూ.. వర్క్‌షీట్లంటూ బోలెడు హోం వర్క్‌ను వెంటతెస్తున్నారు. ఇక, స్కూళ్లేమో రోజుకో దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. దాంతో ఇవల్లల రైస్‌డే, రోజ్‌డే, మిల్క్‌డే, హ్యాండ్‌లూమ్ డే, గ్రాండ్‌పేరెంట్స్ డే.. అంటూ ప్రత్యేక దినోత్స వాలెన్నో జరిపే సైకుంటు న్నారు. టీచర్లేమో సంబరాలతో సరిపెట్టకుండా ఆయా అంశాల ప్రత్యేకతలూ తెలిపే వివిధ ప్రాజెక్టులను హోం వర్క్‌గా ఇచ్చేస్తున్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లోనూ.. సాదాసీతా చదువులు చదివిన కొందరు పేరెంట్స్ ఈ అసైన్‌మెంట్లను ఏదోలా పూర్తి చేయించాలనుకున్నా, సామర్థ్యం చాలక తంటాలు పడితే, ఉద్యోగస్తులైన తల్లిదండ్రులేమో ఇవన్నీ చేయించే తీరిక మాకెక్కడిది అని వాపోతున్నారు. పాఠాలైతే ఏదోలా చెప్పి చదివించొచ్చు. కానీ, రోజూ ఇలా చిన్నారులతో హోంవర్క్ చేయించడం మాత్రం కష్టమే. అందులోనూ కాస్త పెద్ద క్లాసు పిల్లలతో చేయంచడం మరింత ఇబ్బంది. ఆ హోంవర్క్‌లూ, ప్రాజెక్టులూ సరిగా చేయకపోతేనేమో మార్కులతో పాటు అవార్డులూ, రివార్డులూ కోల్పోవాల్సి రావొచ్చు. అందుకే తల్లిదండ్రులకు ఈ విషయంలో అంత దిగులు. ఈ ఇబ్బందులను గుర్తించిన బ్యూటర్ సంస్థలు. హోంవర్క్ చేయించేందుకు కూడా ఇప్పుడు ట్యూటర్లను ఇంటికి పంపిస్తున్నాయి. టీచరాన్, లెర్న్ పిక్, ఆర్బన్‌ప్రొ, సూపర్ ప్రొఫ్, హోం శిక్ష వంటి సంస్థలన్నీ ఈ తరహా సేవలు అందిస్తున్నవే. వీటిల్లో కొన్ని హోంవర్క్ చేయంచడంతోపాటు, ప్రాజెక్టులనూ, వర్క్‌షీట్లనూ కూడా సృజనాత్మకంగా నేర్చుకోగలగడంతోపాటు తల్లిదండ్రులకు ఎంతో శ్రమ తప్పుతోంది. అందుకే ఈ ట్యూటర్లకు రోజు రోజుకూ ఆదరణ పెరుగుతోంది. ❑

# పసికూన ఐర్లాండ్‌పై ఆస్ట్రేలియా విజయం



## 42 పరుగుల తేడాతో ఐర్లాండ్ ఓటమి

## మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఆరోన్‌ఫించ్

**సిడ్నీ:** కీలకమైన టి20 ప్రపంచకప్ మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై ఆస్ట్రేలియా విజయం సాధించింది. 42 పరుగుల తేడాతో గెలుపొందింది. 180 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్‌ను 18.1 ఓవర్లలో 137 పరుగులకే ఆలౌట్‌చేసింది. ఈ మ్యాచ్‌లో విజయంతో ఆసీస్ ఐదు పాయింట్లతో గ్రూప్‌వన్‌లో రెండోస్థానానికి పెరిగింది. సెమీస్ ఆశలు సజీవంచేసుకుంది. అయితే పసికూన అయినా ఐర్లాండ్ జట్టు ఆసీస్‌ను ఇబ్బందులుపెట్టింది. వికెట్‌కీపర్ టక్కర్ 48 బంతుల్లో తొమ్మిదిఫోర్లు ఒక సిక్స్‌కొట్టి 71 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఒకదశలో ఆసీస్‌కు చుక్కలు చూపించాడు. మరో ఎండ్‌లో క్రమంతప్పకుండా వికెట్లు పడుతున్నా ఒంటరిపోరుచేసి ఐర్లాండ్ శిబిరంలో ఆశలు రేకెత్తించాడు. చివరికి లిటిల్‌రనౌట్‌గా వెనుదిరగడంతో టక్కర్ అద్భుత ఇన్నింగ్స్‌కు తెరపడింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లనష్టానికి 179 పరుగులుచేసింది.

ఐర్లాండ్ బౌలర్లు కట్టు దిట్టంగా బౌలింగ్‌చేసి ఆరంభంలోనే ఆసీస్‌ను ఇబ్బందులకు గురిచేసారు. వార్నర్‌మూడు, మార్ష్2 వికెట్లను తీసి ఐర్లాండ్‌కు బ్రేక్ ఇచ్చాడు మెకార్తీ. మాక్స్‌వెల్ 13పరుగులతో సత్వరమే పెవిలియన్‌కు చేరాడు. ఈదశలో ఆరోన్‌ఫించ్ మార్కస్ స్టొయినస్‌లు ఆసీస్‌ను ఆదుకున్నారు. ముఖ్యంగా ఫించ్ 44 బంతుల్లో ఐదుఫోర్లుమూడు సిక్సులతో 63 పరుగులుచేసి చెలరేగాడు. ఒకదశలో స్కోరుబోర్డు 200 దాటుందునుకున్నా చివరిలో ఐర్లాండ్ బౌలర్లు మళ్లీ కట్టడిచేసారు. నాలుగో వికెట్‌కు 70 పరుగుల భాగస్వామ్యం అందించిన ఫించ్, స్టొయినస్‌ను వెంటవెంటనే ఔట్‌చేసారు. దీనితో 290 ఓవర్లకు ఆసీస్ 179 పరుగులు చేసింది. ఐర్లాండ్ బౌలర్లలో మెకార్తి మూడు వికెట్లు జాష్ లిటిల్ రెండు వికెట్లుతీసారు. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో టక్కర్ తర్వాత రెండో అత్యధిక పరు గులు 14 మాత్రమే చేసారు. డెలనీ 14 పరుగులు, స్టిర్లింగ్ 11 పరుగులు, మార్క్ అడైర్ 11పరుగులు, కెప్టెన్ ఆండ్రూ బాల్‌బెర్నీ ఆరుపరుగులుచేసి వెనుదిరిగారు. టక్కర్‌కు ఏఒక్కరు సహకరించినా మ్యాచ్ ఫలితం మరోలా ఉంటుందని నెటిజన్లు పోస్టులు పెట్టారు. ఆసీస్‌బౌలర్లలో కమిన్స్ మాక్స్‌వెల్, మిచెల్‌స్టార్క్, ఆడంజంపా రెండు వికెట్లు చొప్పున తస్తే స్టొయినిస్ ఒక వికెట్‌తీసాడు. 63 పరుగులు చేసి ఆసీస్ విజయంలో కీలకంగామారిన ఆరోన్‌ఫించ్ ప్లేయర్‌ఆఫ్‌దిమ్యాచ్‌గా నిలిచాడు.

## ప్రపంచకప్ నుంచి ఇంటిముఖంవైపు పాకిస్థాన్

### బైబై పాక్ అంటూ భారత్ నెటిజన్ల ప్రతీకారం




**పెర్త్:** దక్షిణాఫ్రికా చేతిలో భారత్ ఓటమి పాకిస్థాన్ సెమీస్ అవకాశాలపై ప్రభావంచూపించింది. పాక్‌కు టెక్నికల్‌గా ఇప్పటికీ సెమీస్‌చేరే అవకాశం ఉన్నప్పటికీ ఆజట్టు టాప్‌ఫోర్‌లో నిలవడం దాదాపుకష్టమే. చివరి రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా భారత్ దక్షిణాఫ్రికా జట్లు చిత్తుగా ఓడితే తప్పితే పాకిస్థాన్ సెమీస్‌చేరలేదు. సెమీస్‌రేసులో దక్షిణాఫ్రికా ముందంజలో ఉంటే భారత్ తర్వాత స్థానంలో ఉంది. మనజట్టు ఓడితే ఎప్పుడూ విమర్శిస్తూ లేదంటే బాధపడే ఫ్యాన్స్ సఫారీల చేతిలోఓటమిని మాత్రం వేడుకచేస్తున్నారు. కారణం పాక్ సెమీస్‌కు చేరే అవకాశాలు దాదాపుగా మూసుకుపోయాయి. బైబై పాకిస్తాన్ అంటూ టీమిండియా ఫ్యాన్స్ సోషల్‌మీడియాలో పోస్టులుపెడుతున్నారు. 2021 టి20 ప్రపంచకప్‌లో భారత్ తొలిరౌండ్‌లోనే ఇంటిముఖం పడితే పాకిస్థానీ బైబై ఇండియా అంటూ వెక్కిరింత ధోరణిలో అవహేళనచేసారు. ఇందుకుప్రతీకారంగా ఇపుడు భారత నెటిజన్లు బైబై పాకిస్థాన్ అంటూ ప్రతీకారంతీర్చుకుంటున్నారు. ఈమ్యాచ్‌లో మార్‌క్రమ్ ఇచ్చిన తేలికైన క్యాచ్‌ను విరాట్‌కోహ్లీ వదిలేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. తనచేతుల్లోని జారిన బంతిని విరాట్‌మళ్లీ అందుకునే యత్నంచేసినా ఫలితం రాలేదు. దీనితో బౌలింగ్‌వేసిన అశ్విన్ తనకుతాను నమ్మలేకపోయాడు. ఇపుడు దక్షిణాఫ్రికా చేతిలో భారత్ ఓటమి పాలవడంతో ఆ ప్రభావం పాకిస్థాన్‌పై చూపిస్తోంది. ప్రపంచకప్‌నుంచి పాక్ ఇంటిముఖం పడుతుందని నెటిజన్లు సంబరాలతో పోస్టులు వెల్లువెత్తించారు.

## బంగ్లా పర్యటనకు టెస్ట్, వన్డే జట్టు రె'ఢీ'



**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌పర్యటనకు టీమిండియా జట్టును బిసిసిఐ ప్రకటించింది. వన్డే, టెస్ట్‌జట్టును సెలక్టర్లు ఒకేసారి సెలక్ట్‌చేసారు. భారత జట్టులో ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా వచ్చాడు. మోకాలి గాయంతో శస్త్రచికిత్స చేయాల్సిన జడేజా టి20 ప్రపంచకప్‌కు దూరం అయ్యాడు. భారత్ బంగ్లా టూర్ డిసెంబరు నాలుగున వన్డేసిరీస్‌తో ప్రారంభం అయి డిసెంబరు 26న రెండో టెస్టుతోముగుస్తుంది. జడేజా వన్డే టెస్ట్‌జట్టులో చోటుదక్కించు కున్నాడు. ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యాకు విశ్రాంతి ఇచ్చారు. ప్రస్తుతం టి20 ప్రపంచకప్‌తర్వాత భారత్‌న్యూజిలాండ్‌పర్యటిస్తుంది. ఈ పర్యటనకు కెప్టెన్ రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ ఇద్దరికీ విశ్రాంతి ఇచ్చారు. బంగ్లాపర్యటనకు వారిద్దరూ తిరిగి జట్టులోకి వచ్చారు. వెన్నుగాయం కారణంగా టి20 ప్రపంచకప్‌కు దూరమైన దీపక్‌చాహర్‌కూడా జట్టులోకి వచ్చాడు. రజత్‌పటీదార్, రాహుల్‌త్రిపాఠిలను కూడా ఎంపికచేసారు. వన్డే జట్టులో కెప్టెన్ రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్ వైస్ కెప్టెన్; శిఖర్‌ధావన్, విరాట్‌కోహ్లీ, రజత్‌పాటీదార్, శ్రేయస్ అయ్యర్, రాహుల్‌త్రిపాఠి, రిషబ్‌పంత్, ఇషాన్‌కిషన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్; వాషింగ్టన్‌సుందర్, శార్దూల్‌ఠాకూర్; మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, దీపక్‌చాహర్, యష్‌దయాల్‌లు ఉంటారు. ఇక టెస్ట్ జట్టులో రోహిత్, రాహుల్, శుభమన్‌గిల్, ఛతేశ్వర్‌పుజారా, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రిషబ్‌పంత్, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్‌లు ఉంటారు.




## ఫీల్డింగ్‌లో వైఫల్యంవల్లే జట్టు ఓటమి

### భారత్ కెప్టెన్ రోహిత్‌శర్మ

**పెర్త్:** దక్షిణాఫ్రికాచేతిలో ఓటమి చవిచూసిన భారత్‌జట్టు ఆటతీరుపై కెప్టెన్ రోహిత్ ఓటమిని అంగీకరించాడు. ఫీల్డింగ్‌లో తమజట్టు దారుణప్రదర్శన చేసిందని అన్నాడు. ఫీల్డ్‌లో మాప్రదర్శన సరిగ్గా లేదని, గతంలో మేం ఎన్నోసార్లు ఇలాంటిపరిస్థితుల్లో ఆడామని, కాబటి పరిస్థితులను మా ఓటమికి కారణంగాచెప్పి తప్పించుకోలేమని అన్నాడు. మాప్రదర్శన నిలకగడగా ఉండాలనికోరుకుంటున్నామని, మాకు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగంచేసుకోలేకపోయామని నాతోపాటు మేం కొన్ని రనౌట్‌లను మిస్‌చేసామని అన్నాడు. ఇక అశ్విన్‌తో 18వ ఓవర్ వేయించడంపైనా కెప్టెన్ స్పందించాడు. స్పిన్నర్లతోచివరి ఓవర్లను వేయిస్తే ఏమవుతుందో నాకుతెలుసు. అందుకే చివరి ఓవర్‌కుముందే అశ్విన్‌తో బౌలింగ్‌చేయించాలనుకున్నానని అన్నాడు. సీమర్లతో సరైనఓవర్లు వేయించాలనుకున్నా. కొత్త బ్యాటర్ కావడంతో అశ్విన్‌బౌలింగ్ చేయడానికి ఇదే సరైన సమయం అనుకున్నానన్నాడు. దక్షిణాఫ్రికాతోజరిగిన మ్యాచ్‌లో పేలవమైన ఫీల్డింగ్‌తో మ్యాచ్‌ను రోహిత్‌సేన చేజార్చుకున్న విషయం తెలిసిందే. జోరుమీదున్న మార్‌క్రమ్ 12వ ఓవర్‌లో అశ్విన్ బౌలింగ్‌లో ఇచ్చిన ఓ తేలికైన క్యాచ్‌ను డీప్‌మిడ్‌వికెట్‌లో కోహ్లీ విడిచిపెట్టాడు. ఇక 13వ ఓవర్‌లో మార్‌క్రమ్‌ను రనౌట్‌చేసే చక్కని అవకాశాన్ని రోహిత్ వృధాచేసాడు. అతిసమీపంనుంచి కూడా ఆతడు స్టంప్స్‌ను కొట్టలేకపోయాడు. సూర్యకుమార్ సరిగ్గాత్రోచేసి ఉంటే 9వ ఓవర్‌లోకూడా మార్‌క్రమ్ ఔట్ అయ్యేవాడు. టి20 ప్రపంచకప్‌లో భారత్ నిన్న తొలిపరాజయాన్ని మూటగట్టుకుని పాయింట్లపట్టికలో రెండోస్థానానికి పడిపోయింది.

## అడిలైడ్‌లో బంగ్లాతో భారత్ ఢీ



**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లోభాగంగా టీమిండియా అడిలైడ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడనున్నది. ఇండియా ఇప్పటికే అడిలైడ్‌చేరుకుంది. ఇందుకు సంబంధించిన విడియోను బిసిసిఐ పోస్టుచేసింది. అయితే బంగ్లాతో జరిగే మ్యాచ్‌కు వర్షం అడ్డు వస్తుందన్న అంచనాలున్నాయి. వాతావరణ శాఖ నివేదికప్రకారం అడిలైడ్‌లో 90శాతం వర్షంకురిసే అవకాశం ఉందని తేలింది. దక్షిణాఫ్రికాతో జరిగినమ్యాచ్‌లో ఓటమి పాలయిన భారత్ బంగ్లాదేశ్‌తోజరిగే మ్యాచ్ ఒకవేళ వర్షం కారణంగా రద్దు అయితే చరోపాయింట్ వస్తుంది. అలా జరిగితే భారత్ జింబాబ్వేతో జరిగేమ్యాచ్‌లో భారత్ తప్పక గెలవాలి. ఎలాంటి సమీకరణాలతో పనిలేకుండా భారత్‌న ఏరుగాసెమీస్ చేరాలంటేమిగిలిన రెండు మ్యాచ్‌లలో తప్పక విజయం సాధించాలి. గ్రూప్2నుంచి దక్షిణాఫ్రికా సెమీస్‌కువెళ్లడం దాదాపు ఖాయమైంది. టీమిండియా అడిలైడ్‌చేరుకునే క్రమంలో విరాట్‌కోహ్లీ ఓ ఫోటోను ఇన్‌స్టాలో షేర్‌చేసాడు. దీనిపై నెటిజన్లు స్పందించారు. హోటల్ గదిని లాక్‌చేసుకుని వెళ్లండి ఆటతోపాటు మీభద్రత కూడా మాకు ముఖ్యమే. దయచేసి జాగ్రత్తగా ఉండండి అంటూ కోహ్లీకి సలహా ఇచ్చారు.

## ట్విట్టర్ ఇకపై మరింత భారం



**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** టెస్లాసిఇఒ, బిలియనీర్ ఎలాన్ మస్క్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్విట్టర్ కొనుగోలు చేసినప్పటి నుంచి ప్రతీ రోజు ఏదో ఒక సెన్సేషన్‌లో సోషల్ మీడియాలో హాల్‌చల్‌చేస్తున్నారు. మస్క్ సరికొత్త ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్నట్లు తాజాగా తెలుస్తోంది. బ్లూ టిక్ సబ్‌స్క్రిప్షన్‌ల ద్వారా ఆదాయం పెంచుకోవాలని యోచిస్తున్నారన్న వార్త ట్రెండ్ అవుతోంది. ఇప్పటి వరకు బ్లూటిక్ అంటే గౌరవంగా, అఫీషియల్ ఖాతాగా భావించేవారు. ఇప్పుడిక వారికినెలకు సుమారు రూ.1640 భారంగా మారనుంది. 44 బిలియన్ డాలర్లు వెచ్చించి ట్విట్టర్‌ను కైవసం చేసుకున్న మస్క్ ట్విట్టర్ చందాదారులకు గట్టి షాక్ ఇవ్వనున్నట్లు తెలిసింది. ముఖ్యంగా ట్విట్టర్‌కు బాగా ఎడిక్ట్ అయిన బ్లూ టిక్ వెరిఫైడ్ అకౌంట్ యూజర్ల నుంచి సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలను వసూలు చేయాలని ఎలన్ మస్క్ భావిస్తున్నారు. ది వెర్జ్ నివేదిక ప్రకారం, బ్లూటిక్ సబ్‌స్క్రిప్షన్ కోసం వినియోగదారుల నుంచి నెలకు 20 డాలర్లు వసూలు చేయనున్నట్లు తెలిసింది. దీనిపై అధికారిక ధృవీకరణ లేనప్పటికీ, బ్లూటిక్ ఉన్న చందాదారులు ఈ కొత్త నిబంధన ప్రకారం చెల్లింపు చేయాల్సిందే. ఇందుకుగాను యూజర్లకు 90 రోజులు గడువు ఇస్తారు. గడువులోపు చెల్లించకపోతే సదరు యూజర్లు ట్విట్టర్ వెరిఫికేషన్ బ్యాడ్జ్‌ను కోల్పోతారు. అంతేకాకుండా ఈ ఫీచర్‌కు ప్రారంభించడానికి ఉద్యోగులకు నవంబర్ 7 వరకు గడువిచ్చారు. లేదంటే వారికి ఉద్వాసన తప్పదని కూడా హెచ్చరించినట్లు సమాచారం. అయితే అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో సబ్‌స్క్రిప్షన్ పద్ధతి అమల్లో ఉంది. ప్రస్తుతం అమెరికాలో నెలకు 5 డాలర్లు వసూలు చేస్తోంది.

## ఫోర్బ్స్ జాబితాలో అదానీకి మూడో స్థానం

**న్యూఢిల్లీ, అక్టోబరు 31:** దేశీయ అత్యంత సంపన్నుడు గౌతమ్ అదానీ మరోసారి ప్రపంచ కుబేరుల జాబితాలో మూడోస్థానానికి చేరుకున్నారు. భారతీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండు వారాలుగా ర్యాలీ చేయడంతో గౌతమ్ అదానీ సంపద పెరిగింది. దీంతో ఫోర్బ్స్ తాజా రియల్ టైమ్ బిలియనీర్ల జాబితాలో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌ను అధిగమించి అదానీ మూడో స్థానంలో నిలిచారు. సోమవారం అదానీ సంపద సుమారు రూ.3,500 కోట్లకుపైగా పెరగడంతో మొత్తం సంపద రూ.10.90 లక్షల కోట్లకు చేరుకుంది. ఇక ఫోర్బ్స్ తాజా వివరాల ప్రకారం, 223.8 బిలియన్ డాలర్లతో ఎలాన్ మస్క్ అగ్ర స్థానంలో కొనసాగుతుండగా, రెండోస్థానంలో 154.4 బిలియన్ డాలర్లతో బెర్నార్డ్ ఆర్నాల్ట్, 126.9 బిలియన్ డాలర్లతో జెఫ్ బెజోస్ నాలుగో స్థానంలోనూ, 104.5 బిలియన్ డాలర్లతో వారెన్ బఫెట్ ఐదోస్థానంలో, 102.9 బిలియన్ డాలర్లతో బిల్‌గేట్స్ ఆరో స్థానంలో, 102.5 బిలియన్ డాలర్లతో ల్యారీ ఎలిసన్ ఏడో స్థానంలో, 89.8 బిలియన్ డాలర్లతో భారతీయ సంపన్నుడు ముఖేష్ అంబానీ ఎనిమిదో స్థానంలో, 83.5 బిలియన్ డాలర్లతో ల్యారీ పేజ్ తొమ్మిదో స్థానంలో, 81.6 బిలియన్ డాలర్లతో కార్లోస్ స్లిమ్ హెలూ పదో స్థానంలో ఉన్నారు. గత వారం అమెజాన్ బలహీనమైన అమ్మకాలను వెల్లడించిన నేపథ్యంలో జెఫ్ బెజోస్ సంపద గణనీయంగా తగ్గింది. దీని తర్వాత అమెజాన్ కంపెనీల షేర్ ధర క్షీణించింది. తాజాగా గౌతమ్ అదానీ గ్రూప్ విలువను లక్ష కోట్ల డాలర్లకు చేర్చాలనే లక్ష్యంలో భాగంగా 12.30 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నట్లు కంపెనీలు ప్రతినిధులు ప్రకటించారు. ఈ పెట్టుబడులను గ్రూప్ గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్లు, విమానాశ్రయాలు, హెల్త్‌కేర్ వంటి పరిశ్రమల్లో పెట్టనున్నట్లు పేర్కొన్నారు. కాగా అదానీ గ్రూప్ మార్కెట్ విలువ కేవలం యేడేళ్లలో 16 రెట్లు పెరిగింది. 2015లో సుమారు 1.32 లక్షల కోట్ల రూపాయల నుంచి 2022 నాటికి 21.50 లక్షల కోట్ల రూపాయలకు పెరిగింది.



## డిసిఎక్స్ సిస్టమ్స్ ఐపిఒ షురూ




**ముంబై, అక్టోబరు 31:** ఎలక్ట్రానిక్ సబ్‌సిస్టమ్‌లు, కేబుళ్లు, వైర్ హార్నెస్ అసెంబ్లీలను ఉత్పత్తి చేసే డిసిఎక్స్ సిస్టమ్స్ ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. నవంబర్ 2వ తేదీ వరకు ఈ ఐపిఒ కొనసాగనుంది. ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ ప్రాజెక్టుల్లో ఈ కంపెనీ విదేశీ 'ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్'కు భారత ఆఫ్‌సెట్ భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ఈ ఐపిఒలో మొత్తం రూ.500 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీంట్లో 400 కోట్ల రూపాయలు తాజా షేర్ల ద్వారా సమీకరించుకోనుండగా, మిగిలిన 100 కోట్ల రూపాయలు 'ఆఫర్ ఫర్ సేల్' షేర్ల విక్రయం ద్వారా పొందనున్నారు. డీమ్యాట్ ఖాతాలకు షేర్ల బదలీ నవంబర్ 10. కనీసం ఆర్డర్ చేయాల్సిన షేర్లు 72. ఒక్కో షేరు ముఖ విలువ రూ.2గా నిర్ణయించారు. అర్హతగల సంస్థాగత ఇన్వెస్టర్ల వాటా 75శాతం, సంస్థాగతేతర ఇన్వెస్టర్ల వాటా 15శాతం, చిన్న ఇన్వెస్టర్లు 10 శాతం చొప్పున ఉన్నారు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధుల నుంచి 110 కోట్ల రూపాయలను రుణ భారం తగ్గించుకోవడానికి, రూ.160 కోట్లను నిర్వహణ మూలధనానికి, రూ.44.9 కోట్లను అనుబంధ సంస్థల్లో పెట్టుబడికి వినియోగించనున్నారు. ఈ కంపెనీ ఇప్పటికే రూ.225 కోట్లను యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి సమీకరించింది. బిఎన్‌పి పరిబస్, వోల్‌రాడో వెంచర్, హెచ్‌డిఎఫ్‌సి లార్జ్ అండ్ మిడ్‌క్యాప్, మోతీలాల్ ఓస్వాల్ వంటి దిగ్గజ సంస్థలు యాంకర్ ఇన్వెస్టర్ల జాబితాలో ఉన్నాయి.

## జొమాటోను వీడని చిక్కులు

**బెంగళూరు, అక్టోబరు 31:** ఫుడ్ డెలివరీ యాప్ జొమాటోకు తాజాగా మరో షాక్ తగిలింది. జనరల్‌గా ఆన్‌లైన్‌లో ఏదైనా ఆర్డర్ చేసేటప్పుడు, షాపింగ్ చేసేటప్పుడు, హోటల్‌కు వెళ్లేటప్పుడు రివ్యూలపై ఎక్కువ ఆధారపడతాం. ఎక్కువ రేటింగ్, పాటిజివ్ రివ్యూలు ఉన్నవాటిని మరో ఆలోచనలేకుండా ముందుకుపోతాం. అయితే జొమాటో తన ప్లాట్‌ఫాంలో నెగిటివ్ రివ్యూలను డిలీట్ చేసినట్లు తెలిసింది. ఈ మేరకు బెంగళూరుకు చెందిన ఒక మహిళా కస్టమర్ ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే, బెంగళూరుకు చెందిన దిశా సంఘ్వీ కోరమంగళలోని ఓ రెస్టారెంట్‌కు వెళ్లి భోజనం చేశారు. అయితే ఆ తర్వాత తనకు తీవ్రమైన ఫుడ్ పాయిజనింగ్ అయ్యిందంటూ జొమాటోలో రివ్యూ ఇచ్చారు. అంతేకాకుండా ఇలాంటి అనుభవం కేవలం తన ఒక్కదానికి మాత్రమే పరిమితం కాలేదని ఆరోపించారు. తన సహోద్యోగి కూడా ఫుడ్ పాయిజనింగ్‌కు గురయ్యాడని, గత కొన్ని నెలల్లో ఇలాంటి అనుభవాన్ని కలిగి ఉన్న అనేక మంది తన దృష్టికి వచ్చారని పేర్కొన్నారు. అయితే ఈ రివ్యూని తొలగించడం వివాదాన్ని రేపింది. అయితే ఇంటర్నెట్ వినియోగదారులు కంపెనీ చెబుతున్న కంటెంట్ మార్గదర్శకాలపై మండిపడుతున్నారు. తమ అనుభవాన్ని షేర్ చేస్తే దుర్వియోగం అంటున్నారు. ఇక కమెంట్స్ ఆప్షన్ దేనికి అని వినియోగదారులు ప్రశ్నించారు. 'హలో జొమాటో, నేను చూడాలనుకుంటున్నది సరిగ్గా ఇలాంటి రివ్యూనే. ఆహారం యావరేజ్‌గా ఉంటే, అది కేవలం ప్రయత్నించి దాటవేయడం మాత్రం. కానీ ఆ ఆహారం నా ఆరోగ్యాన్ని ప్రభావితం చేయగలిగితే, అది కచ్చితంగా హైలైట్ చేయాల్సిన విషయం. సమాధానం చెప్పాలి అని మరొకరు రాశారు.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై,అక్టోబరు 31:** విదేశీ ఇన్వెస్టర్ల కొనుగోళ్లు, అంతర్జాతీయ మార్కెట్ల అండతో దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు, ఏ దశలోనూ వెనక్కి తగ్గలేదు. దాదాపు అన్ని రంగాల్లో కొనుగోళ్లపై ఆసక్తి చూపాయి. ఉదయం సెన్సెక్స్ 60,246.96 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 786.74 పాయింట్లు పుంజుకొని 60,749.59 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 225.40 పాయింట్లు పెరిగి 18,012.20 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.76 వద్ద స్థిరపడింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్అండ్‌టి, హెచ్‌డిఎఫ్‌సి, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ పిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు పుంజుకున్నాయి. డాక్టర్ రెడ్డీస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టపోయాయి. అతుల్‌ఆటో షేరు సోమవారం 4శాతానికిపైగా పుంజుకొని రూ.289 వద్ద నిలిచింది. అక్టోబరులో ఈ షేరు ఇప్పటివరకు 58శాతం ర్యాలీ తీసింది. జులై-సెప్టెంబరులో బలమైన త్రైమాసిక ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో మారుతి సుజుకి షేరు ఇంట్రాడేలో మూడుశాతానికిపైగా పెరిగింది. గత రెండు రోజుల్లో ఈ స్టాక్ 8శాతం పెరిగింది. బంధన్ బ్యాంకు షేరు సోమవారం 9.78 శాతం క్షీణించి రూ.239.40 పాయింట్ల వద్ద 10 నెలల కనిష్టానికి చేరింది.



# వాణిజ్యం

## చట్టాలపై అవగాహనలేని ఆటోమొబైల్ సిఇఒలు

**ముంబై, అక్టోబరు 31:** ప్రతి రంగంలోనూ కంపెనీలు పాటించాల్సిన నిబంధనలు, చట్టాలు చాలానే ఉంటాయి. సంస్థలు ఏ నిర్ణయం తీసుకోవాలన్నా, కార్యక్రమాలు జరపాలన్నా వీటిని తప్పక పాటించాలి. అయితే ప్రస్తుత దేశీయ ఆటోమొబైల్ కంపెనీల్లో ఈ పరిస్థితులు కాస్త భిన్నంగా ఉన్నాయి. ఆయా కంపెనీలు మేనేజ్‌మెంట్‌లోని కీలక హోదాల్లో ఉన్న వారికి వీటిపై అవగాహన అంతంత మాత్రంగానే ఉంటోంది. ఈ అంశం టీమ్‌లీజ్ రెగ్‌టెక్ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. ఆటోమొబైల్ పరిశ్రమ పాటించాల్సిన నిబంధనలను సరళతరం చేయాల్సిన ఆవశ్యకతపై రెగ్‌టెక్ దీన్ని రూపొందించింది. దీని ప్రకారం చిన్నపాటి వాహనాల తయారీసంస్థ ఒక రాష్ట్రంలో వన్‌టైమ్, యేటా పాటించాల్సిన నిబంధనలు కనీసం 900 పైచిలుకు ఉంటున్నాయి. వన్‌టైమ్ అంశాలైన రిజిస్ట్రేషన్లు, అనుమతుల్లాంటివి పక్కన పెడితే కేంద్రం, రాష్ట్రాల ఉమ్మడి జాబితా కింద పాటించాల్సిన నిబంధనలు కూడా ఉంటున్నాయి. ఈ నేపథ్యంలో వందల కొద్దీ చట్టాలు, నిబంధనలను తెలుసుకుని, పాటించడంపై కెఎంపీల్లో అవగాహన అంతంత మాత్రంగానే ఉంటోంది. అనేకా నిబంధనలు, తేదీలు, డాక్యుమెంటేషన్ మొదలైనవన్నీ పాటించడం కష్టతరమవుతోంది. ఫలితంగా అనూహ్యంగా షోకాజ్ నోటీసులు అందుకోవడం, పెనాల్టీలు కట్టడం, లైసెన్సులు రద్దు కావడం వంటి పరిణామాలను ఎదుర్కోనాల్సి వస్తోంది. ఈ యేడాది ఏప్రిల్-మే మధ్య కాలంలో 34 ఆటోమొబైల్ కంపెనీలపై రెగ్‌టెక్ సర్వే నిర్వహించింది. దీని ప్రకారం గడచిన యేడాది కాలంలో తాము పాటించడంలో విఫలమైన కీలక నిబంధన కనీసం ఒక్కటైనా ఉంటుందని 95శాతం మంది కెఎంపిలు తెలిపారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.